WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మే 26, 2024 | సంపుటి - 20 | సంచిక 255 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం



- వచ్చే ఏడాది ఏప్రిల్ 23తో అకడమిక్ ముగింపు
- దసరా, సంక్రాంతి సెలవుల తేదీలు ప్రకటించిన విద్యాశాఖ

**హైదరాబాద్,మే25(నినాదం):**
తెలంగాణలో 2024`25 విద్యా సంవత్సర క్యాలెండర్‌ను అధికారులు విడుదల చేశారు. జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. వచ్చే ఏడాది 23 ఏప్రిల్ వరకు కొనసాగ నున్నాయి. 2024`25 విద్యాసంవత్సరానికి సంబంధించిన అకడ మిక్ క్యాలెండర్‌ను ప్రభుత్వంవిడుదల చేసింది. 02

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక వేడి




**ముగిసిన పోటాపోటీ ప్రచారం | మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నిక**

రాష్ట్రంలో ఎన్నికల వేడి ఇంకా తగ్గలేదు. సోమవారం జరిగే వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికతో ఈ తంతు ముగియనుంది. ఆరు నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. పది రోజుల క్రితం లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. అయినా తెలంగాణలో ఎన్నికల హడావుడి ఇంకా పోలేదు. సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక జరగనున్నది. ఇక్కడ పట్టు సాధించి అన్ని వర్గాల్లో తమకే ఆదరణ ఉందని చెప్పుకునేందుకు అన్ని పార్టీలు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నాయి.

- ఒక్క సీటు కోసం బరిలో మొత్తం 52మంది
- 12 జిల్లాల పరిధిలోని 605 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్
- ఎన్నిక కోసం భారీగా ఏర్పాట్లు.. మూతపడ్డ వైన్ షాపులు

**హైదరాబాద్,మే25(నినాదం):**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసింది. కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న, బీజేపీ తరపున ప్రేమేందర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్ రెడ్డి బరిలోకి దిగిన విషయం తెలిసిందే. మొత్తం 52 మంది పోటీలో ఉన్నారు. వీరిలో స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ కూడా విస్తృతంగా ప్రచారం చేశారు. శనివారం సాయంత్రం 4 గంటలకు ప్రచారం ముగిసింది. 27వ తేదీ సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు 12 జిల్లాల పరిధిలోని 605 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగనుంది. మొత్తం 4,61,806 మంది పట్టభద్ర ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 287007 మంది, మహిళలు 174794 మంది కాగా ఇతరులు ఐదుగురు ఉన్నారు. 02

### హోరాహోరీ..

ఈ ఎన్నికల్లో కూడా బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు హోరాహోరీగా తలపడుతున్నారు. అందుకే పేరుకే ఎమ్మెల్సీ ఉపఎన్నిక అయినా అసెంబ్లీ ఎన్నికల స్థాయిలో ప్రచారం, ప్రలోభాలు సాగుతున్నట్లు చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ నుంచి గుజ్జల ప్రేమేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ తరఫున ఏనుగల రాకేష్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఈ స్థానాన్ని దక్కించుకునందుకు మూడు పార్టీలు శాయశక్తులా కష్టపడ్డాయి.. 02

# పదేళ్లలో 1,60,083 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ




4లో..

- ఉమ్మడి ఏపితో పోలిస్తే తెలంగాణలోనే టాప్
- పూర్తిగా స్థానికులకే ఉద్యోగావకాశాలు
- ఉపాధి కల్పన రంగంలో ముందున్న తెలంగాణ
- మీడియా సమావేశంలో కెటిఆర్ వివరణ

**హైదరాబాద్,నినాదం:**
కేసీఆర్ హయాంలో 1,60,083 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేశామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ హయాంలో ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగానికి కూడా కొత్తగా నోటిఫికేషన్ రాలేదని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాకు వెల్లడించారు. గత పదేండ్లలో ఇప్పటి దాకా కూడా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఉపాధి కల్పన తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా జరిగింది లేదన్నారు.

## పంపకాల్లో నేతలు.. పట్టభద్రుల పడిగాపులు

- ఓటుకి ఎంత ఇస్తున్నారని ఆరా..!
- పంపిణీ షురూ చేసిన నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి(నినాదం):**
ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ప్రచారపర్వం ముగిసింది. పంపిణీ పర్వానికి తెరలేచింది. దీంతో ఎవరు వచ్చి ఏమిస్తారో అని పట్టభద్రులు ఎదురుచూపులు చూస్తున్నారు. అంతే కాదు ఓటుకు ఏ పార్టీ ఎంత ఇస్తుందని ఆరా తీస్తున్నారు. ఎవరి చేతులమీదుగా పంపిణీ జరుగుతోందని తెలుసుకుంటున్నారు. విద్యావంతులు కూడా ఓటుకి నోటు కోసం ఎదురు చూడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. మరికొందరు పట్టభద్ర ఓటర్లు డైరెక్టుగా రాజకీయ నాయకులకే ఫోన్ చేసి ఇంకా తమ దగ్గరకు ఎవరు రాలేదేంటని అడుగుతున్నారు.

▶▶తరువాయి 2లో..

## ఆరో విడత ఎన్నికల
# పోలింగ్ ముగిసింది

### 6 రాష్ట్రాలు , రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో..

- మొత్తం 58 లోక్‌సభ నియోజకవర్గాల్లో..
- ఓటేసిన రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి, పలువురు ప్రముఖులు







**న్యూఢిల్లీ,మే25(నినాదం):**
లోక్‌సభ ఎన్నికలకు ఆరో విడత పోలింగ్ శనివారం ముగిసింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. దేశంలోని 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ నియోజకవర్గాల్లో శనివారం పోలింగ్ చేపట్టారు. కొన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో మాత్రం సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. ఉదయం పోలింగ్ ప్రారంభానికి ముందే ఓటర్లు పోలింగ్ కేంద్రాల దగ్గర బారులు తీరారు. సామాన్య ప్రజలతో పాటు పలువురు ప్రముఖులు సైతం ఓటు హక్కు వినియోగించు కున్నారు. తొలి గంటల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సహా పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించు కున్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నెరవేర్చాలని ఆమె పిలుపునిచ్చారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఓ పోలింగ్ కేంద్రంలో దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ఆయన భార్య సుదేశ్ క్యూలైన్‌లో నిల్చుని ఓటు వేశారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన తొలి పురుషుడు ఈయనే కావడంతో అధికారులు సర్టిఫికేట్ ఇచ్చారు. ఆ విషయాన్ని ఆయన ఎక్స్‌లో పంచుకుంటూ తన సర్టిఫికెట్ చూపించారు. 02

## తెలంగాణ విద్యార్థుల ఉసురు పోసుకుందే కెటిఆర్

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**హైదరాబాద్,నినాదం:** 02
తెలంగాణ విద్యార్థులకు సమస్యలు సృష్టించిందే మాజీ మంత్రి కేటీఆర్ అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆరోపించారు. తాను విద్యార్థుల నుంచి వచ్చానని, విద్యార్థుల సమస్యలన్నీ తనకు తెలుసునని తెలిపారు. పదేళ్ల కాలంలో విద్యార్థులను ఇబ్బంది పెట్టే అనేక నిర్ణయాలను కేటీఆర్ తీసుకున్నారని మండిపడ్డారు.

## పదేళ్లలో బిఆర్ఎస్ ఉద్యోగాలు ఇవ్వలేదు

### ఇస్తే నిరుద్యోగులు ఎందుకు ప్రశ్నిస్తారు

**ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో ఈటెల విమర్శలు**



**ఖమ్మం,నినాదం:**
పదేళ్లలో భారాస ఉద్యోగాలు కల్పించలేకపోయిందని భాజపా నేత ఈటల రాజేందర్ విమర్శించారు. అలా కల్పించివుంటే ఇవాళ నిరుద్యోగులు ఎందుకు ప్రశ్నిస్తారని అన్నారు. ఉద్యోగాలు కల్పించకపోగా ..ఇచ్చామని చెప్పడం మరింత దారుణమని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లందులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తరువాయి 2లో..



### విజయవాడను ముంచెత్తిన భారీ వర్షం

**జలమయమైన నగర రహదారులు**

04

## చెట్ల కిందే చల్లదనం.. అక్కడికే చేరుతున్న జనం..

**ఫోకస్**



**పెద్దపల్లి ప్రతినిధి(నినాదం):**
ఎండలు మండిపోతున్నాయి. చెట్టు కనబడితే చాలు జనాలు అక్కడకు చేరి తలదాచుకుంటున్నారు. మాడు పగిలే ఎండలకు చెట్లనీడే అండగా నిలుస్తుంది. సాధారణ రోజుల్లో చెట్ల విలువ తెలియకున్నా వేసవిలో వాటి వల్ల ఎంత ఉపయోగమో ప్రజలకు అర్థమవుతుంది. మండుతున్న ఎండల నేపథ్యంలో వివిధ పనుల పై బయటకు వెళ్లే ప్రజలకు చెట్లు కాస్త ఉపశమనం కలిగిస్తున్నాయి. వేసవిలో చిరు వ్యాపారాలకు, వాహనాలు నిలిపేందుకు, ప్రజలకు సేద తీర్చుకునేందుకు చెట్ల నీడలు తోడవుతున్నాయి. మండుతున్న ఎండలతో మధ్యాహ్నం వేళ ఇళ్లలో ఉక్కపోత భరించలేక గ్రామాల్లో జనం చెట్ల నీడన చేరుతున్నారు. ముచ్చట్లతో కాలక్షేపమే కాదు అక్కడే ఇంటికి అవసరమైన పనులు చేసుకుంటున్నారు. కొందరైతే మధ్యాహ్నం చెట్ల నీడనే నిద్రిస్తున్నారు. చెట్లెంత అవసరమో వేసవిలో అందరికీ అర్థమై ఉంటుంది. అందుకే ఇకనైనా పచ్చదనం పెంచడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. వర్షాకాలంలో ఇంటింటా మొక్కలు నాటడంపై శ్రద్ధ చూపాల్సి ఉంది.



## నటి హేమకు బెంగళూరు పోలీసుల నోటీసులు

**సోమవారం విచారణకు హాజరు కావాలని ఆదేశాలు**

**బెంగళూరు,నినాదం:**
బెంగళూరు రేవ్ పార్టీ కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. ఈ ఘటనపై మొత్తం 8 మందికి ఒకేసారి సీసీబీ పోలీసులు నోటీసులు జారీచేయడం జరిగింది. ఇందులో టాలీవుడ్ నటి హేమ కూడా ఉన్నారు. రక్త నమూనాలలో డ్రగ్స్ తీసుకున్నారని తేలిన వారికి సీసీబీ నోటీసులు జారీచేసింది. సోమవారం ఉదయం 10 గంటలకు బెంగళూరు పోలీసుల ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో సీసీబీ స్పష్టంగా పేర్కొన్నది. కాగా.. రేవ్ పార్టీలో పట్టుబడిన 101 మంది బ్లడ్

▶▶తరువాయి 2లో..



# జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం

**మొదటిపేజీ తరువాయి**

ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులు స్కూళ్లు పని చేయనున్నాయి. ఈ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం జూన్ 12న పాఠశాలలు ప్రారంభమై ఏప్రిల్ 23 వరకు కొనసాగనున్నాయి. 2025 ఫిబ్రవరి 28 లోపు పదో తరగతి ప్రి ఫైనల్ పరీక్షలు ముగియనున్నాయి. మార్చిలో ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 2 నుంచి 14 వరకు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుంచి 27 వరకు క్రిస్మస్ సెలవులు, జనవరి 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ఇవ్వనున్నారు. ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 వరకు, అప్పర్ ప్రైమరీకి ఉదయం 9 నుంచి 4.15 వరకు తరగతులు జరగనున్నాయి. జంటనగరాల్లో ఉదయం 8.45 నుండి సాయంత్రం 4 వరకు హై స్కూల్స్ నడవనున్నాయి. ప్రతీ రోజూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఐదు నిమిషాల పాటు యోగా, మెడిటేషన్ క్లాసులు ఉండనున్నాయి. 45 నిమిషాల పాటు లంచ్ బ్రేక్ ఉండనుంది. ప్రతి అరు నెలలకు విద్యార్థులందరికీ హెల్త్ చెకప్ చేయాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రతి పాఠశాలల్లో 90 శాతం విద్యార్థుల అటెండెన్స్ నమోదు అయ్యేలా చూడాలంది విద్యాశాఖ. విద్యార్థులు పాఠశాలలకు రెగ్యులర్ గా వచ్చేలా ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ శ్రద్ధ వహించాలని ఆదేశించింది.

# తెలంగాణ విద్యార్థుల ఉసురు పోసుకుందే కెటిఆర్

**మొదటిపేజీ తరువాయి**

శనివారం గాంధీభవన్‌లో బల్మూర్ వెంకట్ మీడియాతో మాట్లాడుతూ... విద్యార్థులపై వ్యంగ్యంగా, హేళనగా కేటీఆర్ మాట్లాడలేదా అని ప్రశ్నించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ నిర్ణయాల వల్ల విద్యార్థులు పిట్టల్లా రాలిపోతే కాంగ్రెస్ పార్టీ భరోసా ఇచ్చిందని ఉద్ఘాటించారు. విద్యార్థుల మధ్య కొట్లాట పెట్టి కేటీఆర్ తమాషా చూశారని ధ్వజమెత్తారు. జీఓ 46 పైన కేటీఆర్ పచ్చి అబద్దాలు చెబుతున్నారన్నారు. జీఓ 46, 317పై ప్రభుత్వం నిపుణులతో చర్చించి క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ అయిపోగానే జీవో 46, జీవో 317 బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ విద్యార్థులకు, నిరుద్యోగులకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి రాగానే టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చేశామని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ ముగియగానే జాబ్ క్యాలెండర్ తప్పకుండా ప్రకటిస్తామని బల్మూర్ వెంకట్ హామీ ఇచ్చారు.

# పదేళ్లలో బిఆర్ఎస్ ఉద్యోగాలు ఇవ్వలేదు

**మొదటిపేజీ తరువాయి**

అధికారంలో ఉన్నప్పుడే ఏమీ చేయని భారాస ఇప్పుడెలా చేస్తుందని ప్రశ్నించారు. నీళ్లు, నిధులు, నియామకాలు పక్కదారి పట్టాయన్నారు. కాంగ్రెస్ డిక్లరేషన్లు, సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం మాత్రమే అమలవుతోందని చెప్పారు. మూడేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మంత్రిగా ఉన్నప్పుడే మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు. పట్టభద్రులను చిన్నచూపు చూసిన పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాల నోటిఫికేషన్లు రావడం లేదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు.

# పంపకాల్లో నేతలు.. పట్టభద్రుల పడిగాపులు

**మొదటిపేజీ తరువాయి**

పక్కపార్టీ వాళ్ళు వచ్చి వెళ్ళారు. మనవాళ్ళు ఇంతలేట్ చేస్తే ఎలా అని కొందరు అసంతృప్తి కూడా వ్యక్తం చేస్తున్నట్లుగా సమాచారం. మరో అడుగు ముందుకు వేసి మాకు తెలిసిన ఓటర్లు ఉన్నారు. మేము ఏమి చెబితే అదే వాళ్ళకి వేదం. మనకి ఓటు వేసేలా మాట్లాడమంటారా అని లీడర్లకు చెబుతున్నట్లు తెలుస్తోంది. నాయకుల ఎత్తులకు ఓటర్లు పైఎత్తులు వేస్తున్నారు. మీకు మేము ఇప్పిస్తాం. మీరు మాకు ఇప్పించండి అనే ఒప్పందంతో ఓటర్లు నోట్ల కోసం కలిసిపోయి డబ్బులు ఇచ్చే అన్ని పార్టీల దగ్గర అందినకాడికి గుంజడానికి పక్కా ప్లాన్‌తో ఉన్నారు. ఇదిలా ఉండగా ఓటున్న పట్టభద్రుల్లో మన పార్టీ వాళ్ళెందరు, డబ్బులిస్తే మనకు ఓటేసే తటస్థులు ఎందరనేది లిస్టు తయారు చేసి లీడర్లు పంపిణీ షురూ చేసినట్లు తెలుస్తోంది. ఇతర పార్టీల వారికి డబ్బు ఇచ్చినా ఓటు మనకి పడదు. కనుక డబ్బుదండగ అని నాయకులు ఓ నిర్ణయానికి వచ్చి మండలాల్లో అందరికి పంచకుండా సెలక్టెడ్ ఓటర్లకు మాత్రమే డబ్బు ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇతర పార్టీల ఓట్లు కూడా సొంత పార్టీ లిస్టులో చేర్చి వారిపేరుతో డబ్బు నొక్కేయడానికి కొందరు నాయకులు పక్కా ప్లాన్‌తో ఉన్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల పేరుతో కనీసం తక్కువలో తక్కువగా పది ఇరవై వేలు మిగిలితే చాలు అని లీడర్లు ఆలోచిస్తున్నారు. ఎన్నిక ఏదైనా లీడర్ల పంట పండినట్లే అని జనం చర్చించుకుంటున్నారు. ఎన్నికలంటే రాజకీయ నాయకులను బాగుచేయడమే కదా అనేవారు లేకపోలేదు..

# బెంగళూరు రేవ్ పార్టీ కేసు

**మొదటిపేజీ తరువాయి**

శాంపిల్స్ పరీక్షలు చేయగా.. 86 మందికి రక్త నమూనాలలో డ్రగ్స్ ఆనవాళ్లు ఉన్నట్లు తేలిన సంగతి తెలిసిందే. ఇందులో 59 మంది పురుషులు, 27 మంది మహిళలు ఉన్నారు. పార్టీలో ఉన్న 30 మందిలో 27 మంది మహిళలు డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ కావడం గమనార్హం. డ్రగ్స్ తీసుకున్న వారందరికీ సీసీబీ పోలీసులు నోటీసులు పంపుతున్నారు. పాజిటివ్ వచ్చిన వారందరికీ విడతల వారీగా నోటీసులు ఇవ్వడం జరుగుతోంది. తొలి విడతలో 8 మందికి బెంగళూరు సీసీబీ నోటీసులు జారీ చేసింది. రేవ్ పార్టీలో పాల్గొన్న తెలుగు వారందరికీ పాజిటివ్ అని తేలింది. పాజిటివ్ వచ్చిన వారిలో నటి హేమతో పాటు ఆషీరాయ్, పార్టీ నిర్వహించిన వాసుతో పాటు పలువురు ఉన్నారు. అబ్బే.. తాను రేవ్ పార్టీలోకి పోలేదని హైదరాబాద్ ఫామ్‌హౌస్‌లోని ఓ వీడియో.. ఆ మరుసటి రోజు పచ్చడి చేస్తున్నట్లు మరో వీడియో రిలీజ్ చేసింది హేమ. హేమ ఫోటోను బెంగళూరు పోలీసులు రిలీజ్ చేయడం సీన్ మొత్తం రివర్స్‌య్యింది. కృష్ణవేణి పేరుతో నటి హేమ పార్టీకి హాజరైంది. పోలీసు రికార్డుల్లోనూ హేమ పేరు కృష్ణవేణిగా నమోదు చేయడం జరిగింది. అయితే.. హేమను బాధితురాలిగా పరిగణించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# చార్‌దామ్ యాత్రకు రెట్టింపు సంఖ్యలో యాత్రికులు

**ఇప్పటి వరకు వివిధ కారణాలతో 56మంది మృతి**

న్యూఢిల్లీ: మేలో ప్రారంభమైన ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్రకు ఈసారి గతంలో కంటే రెట్టింపు సంఖ్యలో పర్యాటకులు సందర్శించారు. ఈ క్రమంలో గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్ ప్రాంతాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో ఈ ఏడాది మృతుల సంఖ్య కూడా పెరిగింది. ఈ యాత్ర ప్రారంభమైన 16 రోజుల్లోనే శుక్రవారం సాయంత్రం నాటికి 56 మంది యాత్రికులు మరణించారు. కేదార్‌నాథ్ ధామ్ యాత్ర మార్గంలో ఇప్పటివరకు గరిష్టంగా 27 మంది యాత్రికులు మరణించారని అక్కడి అధికారులు వెల్లడిరచారు. చార్‌ధామ్ బద్రీనాథ్, కేదార్నాథ్, గంగోత్రి యమునోత్రి ఎత్తైన హిమాలయ ప్రాంతాలలో ఉన్నాయి. ఇక్కడ చాలా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయి.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక వేడి

**మొదటిపేజీ తరువాయి**

మూడు పార్టీలు ఈ స్థానంలో పాగా వేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. తీన్మార్ మల్లన్నను గెలిపించేందుకు కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతోంది. వరంగల్`నల్లగొండ` ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను గెలవడం కాంగ్రెస్‌కు ఎంత ఆవశ్యకమో.. బీఆర్ఎస్‌కు కూడా అంతే అవసరం. అసలు ఈ ఎన్నిక పల్లా రాజేశ్వరరెడ్డి రాజీనామాతో వచ్చింది కాబట్టి సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం బీఆర్ఎస్‌కు ప్రతిష్టాత్మకంగా మారింది. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు గట్టిగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ తరఫున 12 జిల్లాల పరిధిలో పట్టభద్రుల సమావేశాలు నిర్వహించి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రచారం చేశారు. బీజేపీ తరఫున బరిలోకి దిగిన ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా ఏకంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలనే నినాదాన్ని రెండు పార్టీలు అందుకున్నాయి. కోచింగ్ సెంటర్ల నిర్వాహకుడిగా నిరుద్యోగులకు సుపరిచితుడైన పాలకూరి అశోక్ కుమార్, ఇటీవలే కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్ కు గురైన బక్క జడ్సన్ ప్రచారం చేశారు. మొత్తానికి ఎవరి వ్యూహాలు వాళ్లకున్నాయి. పెద్దల సభలో పై చేయి సాధించాలని మూడు పార్టీలు పంతం మీదున్నాయి. మరి పట్టభద్రుల తీర్పు ఎటు అన్నది చర్చగా మారింది. ఇకపోతే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా 48 గంటలపాటు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. పోలింగ్ జరగనున్న ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో బంద్ కానున్నాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి మే 27 సోమవారం సాయంత్రం 6 గంటల వరకు వైన్స్ మూసివేయనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరగని ప్రాంతంలో మాత్రం మద్యం దుకాణాలు తీసి ఉంటాయి. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.కాగా మే 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. మరోవైపు జూన్ 4వ తేదీన కూడా తెలంగాణలో మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఇదే రోజు ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. మే 27వ తేదీ మంగళవారం రోజున జరిగే పోలింగ్ కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 8గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 4గంటల వరకు కొనసాగనుంది. పోలింగ్ రోజు ఉదయం6 నుండి సాయంత్రం 8 వరకు144 సెక్షన్ అమలు ఉంటుంది. ఇక మూడు జిల్లాల్లో మొత్తం 605 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు ఎన్నికల అధికారులు. మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాలల్లో మొత్తం 4 లక్షల 61 వేల 806 గ్రాడ్యుయేట్లు ఓటు వేయనున్నారు. అత్యధికంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షా 73వేల 406 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఇక, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షా 23వేల 985 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో లక్షా 66వేల 448 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు.

## హోరాహోరీ..

రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన తమ స్థానాన్ని దక్కించుకునందుకు బీఆర్ఎస్ శాయశక్తుల పోరాడుతోంది. దీన్ని కైవశం చేసుకొని పట్టభద్రుల్లో కూడా తమకే పట్టు ఉందని నిరూపించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ సీటు దక్కించుకుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెక్ పెట్టవచ్చనే ఆలోచన బీజేపీ ఉంది. ఈ మూడు పార్టీల వ్యూహాలతో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక చాలా హీట్ పుట్టిస్తోంది. మూడు పార్టీలు కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం కూడా అదే స్థాయిలో చేస్తున్నాయి. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అడగడంతో పాటు ఆత్మీయ సమ్మేళనాలు,




ఇతర పేర్లతో విద్యావంతులకు చేరువ అయ్యేందుకు శ్రమించారు. మల్లన తరఫున సీఎం రేవంత్ రెడ్డి, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు విస్తృత ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి తరఫున కేటీఆర్, హరీష్‌రావు సుడిగాలి పర్యటనలు చేసి తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విద్యావంతులకు విజ్ఞప్తి చేశారు. తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలు అమలు చేయలేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. బీజేపీ అభ్యర్థి తరఫున రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, డీకే అరుణ, ఈటల రాజేందర్ సహా కీలకమైన నేతలంతా ప్రచారం చేశారు. మోదీ పాలన, బీజేపీ విధానాలు మెచ్చి చదువుకున్న వ్యక్తిని చట్టసభలకు పంపించాలని బీజేపీ నేతలు ప్రచారం చేశారు. ఇలా మూడు పార్టీల హోరాహోరీ ప్రచారంతో జరిగే ఒక్క ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కూడా రాజకీయంగా కాక రేపుతోంది.

# ఆరోవిడత ఎన్నికల పోలింగ్ ముగిసింది..

**మొదటిపేజీ తరువాయి**

తూర్పు ఢిల్లీ ఎంపీ, మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్, బిజెపి లోక్‌సభ అభ్యర్థి బన్సూరీ స్వరాజ్, ఆమె తండ్రి కౌశల్ స్వరాజ్, కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ దంపతులు, పారిశ్రామికవేత్త నవీన్ జిందాల్ కుటుంబం, ఢల్లీ మంత్రులు సౌరభ్ భరద్వాజ్, ఆతిశీ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ, మాజీ సీఈసీ సుశీల్ చంద్ర తదితరులు తొలి గంటల్లో ఓటేశారు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ తన భార్య సుదేశ్ ధన్‌ఖర్‌తో కలిసి ఢల్లీలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా ఓటువేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ప్రియాంక గాంధీ, ప్రియాంక పిల్లలు రైహాన్ రాజీవ్ వాద్రా, మిరయా వాద్రా, ఢల్లీ మంత్రులు అతిశీ, సౌరభ్ భరద్వాజ్, ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ ఢల్లీలో ఓటు వేశారు. జార్ఖండ్ రాజధాని రాంచీలో తెలంగాణ ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. గవర్నర్ రాధాకృష్ణన్ క్యూలైన్‌లో వచ్చి ఓటు వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఇవాళ తాను ఓటు వేసి ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకున్నాను. ప్రతి పౌరుడు కూడా విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఓటు వేయడం ఒక హక్కు మాత్రమే కాదు, దేశానికి ప్రజాస్వామ్య కర్తవ్యం కూడా అని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. జార్ఖండ్‌లోని 4 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. ఆరో విడతలో 6 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని 58 నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఆరో విడతలో ఉదయం 9 గం. వరకు 10.82 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. జూన్ 1న జరిగే చివరి విడతతో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగియనుంది. జూన్ 4న ఒకేసారి ఓట్లను లెక్కించి ఫలితాలు విడుదల చేయనున్నారు. ఆరో విడత పోలింగ్ జరగనున్న రాష్ట్రాలజాబితాలో బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఢల్లీ, హర్యానా రాష్ట్రాలు ఉన్నాయి. బీహార్‌లో 8, హరియాణాలో 10, జమ్ముకశ్మీర్లో 1, జార్ఖండ్‌లో 4, ఢల్లీలో 7, ఒడిశాలో 6, యూపీలో 14, బెంగాల్లో 8 స్థానాల్లో పోలింగ్ జరిగింది. జమ్ముకశ్మీర్లోని అనంతనాగ్‌లో మూడో విడతలోనే పోలింగ్ జరగాల్సి ఉండగా వాయిదా పడింది. ఆరో విడతలో ఆ లోక్‌సభ స్థానానికి పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఆరో విడతలో వివిధ పార్టీల నుంచి కీలక అభ్యర్థులు బరిలో దిగుతున్నారు. ఢల్లీలో 7 లోక్‌సభ స్థానాలకు ఆరో విడత ఎన్నికల్లోనే పోలింగ్ జరగనుంది. లిక్కర్ స్కామ్ కేసు, స్వాతి మాలివాల్‌పై దాడి లాంటి పరిణామాలు అక్కడి రాజకీయాలను వేడెక్కించాయి. దాంతో ఆరో విడత లోక్‌సభ ఎన్నికలపై ఎప్పుడూ లేనంతగా ఉత్కంఠ నెలకొంది. న్యూఢల్లీ నుంచి కేంద్ర మాజీ మంత్రి, దివంగత సుష్మా స్వరాజ్ కూతురు బన్సూరి స్వరాజ్ బీజేపీ తరపున బరిలోకి దిగుతున్నారు. ఆమె ఆప్ అభ్యర్థి సోమ్‌నాథ్ భారతితో తలపడనున్నారు. ఈశాన్య ఢల్లీలో ఈసారి టఫ్ ఫైట్ కనిపించేలా ఉంది. కాంగ్రెస్ తరపున కన్హయ్య కుమార్ బరిలోకి దిగగా, బీజేపీ తరపున సిట్టింగ్ ఎంపీ మనోజ్ తివారీ పోటీ చేస్తున్నారు. యూపీలోని సుల్తాన్‌పూర్‌లో బీజేపీ తరపున మేనకా గాంధీ బరిలోకి దిగారు. సమాజ్‌వాది పార్టీ నుంచి రామ్ బువల్ నిషద్ బరిలో



ఉన్నారు. ఇక యూపీలోనే మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ సోదరుడు ధర్మేంద్ర యాదవ్ ఆజాంగఢ్ నుంచి బరిలోకి దిగారు. 2014, 2019 ఎన్నికల్లో ఇక్కడి నుంచే బరిలోకి దిగిన అఖిలేష్ యాదవ్ విజయం సాధించారు. ఈ సారి కూడా తమ పార్టీ అభ్యర్థి గెలుస్తాడన్న నమ్మకంతో ఉన్నారు. ఒడిశాలోని పూరి నియోజకవర్గంలో బీజేపీ తరపున సంబిత్ పాత్ర పోటీ చేస్తున్నారు. ఇక్కడ బీజేడీ తరపున అరుప్ పట్నాయక్, కాంగ్రెస్ నుంచి జయ్ నారాయణ్ పట్నాయక్ బరిలో ఉన్నారు. హర్యానాలోని కురుక్షేత్రలో బీజేపీ తరపున నవీన్ జిందాల్ బరిలో ఉన్నారు. కర్నాల్ నియోజకవర్గం నుంచి హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ పోటీ చేస్తున్నారు. గుడ్గావ్‌లో కాంగ్రెస్ తరపున రాజ్ బబ్బర్.. బీజేపీ ఎంపీ ఇంద్రజిత్ సింగ్‌తో తలపడుతున్నారు.

# ఓటమికి ఖర్గేను బలిపశువును చేస్తారు



### తరవాత ఇవిఎంలు ట్యాంపర్ అంటూ ఏడుస్తారు

### ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, విపక్షాలపై మోడీ విమర్శలు

పట్నా :

లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి ఓటమి ఖాయమని.. దీనికి మల్లికార్జున ఖర్గే ను కాంగ్రెస్ బలిపశువును చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఓటమి అనంతరం ఆ పార్టీ 'రాచకుటుంబం' విదేశీ పర్యటనలకు వెళ్లిపోతుందని తెలిపారు. ఎన్నికలు ముగియడానికి ముందే ప్రతిపక్ష కూటమి తన ఎగ్జిట్ పోల్స్‌తో ముందుకువచ్చింది. త్వరలో వారు ఈవీఎంలపై పడి ఏడుస్తారని ఎద్దేవా చేశారు. బిహార్‌లోని కారాకాట్, పాటలీపుత్రల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో మోదీ పాల్గొని, ప్రసంగించారు. 'ఇండియా' కూటమి తన దాస్యాన్ని చాటుతూ.. ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకునేందుకు వారిముందు ముజ్రా నృత్యం చేస్తోందని ఆరోపించారు. ఆర్జేడీ పాలనలో రాష్ట్రంలో అపహరణలు, హత్యలు సర్వసాధారణమే. కొన్ని రాష్ట్రాల సీఎంలు బిహారీలను దుర్భాషలాడుతుంటే ఆర్జేడీ మాత్రం నోరు మెదపదు. వారి ఆత్మగౌరవాన్నీ పట్టించుకోదు. ప్రస్తుత ఎల్ఈడీ బల్బుల యుగంలోనూ లాంతరుతో తిరుగుతూ.. రాష్ట్రం మొత్తాన్ని చీకట్లో ఉంచి, కేవలం తన ఇంటిని మాత్రమే వెలిగిస్తోందని లాలూ గుర్తును పోలుస్తూ ఎద్దేవా చేశారు. భూములు తీసుకుని ఉద్యోగాలు ఇచ్చినవారు జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే. అవినీతిపరులంతా కటకటాల వెనక్కి వెళ్లాల్సిందే అని ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఎస్సీలు, వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను కాజేసేందుకు 'ఇండియా' కూటమి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటానని మోదీ తెలిపారు. శక్తిమంతమైన భారత్‌కు ప్రపంచవేదికపై సరైన న్యాయం చేయగల ప్రధాని అవసరం. కానీ, ఈ పదవి విషయంలో విపక్ష కూటమి.. కుర్చీలాట ఆడాలనే ఉద్దేశంతో ఉంది. కాంగ్రెస్, ఆర్జేడీ, ఎన్‌సీపీ, సమాజ్‌వాదీ తదితర కుటుంబ పార్టీలకు చెందిన వారు ప్రధానిగా కొద్దికాలం పాటు కొనసాగాలని చూస్తున్నారని విమర్శించారు.



# మీ దేశం సంగతి మీరు చూసుకోండి..

### భారత ఎన్నికలపై పాక్ ఎంపి కామెంట్లు

### ఘాటుగా సమాధానం ఇచ్చిన ఆప్ నేత కేజ్రీవాల్

### కుటుంబ సభ్యులతో కలసి ఓటేసిన అరవింద్

న్యూఢిల్లీ:

భారతదేశ సార్వత్రిక ఎన్నికలు, దేశ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చిన పాకిస్థాన్ ఎంపీకి దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. మా వ్యవహారాల్లో తలదూర్చకుండా.. మీ దేశం సంగతి మీరు చూసుకోండి అంటూ ఘాటుగా బదులిచ్చారు. మీ మద్దతు ఏం అక్కర్లేదరటూ హితవు పలికారు.సార్వత్రిక ఎన్నికల ఆరోవిడతలో భాగంగా అరవింద్ కేజ్రీవాల్, తన కుటుంబసభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం సంబంధిత చిత్రాన్ని తన అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ పోస్టును పాకిస్థాన్ మాజీ మంత్రి, ఎంపీ చౌధరి ఫహద్ హుస్సేన్ రీపోస్ట్ చేస్తూ.. ద్వేషం, అతివాద భావజాలంపై శాంతి, సామరస్యం విజయం సాధించాలని కామెంట్ పెట్టారు. దానికి ఇండియా ఎలక్షన్స్ అనే హ్యాష్ ట్యాగ్ జత చేశారు. దీనిపై అరవింద్ కేజ్రీవాల్ వెంటనే స్పందించారు. చౌధరి సాహిబ్.. మా దేశ సమస్యలను నేను, నా దేశ ప్రజలు పరిష్కరించుకోగలం. ఈ విషయంలో మీ సలహాలేం మాకు అక్కర్లేదు. అసలే మీ దేశం పరిస్థితి అంతంతమాత్రంగా ఉంది. ముందు దాని సంగతి చూడండి. భారత్‌లో ఎన్నికలు అనేవి మా అంతర్గత వ్యవహారం. ప్రపంచం పైకి ఉగ్రవాదాన్ని ఎగదోసే మీలాంటి వారి జోక్యాన్ని మా దేశం ఏమాత్రం సహించదు అంటూ అరవింద్ కేజ్రీవాల్ పోస్ట్ చేశారు. ఇకపోతే దేశ వ్యాప్తంగా పెరుగుతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, నియంతృత్వానికి వ్యతిరేకంగా ఓటు వేశానని ఢల్లీసీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. లోక్‌సభకు శనివారం జరుగుతున్న 6వ దశ పోలింగ్‌లో కుటుంబ సభ్యులతో కలిసి కేజ్రీవాల్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.తన తండ్రి, భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చిన కేజ్రీవాల్.. అక్కడ ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మా నాన్న, భార్య, ఇద్దరు పిల్లలందరూ ఓటు వేశారు. ఆరోగ్యం బాలేకపోవడంతో అమ్మ ఓటు వేయలేకపోయారు. నియంతృత్వానికి, ద్రవ్యోల్బణం, నిరుద్యోగా నికి వ్యతిరేకంగా నేను ఓటేశాను. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. 6వ దశలో మొత్తం 889 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పొత్తు ఉన్న కారణంగా ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తన నియోజకవర్గంలో బరిలో నిలిచిన ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థికి ఓటు వేశారు.

## సంపాదకీయం

# జనసునామీతో తీవ్ర నష్టం !

భారతదేశ జనాభా అధికారికంగా 140కోట్లు..అప్పనంగా వచ్చి చేరిన వారు, లెక్కలు సరిగా కట్టకపోవడం కలిపితే ఇంకో ఐదారు కోట్లు చేరుతుంది. ఇంతమంది జనాభాకు ఎన్ని తిండి గింజలు అవసరం అవుతాయి.. ఎన్ని రకాల పప్పుధాన్యాలు, నూనెలు ఎంత అవసరమో అన్నది ముఖ్యం. అలాగే వీరందరికీ గూడు కూడా ముఖ్యమే. కానీ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా జనాభాకు తగ్గట్లుగా ప్రణాళికలు వేయడం లేదు. అలాగే ఈ మానవులను ఉపయోగించి అద్భుతాలు సృష్టించవచ్చని కూడా ఆలోచించడం లేదు. కేవలం కొందరిని గుర్తించి వారికి వండివార్చడమెలా అన్నదే ఆలోచిస్తున్నారు. అలా వండివార్చడం వెనకా పరామర్థం ఉంది. వారంతా ఓటు వేస్తారన్న నమ్మకంతో ఇలాంటి వంటావార్పులు అంటే..పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. అంతేగానీ మానవవనరులను ఉపయోగించి దేశానికి ఎలా పునాదులు వేయాలో అన్న ఆలోచనలు నేతల్లో కానరావడం లేదు. ఐదేళ్ల పదవీకాలం కోసం పోరాటం.. ఆ తరవాత మరో ఐదేళ్లకు ప్రణాళికలతో భారత ఎన్నికల తంతు సాగుతోంది. అందుకే మనదేశంలో చదువుకున్న వారికి ఉద్యోగాలు రావడం లేదు. చదువుకోలేని వారికి ఉపాధి దక్కడం లేదు. ఉచితాలు పొందేవారు హాయిగా ఉంటున్నారు. ఇలాంటి చర్యల కారణంగా దేశం ఏటేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి, అడుగులు ముందుకు వేయడం లేదు. చైనాతో పోలిస్తే..మానవ వనరుల వినియోగంలో భారత్ ఎప్పుడూ వెనకబడే ఉంటోంది. మానవ వనరుల వినియోగానికి సంబంధించి సరైన ప్రణాళికలు ప్రభుత్వం వద్ద లేవు. దేశంలో ఉన్న సహజ వనరులతో పాటు మనావ వనరులను జోడించాలన్న ఆలోచన ఏ ప్రభుత్వానికి కూడా లేకుండా పోయింది. ద్రవ్యోల్బణం,ప్రపంచ వ్యాప్తంగా మాంద్యం, అంతర్జాతీయంగా భౌగోళికంగా, రాజకీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు వంటి సమస్యలున్నా భారత్ తన జనాభాను ముఖ్యంగా యువతను సరైన విధంగా వినియోగించుకుంటే అద్భుతమైన ప్రగతిని నమోదు చేయవచ్చు. అంతర్జాతీయ సంస్థలు, నిపుణులు కూడా దీనిని విశ్లేషిస్తున్నారు. అయితే ఉపయోగం మాట అలా వుంచితే జీవన పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయి. మనదేశంలో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉంటున్నది. ప్రభుత్వపరంగా ఎదురవుతున్న వివక్ష, నిర్లక్ష్యం వల్ల కూడా పెద్ద సంఖ్యలో అవిద్య, ఆకలిదప్పులకు లోనవుతున్నారు. పెరిగిపోతున్న వృద్ధ జనాభాకు అవసరమైన వైద్య చికిత్సలను అందించటం చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పలు ధనిక దేశాల్లో ఇప్పుడు ఈ సమస్య ఉన్నది. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకైతే ఈ వ్యయాన్ని భరించటం దాదాపుగా అసాధ్యం అనే చెప్పాలి. దీంతో మన దేశంలో జనాభా వృద్ధి తప్ప అభివృద్ధి కానరావడం లేదు. నేటికి ఆకలి దప్పులు, అనారోగ్యం తప్పడం లేదు. రాజకీయ వ్యవస్థ మాత్రమే బాగు పడుతోంది. తమకు అనుకూలంగా చట్టాలు చేసుకోవడం, అవసర మైతే తుంగలో తొక్కడం అన్న చందంగా మన వ్యవస్థ సాగుతోంది. భారతదేశ జనాభాలో సగం మంది 30 ఏండ్లలోపు వారే అని గణాంకాలు చెబుతున్నాయి. అంటే, దాదాపు 72 కోట్ల మందితో కూడిన యువశక్తి ఉన్న దేశం మనది. ప్రపంచంలో ఏ దేశం వద్దా ఇంతటి యువశక్తి లేదు. సరైన విద్యను అందించటం ద్వారా, ఉద్యోగ నైపుణ్యాల కు సంబంధించి నిరంతర శిక్షణ ఇవ్వటం ద్వారా యువశక్తి ప్రతిభ సామర్థ్యాలను దేశం ఉపయోగించు కోవచ్చు. అందుకు మనదగ్గర సహజవనరులకు కూడా కొదువ లేదు. భూమి,నీరు పుష్కలం గా ఉన్నాయి. వీటిని వినియోగించుకుంటే దేశం ఎంతగానో పురోగ మిస్తుంది. చైనాను అధిగమించి భూగోళం మీద అత్యధిక జనాభా రికార్డు సృష్టించామని చెప్పుకునే ముందు దానితోపాటు వచ్చే సమస్యల పైనా దృష్టిపెట్టాలి. ఆ సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలిక ప్రణాళి కలు అవసరమవుతాయి. ప్రజలకు నాణ్యతతో కూడిన జీవనాన్ని ఇవ్వటానికి అవసరమైన ధృఢమైన నిర్ణయాలు, మెరుగైన విద్య, వైద్యం, నైపుణ్యాలు, ఉద్యోగాలు అవసరమవుతాయి. వీటన్నింటిపై ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తుల స్థాయిలో సమగ్రమైన కార్యాచరణ జరుగాలి. అయితే అధిక జనాభా ఉండటం కూడా సమస్యే తప్ప మరోటి కాదు. దానితో ఉండే సమస్యలు దానికున్నాయి. జనాభాను దేశానికి పరిమితమైన అంశంగా కాక, అంతర్జాతీయంగా ప్రభావం చూపే అంశంగా గుర్తించాలి. జనాభాకు తగ్గట్టుగా ఆహారధాన్యాలు, ఆవాసాలు, గాలి,నీరు అవసరం కూడా. ముఖ్యంగా వాతావరణ మార్పులు కీలకమైనవి. భూమ్మీద జీవ వైవిధ్యానికి ఎదురవుతున్న సవాళ్లపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ప్రతికూల వాతావరణ మార్పుల వల్ల ప్రజల వలసలు రానున్న రోజుల్లో విపరీతంగా పెరిగిపోయే అవకాశం ఉన్నదని ఈ సంస్థ చెప్తున్నది. అధిక జనాభా వల్ల నివాసయోగ్యమైన ప్రాంతాలు కుదించుకు పోతున్నాయి. దీవులు, తీరప్రాంతాలు మునిగిపోతున్నాయి. మనుగడ కోసం వన్యప్రాణులకు, మనుషులకు మధ్య ఘర్షణ పెరిగే ప్రమాదం ఏర్పడుతున్నది. అడవుల నరికివేత, కొండలు, గుట్టలు కొట్టేయడం వల్ల పర్యావరణ సమతులతుల్య దెబ్బతింటోంది. మంచి నీళ్లు, గాలి తగ్గుతున్నాయి. ఇవన్నీ ఏవో కాకిలెక్కలు కావు. ప్రపంచ వ్యాప్తంగా తరచూ వెలువడుతున్న పరిశోధనల నివేదికలు, అధ్యయనాలు చేస్తున్న హెచ్చరికలు. అత్యధిక జనాభా ఉన్న దేశంగా భారత్ వీటిని విస్మరించ రాదు. కచ్చితంగా వీటిపై అధ్యయనం జరిపి, తక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఏ విషయం లోనూ జాగ్రత్తలు తీసుకోవడం లేదు. అధికా జనాభా విస్ఫోటనంలో మనం ముదున్నాం. చైనాను అధిగమించాం. దీనిని కట్టడి చేసకోవాల్సి ఉంది. జనాభా నియంత్రణ అన్నది యుద్ధప్రాతిపదికన సాగాల్సి ఉంది. ప్రస్తుతం ఆర్థిక వృద్ధి రేటు దాదాపు ఆరు శాతంగా నమోదవుతున్నది. మార్పుల కారణంగా కావచ్చు..ఆహార లభ్యత కావచ్చు..ఉన్నత జీవన ప్రమాణాలు కావచ్చు.. గత శతాబ్ద కాలంలో ఔషధ రంగంలో చోటుచేసుకుంటున్న అత్యాధునిక మార్పుల వల్ల కావచ్చు..మానవ జీవితకాలం దాదాపు రెట్టింపయ్యింది. 2019లో దేశ జనాభాలో అరవై ఏండ్లు లేదా అంతకన్నా ఎక్కువ వయసున్న వారు పది శాతమే. కానీ, 2050 నాటికి వారి సంఖ్య 19.6 శాతానికి పెరుగుతుంది. అంటే, మరో 25 ఏండ్లపాటు మన వద్ద తిరుగులేని యువశక్తి ఉన్నప్పటికీ, వృద్ధుల సంఖ్య కూడా తక్కువేమీ ఉండదు. వీరి సంఖ్య దాదాపు 30 కోట్లకు చేరుకుంటుంది. వీరందరికీ మంచి జీవనాన్ని కల్పించటం సవాల్ లాంటిదే. ఇకపోతే తాజా అంచనాల ప్రకారం ఆయుః ప్రమాణం మరింత పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని అంటున్నారు. తరచూ ఏదో ఒక చికిత్స తీసుకునే వృద్ధ జనాభాతోనే తమకు ఎక్కువ లాభం కాబట్టి, మానవ ఆయుః ప్రమాణం పెరుగుదల లో ఔషధరంగం పాత్ర కూడా లేకపోలేదన్న వాదనలున్నాయి. పెరుగుతున్న జనాభా వల్ల భూమి, అడవులు, జల వనరులు, గాలి వంటి సహజ వనరులపై తీవ్రమైన ఒత్తిడి పడుతోంది. ఇప్పటికే పర్యావరణ సమస్య తీవ్రంగా ఉంది. ఇవన్నీ ప్రభుత్వాలు తీవ్రంగా అధ్యయనం చేయాల్సిన అంశాలు. అప్పుడే మన సమస్యలను మనం పరిష్కరించుకోగలమని పాలకులు గుర్తించి నడుచుకోవాలి.

# రోహిణీకార్తె ప్రారంభం

## ఎండలు మండడం ఖాయం



హైదరాబాద్:
రోహిణి కార్తె శనివావారం మే25న ప్రారంభమైంది. దీని ప్రభావం శుక్రవారం నుంచే మొదలయ్యింది. జూన్ 8 వరకూ ఉంటుంది. దాదాపు 15 రోజుల పాటూ ఎండలు మండి పోనున్నాయి. నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తొలి రోజుల్లో కొద్దికొద్దిగా పెరిగి ఉగాది నుండివేసవితాపం పెరుగుతుంది. దిన దిన ప్రవర్ధనమానంగా సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని చూపిస్తాడు. రోహిణి కార్తె 15 రోజుల్లో సూర్యుడి తీవ్రత తారాస్థాయికి చేరి ఆ తర్వాత నుంచి మళ్లీ నెమ్మదిగా తగ్గుతూ ఉంటుంది. రోహిణి తరవాత మృగశర కార్తె ఆరంభం అవుతుంది. వర్షాలు పడడంతో అప్పుడు వాతావరణం చల్లబడుతుంది. 27 నక్షత్రాలు, గ్రహాల ఆధారంగా పంచాంగాలు తయారు చేశారు. జాతకాలు నిర్ణయిస్తారు. సూర్యోదయం సమయానికి ఏ నక్షత్రం చంద్రుడికి దగ్గరగా ఉంటే ఆ రోజుకు ఆ నక్షత్రం పేరు పెట్టారు. పౌర్ణమి రోజు చంద్రుడు ఏ నక్షత్రానికి దగ్గరగా ఉంటే ఆ నెలకు ఆ పేరు పెట్టారు. కానీ తెలుగు రైతులు మాత్రం ఇవే నక్షత్రాలతో వ్యవసాయ పంచాంగం తయారు చేసుకున్నారు. ఈ నక్షత్రాలను కార్తెలు అని పిలుచుకుంటున్నారు. రైతుల లెక్కల ప్రకారం సూర్యుడు ఏ నక్షత్రానికి దగ్గరగా ఉంటే ఆ కాలానికి ఆ కార్తె పేరు పెట్టారు. అలా సంవత్సరానికి 27 కార్తెలు. తెలుగు రైతులంతా తమ అనుభవం నుంచి సంపాదించుకున్న వ్యవసాయ విజ్ఞానాన్ని కార్తెలుగా వాటిని అందరకీ అర్థమయ్యేలా సామెతల రూపంలో అందరకీ అర్థమయ్యేలా చెప్పారు. అందులో ఒకటి రోహిణి కార్తె. రోహిణి కార్తెలో రోళ్లు పగిలే ఎండలు అని నిర్ధారించారు. మాములుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దంచికొడతాయి. అన్ని కార్తెల కన్నా రోహిణి కార్తె అంటే బంబేలెత్తిపోతారు. ఈ కార్తెలో ఎండలు మండిపోతాయని చెప్పడానికి బదులు రోహిణి కార్తెలో ఎండలకు రోళ్లు పగులుతాయంటారు.అంటే వేడి తీవ్రత ఏ స్థాయిలో ఉంటుందో అని చెప్పడమే దీని ఉద్దేశం. వానలు సరైన సమయంలో పడితే రోహిణి కార్తెలోనే వ్యవసాయ పనులు ప్రారంభం అవుతాయి. దీంతో రైతులు పంటలు సాగు చేసేందుకు ముందుకు వస్తారు. రోళ్లు పగిలే ఎండలతో ఉక్కిరిబిక్కిరి చేసి రోహిణి కార్తెతో ఎండాకాలం అంతమైపోతుంది. దీని తరువాత ఒక్కో కార్తె వస్తూ ఉంటాయి. ఇలా వ్యవసాయ దారాలు ఒక్కో కార్తెలో ఒక్కో రకమైన వ్యవసాయ పనులు చేస్తుంటారు. ఎండలు మండే రోహిణి కార్తెలో పశువులు, పక్షులకు తాగేందుకు ఎక్కడిక్కకడ నీళ్లతొట్టెలు ఏర్పాటు చేయడం చాలా మంచిది. మీరు ప్రత్యేకంగా ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదు..కనీసం మీ ఇంటి చుట్టుపక్కలైనా మూగజీవాలకు నీళ్లు అందించండి. చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల గ్రహదోషాల నుంచి విముక్తి లభిస్తుందని చెబుతారు పండితులు.

# పదేళ్లలో 1,60,083 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

### ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలోనే టాప్

### పూర్తిగా స్థానికులకే ఉద్యోగావకాశాలు

### ఉపాధి కల్పన రంగంలో ముందున్న తెలంగాణ

### మీడియా సమావేశంలో కెటిఆర్ వివరణ

హైదరాబాద్:
కేసీఆర్ హయాంలో 1,60,083 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేశామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ హయాంలో ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగానికి కూడా కొత్తగా నోటిఫికేషన్ రాలేదని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాకు వెల్లడిరచారు. తెలంగాణ ఏర్పడి ఒక దశాబ్ద కాలం అవుతోంది. ఉపాధి కల్పన రంగంలో తెలంగాణ అనేక విజయాలు సాధించింది. గత పదేండ్లలో ఇప్పటి దాకా కూడా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఉపాధి కల్పన తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా జరిగింది లేదు. ఈ దశాబ్ద కాలంలో జరిగిన ఉపాధి కల్పన గురించి తెలంగాణ యువతకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. నీళ్లు, నిధులు నియమకాలు ప్రతిపాదికన తెలంగాణ ఉద్యమం జరిగింది. కేసీఆర్ నాయకత్వంలో సాధించిన ప్రగతి, ఉపాధి కల్పన రంగంలో సాధించిన విజయాలను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో యధేచ్ఛగా లంగాణకు రావాల్సిన ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో తీవ్రమైన వివక్ష, అన్యాయం జరిగింది. దాన్ని నిరసిస్తూ ఎన్నో సందర్భాల్లో కేసీఆర్ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారు. హైదరాబాద్‌ను ఫ్రీ జోన్‌గా ప్రకటించడాన్ని నిరసిస్తూ కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేశారు. ఉమ్మడి ఏపీలో రాష్ట్రపతి ఉత్తర్వులను యధేచ్ఛగా, ఇష్టానుసారంగా నాటి ప్రభుత్వాలు తుంగలో తొక్కాయి. ఉత్తర్వులను ఉల్లంఘించాయి. జోనల్ సిస్టమ్‌లో ఉన్న ఓపెన్ కోటాను నాన్ లోకల్ కోటాగా అన్వయిస్తూ.. సమైక్య పాలకులు తెలంగాణ యువతకు తీవ్ర అన్యాయం చేశారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకత్వాన్ని సవాల్ చేస్తున్నాను. అటెండర్ నుంచి గ్రూప్ 1 ఆఫీసర్ దాకా 95 శాతం ఉద్యోగాలు స్థానిక పిల్లలకే ఇచ్చే రాష్ట్రం తెలంగాణ తప్ప మరొకటి ఉన్నదా..? ఒకవేళ ఉంటే తెలంగాణ యువతకు చెప్పాలని బీజేపీ, కాంగ్రెస్ నాయకత్వాన్ని సవాల్ చేస్తున్నా. ఈ రెండు పార్టీలే 75 ఏండ్లు అధికారంలో ఉన్నాయి. 28రాష్ట్రాల్లో ఆయా పార్టీల ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి.



కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రపతి, ప్రధానిని కలిసి కొత్త జోనల్ వ్యవస్థను తెచ్చాం. అటెండర్ నుంచి గ్రూప్ 1 ఆఫీసర్ దాకా తెలంగాణ యువతకే ఉద్యోగాలు దక్కేలా 95 శాతం రిజర్వేషన్లు కల్పించాం. ఈ రిజర్వేషన్లు భారతదేశంలో ఎక్కడా లేవు. ఈ విషయాన్ని తెలంగాణ యువత, వారి తల్లిదండ్రులు గమనించాలి. ఇది కేసీఆర్ వల్లే సాధ్యమైంది. నిరుద్యోగుల బాధ, నియామకాల్లో వివక్ష చూసిన తర్వాత 95 శాతం రిజర్వేషన్లు కేసీఆర్ కల్పించారని కేటీఆర్ పేర్కొన్నారు. 2014 నుంచి 2023 డిసెంబర్ దాకా తొమ్మిదిన్నరేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. మా కంటే ముందు పదేండ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ హయాంలో 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లో మొత్తం కలిపి ఏపీపీఎస్సీ ద్వారా, ఇతర సంస్థల ద్వారా 24,086 ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే భర్తీ అయ్యాయి. అందులో తెలంగాణలో వాటా 42 శాతం అనుకుంటే.. తెలంగాణలోని పది జిల్లాలకు దక్కింది 10,080 ఉద్యోగాలు మాత్రమే అని కేటీఆర్ తెలిపారు.కేసీఆర్ హయాంలో 2 లక్షల 32 వేల 308 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చింది. అందులో 2 లక్షల 2 వేల 735 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశాం. టీఎస్‌పీఎస్సీ ద్వారా 60,918 ఉద్యోగాల భర్తీకి అనుమతిస్తే, 54,015 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. 35,250 ఉద్యోగాలు భర్తీ అయ్యాయి. మరో 18,765 ఉద్యోగాల భర్తీకి పక్రియ కొనసాగుతోంది. పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 50,425 ఉద్యోగాల భర్తీకి అనుమతిస్తే, 48,247 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. 47,068 ఉద్యోగాలు భర్తీ అయ్యాయి. 1179 ఉద్యోగాల భర్తీ పక్రియ కొనసాగుతోంది.గురుకుల రిక్రూట్‌మెంట్ ద్వారా 17,631 ఉద్యోగాలకు అనుమతిస్తే, 12,904 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ కాగా, 3,694 ఉద్యోగాలను భర్తీ చేశాం. 9,210 ఉద్యోగాలు భర్తీ దశలో ఉన్నాయి. డీఎస్సీ ద్వారా 34,100 ఉద్యోగాలకు అనుమతి ఇస్తే, 28,534 ఉద్యోగాలకు నోటిఫికేసన్లు ఇచ్చాం. 22,892 భర్తీ చేశాం. మరో 5,642 ఉద్యోగాలు భర్తీ దశలో ఉన్నాయి. మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 14,283 ఉద్యోగాలకు అనుమతి ఇస్తే, 9684 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశాం. భర్తీ చేసింది 2047 ఉద్యోగాలు. మిగతా 7637 ఉద్యోగాలు భర్తీ దశలో ఉన్నాయి. యూనివర్సిటీల కామన్ బోర్డు ద్వారా భర్తీ చేయాల్సిన 105 ఉద్యోగాలకు నాటి గవర్నర్ మోకాలడ్డారు. ఇక ఇతర సంస్థలు అన్ని కలుపుకుంటే 54,846 ఉద్యోగాల భర్తీకి అనుమతిస్తే, 49,351 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశాం. 49,132 ఉద్యోగాలు భర్తీ చేశాం. మిగిలిన 219 భర్తీ దశలో ఉన్నాయి. మొత్తంగా కేసీఆర్ హయాంలో 2,32,308 పోస్టులకు అనుమతి ఇచ్చారు. 2,02,735 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశారు. 1,60,083 ఉద్యోగాలు భర్తీ చేశారు. మిగిలిన 42,652 ఉద్యోగాలు భర్తీ దశలో ఉన్నాయని కేటీఆర్ తెలిపారు.

# విజయవాడను ముంచెత్తిన భారీ వర్షం

విజయవాడ:
విజయవాడలో పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం నుంచి వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయమై.. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బెంజి సర్కిల్, మొఘల్రాజపురం, ఏలూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోకి వరద చేరింది. మరోవైపు అనంతపురం జిల్లా ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. బూదగవి చెరువు అలుగు పారుతోంది. విడపనకల్లు మండలంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూలాయి. దీంతో 19 గ్రామాలకు రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పెంచులపాడు `పాలికి, పాల్తూరు `గోవిందవాడ గ్రామాల మధ్య వాహన రాకపోకలు నిలిచిపోయాయి. పొలాల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో కాకినాడ జిల్లావ్యాప్తంగా పలుచోట్ల శుక్రవారం భారీ వర్షం పడిరది. ఈదురుగాలులతోపాటు కుండపోతగా వాన కురిసింది. కాకినాడ నగరంలో ఏకధాటిగా మూడు గంటల పాటు వర్షం కుంభవృష్టిగా కురిసింది. దీంతో ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి 8.30 వరకు ఏకంగా 10.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షానికి ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. ఈదురుగాలులకు పలుచోట్ల విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. వాయుగుండం ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఈనేపథ్యంలో ఈనెల 27వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకువెళ్లొద్దని హెచ్చరికలు జారీ అయ్యాయి. శనివారం పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు.

(ఆధ్యాత్మిక చింతన )

# భక్తజన సంద్రంగా యాదాద్రి

యాదగిరిగుట్ట :
వేసవి సెలవులు ముగుస్తుండటంతో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూ కాంప్లెక్స్‌లో నిరీక్షిస్తున్నారు. ధర్మ దర్శనానికి 3 గంటలు.. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2 గంటలు సమయం పడుతోంది. కొండకింద ఆధ్యాత్మిక వాడలోని పుష్కరిణి ప్రాంగణం, వాహనాల పార్కింగ్, వ్రత మండపం భక్తులతో కిక్కిరిసిపోయాయి. స్వామివారిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.





# సోమవారం వైన్ షాపుల బంద్‌కు ఆదేశం

### ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యం

### జూన్ 4న కౌంటంఇగం రోజూ క్లోజ్

హైదరాబాద్:
మందుబాబులకు ఎన్నికల సంఘం మరోసారి చేదు వార్త చెప్పింది. ఇటీవలే లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరిగిన నేపథ్యంలో తెలంగాణలో రెండు రోజుల పాటు వైన్ షాపులు, బార్లు మూతపడిన సంగతి తెలిసింది. ఇప్పుడు మరోసారి లిక్కర్ షాపులు క్లోజ్ కానున్నాయి. సోమవారం ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరుగనున్న వరంగల్, నల్లగొండ, ఖమ్మం పరిధిలోనూ వైన్ షాపులను సోమవారం క్లోజ్ చేయనున్నారు. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు మూసివేస్తారు. జూన్ 4తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ఆ రోజు కూడా వైన్ షాపులు మూసేయ నున్నారు. సోమవారం ఉమ్మడి వరంగల్` నల్గొండ` ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఆ రోజున కూడా వైన్ షాపులతో పాటు బార్లు బంద్ చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.అయితే.. నల్గొండ` ఖమ్మం` వరంగల్ జిల్లా పట్టభద్రుల ఎన్నికల పోలింగ్‌కు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈనెల 27న వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్లు ఉపఎన్నికలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ క్రమంలోనే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. 27వ తేదీన వైన్ షాపులు మూసేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది.

## వర్షాకాలం ప్రారంభంలోగా పెండింగ్ ఓపెన్ నాలా పనులు పూర్తి చేయాలి

### -బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, మే 25 (నినాదం న్యూస్) :**
వర్షాకాలం ప్రారంభంలో గా పెండింగ్ లో ఉన్న ఓపెన్ నాలా అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా చూడాలని బిజెపి నాయకులు గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధికారులు, గుత్తేదారకు సూచించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారావు డివిజన్ మహాదేవపురం కాలనీ నుండి రావి నారాయణరెడ్డి నగర్ వెళ్ళు ప్రధాన రహదారి లో సెయింట్ ఆల్ఫోన్సస్ హై స్కూల్ వద్ద పెండింగ్ ఓపెన్ నాలా పనులను స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పెండింగ్ ఓపెన్ అలా పనులను విద్య ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.స్థానిక నాయకులు జగదీశ్వర్ రెడ్డి, మహేష్ రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

## శివాలయం నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధిపై కోలన్ శ్రీనివాసరెడ్డితో కమిటీ సభ్యుల భేటీ



**కుత్బుల్లాపూర్, మే 25 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ లోని శివాలయం - నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి, ఆలయం లోని వివిధ సదుపాయాలు అభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాసరావు, ఎమ్. వెంకటేశ్వర రావు, ఎన్. బాలకృష్ణ, వి. వి. రమణ, రామచందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### -కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, మే 25 (నినాదం న్యూస్) :**
గాజులరామారం డివిజన్ లో డివిజన్ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వము మంజూరు చేసిన సిసి రోడ్లను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డివిజన్ కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి తెలిపారు. శనివారం గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ స్థానిక భాజపా నేతలతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, డివిజన్ యువమోర్చా అధ్యక్షులు నవీన్, బస్తి వాసులు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పనులను పూర్తి చేయండి

### -జిల్లా విద్యాధికారి విద్యాధికారి సుసింధర్ రావు



**చేవెళ్ల మే 25(నినాదం న్యూస్ ):**
అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపికైన పాఠశాలల్లో త్వరితగతిన వసతుల కల్పన పనులు పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి సుశిందర్ రావు అధికారులను ఆదేశించారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల దేవుని ఎర్రవల్లి గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవుని ఎర్రవల్లి కౌకుంట్ల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి సుశిందర్ రావు మాట్లాడుతూ... చేవెళ్ల మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద మొదటి పేస్ లో 20 పాఠశాలలో ఎంపిక అయినాయన్నారు. అందులో మౌలిక వసతులు (మరుగుదొడ్లు కరెంటు సరాపర ఎలక్ట్రిషన్) వివిధ పనుల గురించి ఆరాతీశారు. పైన తెలిపినటువంటి పనులు పాఠశాల పునర్ ప్రారంభం అయ్యేలోపు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, ఎంపీడీవో, డిఈఈ, ఏఈఈ, ఎంఎన్ఓ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ చింపుల సత్యనారాయణ, దేవుని ఎర్రవల్లి మాజీ సర్పంచ్ మణిక్య రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సిఆర్పిఓ లు కృష్ణ శంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ

**అల్వాల్, మే24( నినాదం న్యూస్):**
శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ లో భాగంగా ప్రతి శనివారం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగిందని ఆలయ వంశపర చైర్మన్ సంజీవ్ సై చర్, ఈవో వీరేశం తెలిపారు. అన్న ప్రసాద వితరణలో పాల్గొని భక్తులు విరాళాలు అందించవచ్చు అని వారు తెలియజేశారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనుల్లో మహిళలు భాగస్వాములు కావాలి

### -కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 25 నినాదం న్యూస్:**
శనివారం వికారాబాద్ మున్సిపల్, మండల పరిధిలోని కొంపల్లి, రామయ్య గూడ , కొటాలగూడ, కామారెడ్డి గూడ ప్రాథమిక పాఠశాల ప్రాంగణాలలో అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం మహిళా సంఘాలపై ఉన్న నమ్మకంతో అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకై బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు.పాఠశాలల్లో చేపట్టే వివిధ పనులకు అంచనాల మేరకు కొంత నిధులను ముందుగానే చెల్లించడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా పాఠశాలల్లో చేపట్టే పనులు నాణ్యత ప్రమాణాలతో కూడుకొని ఉండాలని కలెక్టర్ సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలు అయిన మంచి నీటి సౌకర్యం, టాయిలెట్స్ నిర్మాణాలు, మరమ్మత్తులు, విద్యుత్తు పనులను చేపట్టాలన్నారు. పాఠశాలల్లో చేపట్టవలసిన పనులను మంజూరు అయిన నిధుల ద్వారా పక్కగా చేపట్టాలని ఆయన తెలిపారు. వర్షాలు కురిసే సమయాల్లో లీకేజీలు ఉంటే అలాంటి వాటిని సరి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు, జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా వికారాబాద్ మండల ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈఓ సుధీర్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఎంపీడీఓ వినయ్ కుమార్, మండల విద్యాధికారి బాబు సింగ్, ఏ పీ ఓ నాగరాజు, కొంపల్లి హెచ్ఎం వెంకట్ రెడ్డి, కామారెడ్డి హెచ్ఎం మౌనిక, కొటాలగూడ హెచ్ఎం వెంకట్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాటశాలల చైర్మన్లు రహిమ బేగం, స్వరూప, శాంతాబాయి, సుజాత లతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మల్లన్న గెలుపునకై వికారాబాద్ జిల్లా పాత్రికేయుల ముమ్మర ప్రచారం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 25 నినాదం న్యూస్:** వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్నను గెలిపించాలంటూ వికారాబాద్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు గణపురం శ్రీనివాస్ భద్రాచలం నియోజకవర్గంలో ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ అశ్వరావుపేట నియోజకవర్గాలలో తీన్మార్ మల్లన్న గెలుపుకై ముమ్మర ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా గణపురం శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్ర ఓటర్లను కోరారు. మల్లన్న గెలుపు కాయమే అయినప్పటికీ భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత దిశగా కృషి చేయాలని కోరారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పట్టభద్రులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రజా గొంతుకను చట్టసభల్లో వినిపించేందుకు మల్లన్నను ఎమ్మెల్సీని చేద్దామని పిలుపునిచ్చారు. మల్లన్నను చట్ట సభలోకి పంపిస్తే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. మల్లన్నను చట్టసభలకు పంపిస్తే నిరుద్యోగ యువతకు అండగా నిలబడతారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన నిరుద్యోగుల సమస్యలపై మల్లన్న పోరాడుతాడని తెలిపారు. అన్యాయాలను ఎదిరించే శక్తిగా నిర్బంధాలను ఎదుర్కొన్ని జైలు జీవితం గడిపి పాలకులు ఎంతటి వారైనా వారి అన్యాయాలపై పోరాడే దమ్మున్న వ్యక్తి తీన్మార్ మల్లన్న అన్ని శ్రీనివాస్ గుర్తు చేశారు. తీన్మార్ మల్లన్నను మన కుటుంబ సభ్యుడిగా భావించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గణపురం శ్రీనివాస్ పవన్ కుమార్లు పట్టభద్ర ఓటర్లను కోరుతున్నారు.

## కమాన్ నిర్మాణానికి సహకారం అందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, మే 25(నినాదం న్యూస్):**
చర్లపల్లి డివిజన్ పెద్ద చర్లపల్లి లో గ్రామస్థుల కోరిక మేరకు కమాన్ నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారం అందించారు. పారిశ్రామిక వాడ కావడంతో అనునిత్యం రద్దీతో స్కూల్ కి వెళ్లే విద్యార్థులు మరియు కార్మికులు నిత్యం జన సంచారం ఉండే ప్రాంతం పెద్ద చర్లపల్లి లో ప్రమాదాలు సంబంధించిన గ్రామస్తులందరూ కమాన్ కావాలని అడగడంతో వారి కోరిక మేరకు బండారి లక్ష్మారెడ్డి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అడిగిన వెంటనే కాదనకుండా కమాన్ ఏర్పాటుకు సహకరించిన ఎంఎల్ఏ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ రంగంలో డాక్టరేట్ పొందిన కొండల్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 25 నినాదం న్యూస్:**
తమిళనాడులోని గ్లోబల్ హ్యూమన్ పీస్ ఇంటర్నేషనల్ వర్చువల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా భారత్ సేవక్ సమాజ్ వారు చెన్నైలోని భారతీయ విద్యా భవన్ లో నిర్వహించిన వివిధ రంగాలతో పాటు సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ప్రదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లాలో ఎస్.కే.ఆర్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థుల కోసం ఉచితంగా కోచింగ్, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తోడ్పాటు, యువకుల కోసం క్రీడల పోటీలలో సహకారం అందించడం, ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం, చలివేంద్రాలు ఏర్పాటు, లాక్ డౌన్ లో నిరుపేదలకు ఉచితంగా రేషన్ కిట్లు అదే విధంగా ఎంతోమంది నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించడం మరియు ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర పరంగా ఎంతో మందికి సేవలందించిన ఎస్.కే.ఆర్ ట్రస్ట్ చైర్మన్ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి గారి సేవలను గ్లోబల్ హ్యూమన్ పీస్ సంస్థ ప్రశంసించి వారి సేవలను గుర్తిస్తూ సామాజిక సేవ రంగంలో గౌరవ డాక్టరేట్ పట్టను గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ వ్యవస్థాపకులు డాక్టర్ మానుఏల్ మరియు రిటైర్డ్ జడ్జ్ %ఐ% వైస్ ఛాన్సలర్ - గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ న్యాయమూర్తి డా. కె. వెంకటేశన్ గారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.కే.ఆర్ ట్రస్ట్ చైర్మన్ డా.సనగారి కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఈ డాక్టరేట్ పట్టాతో తన బాధ్యత మరింత పెరిగిందని నేను చేస్తున్న సేవలను గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెల్పుతూ ఈ ఉత్సాహంతో తమ సేవాకార్యక్రమాలను మరింత ముందుకు తీసుకుని వెళ్తానని అదే విధంగా జిల్లా ప్రజలకు సేవలందించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.సనగారి కొండల్ రెడ్డికి గౌరవ డాక్టరేట్ రావడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు సామాజిక సేవకు దక్కిన గౌరవం అని కొండల్ రెడ్డి గారి అభిమానులు వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ వైరు తగిలి గేదెలు మృతి




**కోడంగల్ మే 25 నినాదం న్యూస్:**
తొలకరి సమీపిస్తున్న వేళలో శనివారం కోడంగల్ నియోజకవర్గ పరిధిలో విపరీతమైన ఈదురు గాలలు వీశాయి. ఈదురు గాలులు వీస్తున్న సమయంలో బొంరాస్ పేట్ మండలం లోని దుప్ చర్ల గ్రామ సమీపంలోని పొలాల్లో విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. అదేసమయంలో అటునుంచి వస్తున్న రెండు గేదెలు తెగిపడిన విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే దుర్మరణం చెందాయి. ప్రకృతి వైపరీత్యం మూగజీవాలను బలితీసుకుందని గేదెల యజమాని అనవోని కిష్టప్ప ఆవేదన చెందుతున్నారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా లక్ష రూపాయలకు పైగా విలువ గల తమ గేదెలు దుర్మరణం చెందడంతో ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఆయన వాపోతున్నారు.

## వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలి

- రసీదు తప్పనిసరి తీసుకోవాలి
- చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి తులసి



**చేవెళ్లమే 25 (నినాదం న్యూస్):-** రైతులు వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన దుకాణాల వద్ద మాత్రమే విత్తలనాలు కొనుగోలు చెయ్యాలని చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి జీ తులసి అన్నారు. శనివారం చేవెళ్ల మండలం లోని ఇబ్రహీంపల్లి దేవుని ఎర్రవల్లి గ్రామాలలో విత్తనాలు కొనుగోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం వ్యసాయ మండల అధికారి తులసి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల డివిజన్ సహాయ సంచాలకులు జి రమాదేవి, వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ పాల్గొన్నారు. అనంతరం రైతులు విత్తనాల కొనుగోలపై అవగాహన కల్పించారు.లూజుగా వున్నా, బస్తాలలో విత్తనాలను కొనుగోలు చేయరాదని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు అదికృత డీలర్ల దుకాణాల్లో విత్తనాలు కొనుగోలు చేయాలనీ, రైతులకు కొనుగోలు చేసిన దుకాణం దారుడు వద్ద నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తనాల ప్యాకెట్టు మరియు రసీదు బిల్లును పంటకాలం అయిపోయేంతవరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వ్యవసాయదారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**అల్వాల్, మే 25 (నినాదం న్యూస్):**
అల్వాల్ సర్కిల్ వెంకటాపురం 135 డివిజన్ పరిధి గోకుల్ నగర్ లో నివసించే ప్రవీణ్ గౌడ్ ఇల్లు షాట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగింది. శనివారం స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ సందర్శించారు. బిఆర్ఎస్ నాయకులు ప్రకాష్ గౌడ్, విజయశేఖర్, రాజు, జనార్ధన్ లతో కలిసి పరమర్శించారు.

## గాలి దుమారం.. మోస్తరు వర్షం

### -ప్రధాన రహదారుల వెంట విరిగిన చెట్లు ఇబ్బందులు పడిన రైతులు



**మల్లాపూర్, మే 25 (నినాదం న్యూస్) :**
శనివారం ఉదయం నుంచి ఉక్కపోత, అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం సమయంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పు ఏర్పడింది. వెనువెంటనే భారీ గాలి దుమారంతో వర్షం ప్రారంభమైంది. దీంతో కొనుగోలు కేంద్రాల దగ్గర ధాన్యాన్ని తీసుకొచ్చిన రైతులు ఆందోళనకు గురయ్యారు. పలు గ్రామాల్లో చెట్లు నేలకొరిగాయి. గాలి దుమారం తో అక్కడక్కడ కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. అధిక ఈదురు గాలులు వీయడంతో మల్లాపూర్ మండలంలోని రత్నపూర్ గ్రామానికి చెందిన బండారి శ్రీను ఇల్లు పైకప్పు ఎగిరిపడింది. ఉదయం నుండి దంచి కొట్టిన ఎండలతో అల్లాడిపోయిన ప్రజలు సాయంత్రం కురిసిన వర్షానికి కాస్త ఉపశమనం పొందారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు



**కొల్చారం మే 25 నినాదం న్యూస్:**
మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు సందర్శించారు. కొనుగోలు కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక వ్యవసాయ శాఖ చైర్మన్ అరిగే రమేష్, సీఈవో నవీన్ లను అడిగి ధాన్యం కొనుగోలు వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగంపేటలో ఇప్పటివరకు 70 వేల బస్తాలను కొనుగోలు చేశామని మరో నాలుగు ఐదు వేల బస్తాలు మిగులు ఉందని, ఇంకో రెండు రోజుల్లో పూర్తవుతుందని తెలియజేశారు. రంగంపేట కేంద్రం పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలలో 90 శాతం ధాన్యం పూర్తయిందని మరో 10% దాన్యం ఉందన్నారు. ఇక్కడి మిల్లులో కేటాయించిన ధాన్యం పరిమాణం పూర్తవడంతో మహబూబ్నగర్, గద్వాల లోని మిల్లులకు ధాన్యాన్ని తరలించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఎప్పటికప్పుడు లారీలు పిలిపించుకుని ధాన్యం తూకం వేగవంతంగా జరిగేలా చూడాలని సీఈఓ నవీన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పిఎసిఎస్ చైర్మన్ అరగ రమేష్, సీఈవో నవీన్, ఇతర రైతులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో నోటా గుర్తును ప్రవేశపెట్టాలి

**కోదాడ,మే 25(నినాదం న్యూస్):**
ప్రజాస్వామ్య దేశాల్లో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం... ఇలాంటి దేశంలో ప్రభుత్వాలను ఎన్నుకోవడం ప్రజలకు ఉన్న ప్రత్యేకమైన హక్కు భారత్ ఎన్నికల సంఘం ఎంపీ ఎమ్మెల్యే ఎలక్షన్లలో మాదిరిగానే నోటా గుర్తును బ్యాలెట్ లలో ముద్రించి ప్రజాస్వామిక వాదుల్లో మనోధైర్యాన్ని నింపాలని సామాజిక కార్యకర్త గద్దె రాంబాబు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ....ఎంపీ ఎమ్మెల్యే ఎలక్షన్లలో మాత్రమే నోటా గుర్తులు ప్రవేశ పెట్టడం వలన గ్రామాలలో నివసిస్తున్న ఓటర్లకు దానిపై అవగాహన కొరవడిందన్నారు. నోటా గుర్తును బ్యాలెట్ పేపర్ దగ్గర నుండి అలవాటు చేయడం ద్వారా కొంతవరకు ఓటర్లలో చైతన్యాన్ని పెంచి సరైన నాయకుడు ఎన్నుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు

# మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

- మాట తప్పిన పార్టీ బి ఆర్ ఎస్
- ఈటెల రాజేందర్ ఆరోపణ



**మణుగూరు మే 25( నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల కాలం పాటు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ రాక్షస పాలనతో కాలయాపన చేసిందని అలాగే మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఆరు నెలల కాలంలో చేసింది ఏమీ లేదని అంత మోసంతో ప్రజలను మభ్యపెట్టిందని బిజెపి కేంద్ర కమిటీ సభ్యుడు మాజీ మంత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆరోపించారు. శనివారం మణుగూరులో స్నేహ గార్డెన్స్ మండపంలో జరిగిన ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల సంయుక్త సమ్మేళన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...... తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వము కెసిఆర్ పాలన మొత్తం అవినీతిమైందని సాగునీరు త్రాగునీరు విద్యుత్ సరఫరా పేరుతో భారీ ఎత్తులో అవినీతి అక్రమాలకు పాల్పడిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో పదేళ్ల కాలం పాటు ఉద్యోగ నియామకాల లో పూర్తిగా వైఫల్యం చెందిన కేసీఆర్ ప్రభుత్వం తీరుతో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని ఆయన అన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనతో విసిగిపోయిన ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో చావు దెబ్బ కొట్టడంతో లొట్టబోయిన కన్నుతో పార్లమెంట్ ఎన్నికల్లో నామమాత్రంగా పోటీ చేసి చేతులు దులుపుకున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తూ ఉద్యోగులు సమస్యలు నెరవేరుస్తామని మరల మోసపూరిత హామీలతో కేసీఆర్ ప్రజల వద్దకు వెళ్తున్నారని ఒక్క ఎమ్మెల్సీ సీటుతో సాధించేదేముందని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే కాంగ్రెస్ బి ఆర్ ఎస్ రెండు పార్టీలు ఒకే కోవకు చెందినవన్నీ ఎప్పటికైనా ఆ రెండు పార్టీలు కలిసి పోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. కెసిఆర్ అవకాశవాద రాజకీయాలు కాంగ్రెస్ మోసపూరిత హామీలు రెండు పార్టీలు 2028 నాటికి కలిసి పోటీ చేసే అవకాశం ఉందని ఆయన అన్నారు. ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అరిచేతిలో వైకుంఠం చూపించి సాధ్యంగానే హామీలతో సతమతం అవుతుందని దీనితోనే కాలయాపన జరిగిపోతుందని ప్రజలకి ఒరిగేది ఏమీ ఉండదని ఆయన ఆరోపించారు. ఎప్పటికైనా ప్రజల సమస్యలపై పోరాడేది కేంద్రంలో రాష్ట్రంలో కొట్లాడే పార్టీ బిజెపి పార్టీ అని ఇది నరేంద్ర మోడి కాలమని ఈ పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సింగరేణి కార్మికులు ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు కచ్చితంగా నెరవేర్చి తీరుతామని బిజెపి కేంద్ర పార్టీ తరపున హామీ ఇస్తున్నామని అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి కావాలి అనుకునేవారు కచ్చితంగా బిజెపిని ఆదరించాలని అని అన్నారు. దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని రంగాలవారును అన్ని కులాల వారు అభివృద్ధి పరిచేది బిజెపి పార్టీని అది కేవలం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరిగే పని అని ఆయన అన్నారు. తెలంగాణ పార్టీ అభివృద్ధి కావాలంటే ఖచ్చితంగా బీజేపీ పార్టీని ఆదరించాలని ఈ నెల 27 జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసనమండలికి పంపించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో కూడా 400 సీట్లతో నరేంద్ర మోడీ ప్రభుత్వము సిద్ధంగా ఉందని ఇందులో ఎవరు అనుమాన పడాల్సిన అవసరం లేదని ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు. దేశానికి మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాబోతున్నాడని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 10 సీట్లు సాధించి తీరుతామని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి రంగా కిరణ్, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్, ఖమ్మం ఎంపీ అభ్యర్థి వినోద్ రావు మణుగూరు పట్టణ ప్రెసిడెంట్ రమేష్ నియోజకవర్గ ఇన్చార్జి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనాలను సందర్శించిన డిపిఓ



**ఆళ్లపల్లి మే 25 నినాదం న్యూస్:**
మండల పరిధిలోని అనంతోగు గ్రామపంచాయతీలోని ఎస్సెట్స్, డిపిఓ చంద్రమౌళి సందర్శించి పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, నర్సరీ, స్మశాన వాటిక, క్రీడ మైదానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డంపింగ్ యార్డులో సేంద్రియ ఎరువు తయారు చేయాలని డంపింగ్ యార్డ్ స్మశాన వాటిక వాడుకంలోకి తీసుకురావాలని గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని రాబోవు వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీల ద్వారా అన్ని జాగ్రత్త చర్యలు పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని మొక్కలు పెంచడంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఔషధ గుణ మొక్కలు పళ్ళ మొక్కలు పెంచాలని అన్నిటిపై ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించాలని అంతేకాకుండా ఇంటి పన్నుల వసూళ్ల వేగం పెంచాలని పంచాయతీ కార్యదర్శులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంపీఓ బత్తిన శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి త్రివేణి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో విత్తన దుకాణాలు తనిఖీ

### -ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారి విజయనిర్మల



**కారేపల్లి, మే 25 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండలంలోని ఎరువులు దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయ నిర్మల తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో బిల్లు, స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, రైతులకు బిల్లులు ఇచ్చేటప్పుడు రైతు సంతకాలు తీసుకోవాలని, పివోఎస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలు జరపాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని వారి దుకాణాలలో ఎరువుల అమ్మకాలను నిలుపుదల ఉత్తరాలు జారీ చేస్తానని హెచ్చరించారు. విత్తన డీలర్లను నాణ్యమైన విత్తనాలు అమ్మాలని లైసెన్స్ కంపెనీల విత్తనాలు మాత్రమే అమ్మాలని బిజి 3 విత్తనాలు నిషేధం ఉన్నందున అటువంటి పత్తి విత్తనాలు అమ్మితే చట్టమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, సొసైటీ సీఈవో హనుమంతరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## అనుమతి పొందిన షాపులలోనే విత్తనాలు కొనుగోలు చేయాలి : ఏడిఏ కరుణశ్రీ



**ఖమ్మం ప్రతినిధి మే 25(నినాదం న్యూస్):**
ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన షాపులలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని ఏడిఏ కరుణశ్రీ అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామంలోని రైతు వేదికలో వానాకాలం పంటలు సాగుపై ఎరువులు విత్తనాల దుకాణాల లైసెన్స్ వ్యాపారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో పాటు విత్తన డిలర్లు పాల్గొన్నారు. విత్తన దుకాణదారులు నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు లైసెన్సుదారులై ఉండాలని , రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని కోరారు. ప్రైవేటు దళారులు అనుమతులు లేకుండా ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాతావరణానికి అనుకూలంగా రైతులు పంటలు సాగు చేసుకోవాలని కోరారు. మరి కొద్ది రోజులు ఎండ వేడిమి ఉంటుందని అనంతరం పత్తి మిర్చి విత్తనాలు నాటుకోవాలని సూచించారు. విత్తన దుకాణదారులు తమ లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని, ఐదు మండలాల ఏవోలు బాలాజీ, పవన్ కుమార్, నరసింహారావు,పాల్గోన్నారు.

## అసభ్యంగా ప్రవర్తించిన మల్లేష్ పై చర్యలు తీసుకోవాలి

### -బాధితురాలి కుటుంబం డిమాండ్



**కారేపల్లి, మే 25 (నినాదం న్యూస్):**
ఒక కేసు విచారణకని మా ఇంటికి వచ్చి అసభ్యంగా ప్రవర్తించిన ఎస్సై డ్రైవర్ మల్లేష్ పై చర్య తీసుకోవాలని కోరుతూ శనివారం మేకలతండా కు చెందిన బానోత్ వాణిస్వరి కారేపల్లి సిఐ కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు మేకల తండా కు చెందిన బానోత్ రమేష్, రవి లతో పాటు బానోత్ రాజేష్ లకు సంయుక్తంగా తీసుకున్న బ్యాంకులో గోల్డ్ లోను వివాదం నెలకొన్నది. ఈ విషయమై రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించేందుకు కారేపల్లి ఎస్సై మేకల తండా కు వెళ్ళాడు. డ్రైవర్ మల్లేష్ ను పిలుచుకోరమ్మని బానోత్ రాజేష్ ఇంటికి పంపగా మల్లేష్ తన చెయ్యి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించారని బాధితురాలు సిఐ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సీఐ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. దీనికి సంబంధించి విచారణ నిర్వహించి అధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు..

## 27న పెరుగుతున్న ఫాసిజం ప్రమాదంపై సెమినార్



**మిర్యాలగూడ, మే 25:-(నినాదం న్యూస్)**
ఈనెల 27న కామ్రేడ్ శేషు సంస్కరణ సభ సందర్భంగా పెరుగుతున్న ఫాసిజం ప్రమాదం అనే అంశంపై స్థానిక మిర్యాలగూడలోని యుటిఎఫ్ భవన్లో సెమినార్ ఉంటుందని శేషు మిత్ర మండలి సభ్యులు తెలిపారు. శనివారం స్థానిక ఎన్ఎస్పీ క్యాంపులోని స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న ఫాసిజం ప్రమాదకరంగా మారిందని అంశంపై సమగ్ర విశ్లేషణ అందించడానికి వీక్షణం సంపాదకులు ఎన్.వేణుగోపాల్ ముఖ్య వక్త గా హాజరవుతున్నారని ప్రజా సంఘాలు విద్యావంతులు, మేధావులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్ మౌజం హుస్సేన్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, బిక్షమయ్య, డాక్టర్ జె.రాజు, హరికృష్ణ, నారాయణరెడ్డి, గులాం అహ్మద్, నాయుడు, సుదర్శన్, హఫీజ్ పాల్గొన్నారు

## బడంగ్ పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



**మహేశ్వరం, మే 25 (నినాదం న్యూస్) :**
బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శంగా తీర్చి దిద్దుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు, శనివారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పర్యటన నిమిత్తము కుర్మల్ గూడా,ఇంద్రానగర్ లో గల ప్రైమరీ స్కూల్ ను, బడంగ్పేట్ గ్రంధాలయ బిల్డింగ్ దగ్గరలో నూతనంగా నిర్మించనున్న హైస్కూల్ బిల్డింగు పనులను సందర్శించి పరిశీలించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు శ్రీమతి. పి. సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాజీ మంత్రి,, మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ బడంగ్ పేట్ మున్సిపాలిటీ జేఎన్ఆర్ఎం కాలనీ నుంచి కుర్మల్ గూడకు విద్యార్థులు వెళుతున్న కారణంగా అక్కడే స్కూల్ ఏర్పాటు చేయాలని గతంలోనే నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అదేవిధంగా ఈ సంవత్సరం జూన్ లోనే కాలనీలో స్కూలు అందుబాటులో ఉంటుందని తెలిపారు మరియు మౌలిక సదుపాయాల నిమిత్తము ప్రజలకు అన్ని సదుపాయాలు అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, స్థానిక కార్పొరేటరు, బడంగ్ పేట్ మున్సిపాలిటీ సంబంధించిన కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్దలు మహిళలు పిల్లలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత ధరణి జాబితా నుంచి రైతన్నల వ్యవసాయ పొలాలు తొలగించాలి



**మహేశ్వరం, మే 25 (నినాదం న్యూస్):**
కడ్తాల్ మండలంలోని కడ్తాల్, కర్కల్ పహాడ్, ముద్విన్ గ్రామాలలోని పలువురు రైతులు వారి యొక్క వ్యవసాయ పొలాలు ధరణి నిషేధిత జాబితాలో ఉండడంతో తీవ్ర సమస్యలకు గురవుతున్నారని జెడ్పిటిసి దశరత్ నాయక్ జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఫార్మాసిటీ ఏర్పాటు కొరకు గతంలో ప్రభుత్వం ఈ ప్రాంతంలో భూములు సేకరించగా రెవిన్యూ మరియు పరిశ్రమల శాఖ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో ఫార్మాసిటీ పరిధిలోకి రాని వ్యవసాయ భూములు కూడా నిషేధిత జాబితాలో చేర్చడం వలన రైతులు రుణాలు పొందడానికి, వ్యక్తిగత అవసరాల కొరకు క్రయవిక్రయాలు జరుపుకోలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, మనోవేదనకు గురై కొంతమంది చనిపోయారని దశరథ్ నాయక్ రంగారెడ్డి జిల్లా స్టాండింగ్ కమిటీ సమావేశంలో చర్చించారు. ఇట్టి విషయంపై జిల్లా పరిశ్రమల శాఖ నుంచి నిషేధిత జాబితాలో ఉన్నటువంటి వ్యవసాయ భూముల వివరాలు ఇవ్వాలని కోరగా ఈరోజు దశరథ్ నాయక్ కడ్తాల్ పలువురు నేతలతో కలిసి జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ శ్రీలక్ష్మి గారికి వివరాలు అందజేశారు. ఫార్మాసిటీ పరిధిలోనికి రాని వ్యవసాయ భూములను నిషేధిత జాబితా నుండి వెంటనే తొలగించి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. వివరాలు అందజేసిన వారిలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ లచ్చిరాం నాయక్ తదితరులు.

## బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి పట్టం కట్టండి







**కారేపల్లి, మే 25 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల కేంద్రంలోని తాహసిల్దార్, మండల ప్రజా పరిషత్, ఐకేపీ, ఎంఈఓ కార్యాలయాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి పట్టం కట్టాలని మండల బిఆర్ఎస్ నేతలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, బిఆర్ఎస్ పార్టీ వైరా ఆత్మకమిటి మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపాలని కోరారు. అదేవిధంగా నిరుద్యోగుల సమస్యలపై పోరాడే వ్యక్తి రాకేష్ రెడ్డి అలాంటి వ్యక్తిని ఎమ్మెల్సీ గా గెలిపించి పంపిస్తే కచ్చితంగా ప్రజల తరుపున కొట్లాడుతారని, విద్యార్థుల తరుపున మాట్లాడుతారని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటును పట్టభద్రులు అలోచించి బిఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి కి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ ధారవత్ మంగీలాల్ నాయక్, మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్, తెలంగాణ ఉద్యమకారుడు జూపల్లి రాము తదితరులు పాల్గొన్నారు..

## బ్యాడ్మింటన్ క్రీడాకారుడు శశాంక్‌కు కియోస్పోర్ట్స్‌తో రూ.50వేల స్కాలర్ షిప్



**మిర్యాలగూడ, మే 25:-(నినాదం న్యూస్)**
మిర్యాలగూడ పట్టణానికి చెందిన వి.శశాంక్ ఈనెల 15 నుండి 18 వరకు గోవాలో జరిగిన అండర్ -15 బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్లో ఆల్ ఇండియా విజేతగా నిలిచారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ 50,000 రూపాయలను శశాంక్ ప్రొఫెషనల్ కెరియర్ లో ముందుకు వెళ్లడానికి కేయోస్పోర్ట్ ద్వారా అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

### -కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 22 పోలింగ్ కేంద్రాలు

**కోదాడ,మే 23 (నినాదం న్యూస్):**
రేపు జరగనున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్, పట్టభద్రుల ఎన్నికలకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 5 మండలాలకు కలిపి 12185 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నారు. అనంతగిరి మండలంలో 1310 ఓటర్లకు 2 పోలింగ్ కేంద్రాలు, చిలుకూరు మండలంలో 2207 ఓటర్లకు 4 పోలింగ్ కేంద్రాలు, కోదాడ మండలంలో 5327 ఓటర్లకు 12 పోలింగ్ కేంద్రాలు, మునగాల మండలంలో 2028 ఓటర్లకు 2 పోలింగ్ కేంద్రాలు, నడవడం మండలంలో 1313 ఓటర్లకు 2 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలలో వసతులను ఆర్డీవో సూర్యనారాయణ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**మంథని, మే 25( నినాదం న్యూస్):**
పేదలకు ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న రేషన్ బియ్యాన్ని కొంత మంది అక్రమంగా తరలిస్తూ కాసులు సంపాదించుకుంటున్నారు. మండలంలోని సిరిపురం గ్రామం నుండి అక్రమంగా తరలిస్తున్న బియ్యం వాహనాన్ని సివిల్ సప్లై అధికారులు తనిఖీ చేయగా ఎటువంటి అనుమతులు లేకుండా 35 క్వింటాళ్ల బియ్యం శనివారం పట్టుకొని పోలీసులకు సమాచారం అందించారు. అక్రమంగా బియ్యం రవాణా చేస్తున్న వ్యక్తి కాసు రంజిత్ గా గుర్తించారు. రేషన్ డీలర్ల నుంచి సేకరించిన ఈ బియ్యాన్ని పార్వతీ బ్యారేజీ మీదుగా జైపూర్, చెన్నూరు మండలాల నుంచి సరిహద్దుల్లో ఉన్న మహారాష్ట్రలోని సిర్వోంచ ప్రాంతానికి తరలించి అధిక ధరలకు కొందరు స్మగ్లర్లు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దందా గత కొద్ది రోజులుగా గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సివిల్ సప్లై అధికారులు వాహనంతో సహా పోలీస్ స్టేషన్ లో మంథని ఎస్సై వెంకటకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**సిర్పూర్, మే 25(నినాదం న్యూస్):**
సిర్పూర్ నియోజకవర్గం లోని వివిధ మండలాల్లో ఆదివారం ఉదయం 8.30 గంటల నుండి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు కౌటాల ఏడిఈ రాజేశ్వర్ తెలిపారు. ఆదివారం 33 కేవీ లైన్ పెద్దబండ నుండి లోనవెల్లి సబ్ స్టేషన్ వరకు మరమ్మత్తులు మరియు మెయింటినెన్స్ వర్క్ చేయబడుతుంది. ఉదయం 8.30 గంటల నుండి ఉదయం 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడిఈ తెలిపారు. సిర్పూర్ మండలం లోనవెల్లి, కౌటాల, చింతలమానపల్లి, బెజ్జూరు మండలాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- **జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే 25 (నినాదం న్యూస్):** జయ శంకర్ భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో ఈ సంవత్సరం మార్చి 2024లో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 10/10 జిపిఏ సాధించిన ఊరుగొండ సాహిత్య, జడ్పిపి సెకండరీ పాఠశాల, పెద్దపూర్, కొత్తూరి అంజన, కెజిబివి, చిట్యాల, గంధం అక్షయ, ముత్యాల అభినయ, మహాత్మా జ్యోతి బా పూలే బిసి రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, గాంధీనగర్‌లకు టాబ్స్ పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముకాముఖీ నిర్వహించి భవిష్యత్‌లో ఏమి కావాలనుకుంటున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచిగా చదువుకుంటే అవకాశాలు అందివస్తాయని తెలిపారు. విద్య మాత్రమే మనిషిని ఉన్నతస్థితికి చేర్చగ లదని మంచిగా చదివి మీ తల్లిదండ్రులకు, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. మారుమూల గ్రామాల నుండి ఉన్నత చదువులకు పట్టణాలకు వెళుతున్నారని సౌకర్యాలు, ఎంకరేజ్మెంట్ చేయడం వల్ల మరింత అంకితభావంతో విద్యాభ్యాసం చేస్తారని ఆయన అన్నారు. ఇంట ర్మీడియట్‌లో సబ్జెక్టు పెరుగుతుందని కృషి, పట్టుదల, అంకిత భావంతో సబ్జెక్టులో మెలకువలు సాధించాలని ఆయన సూచిం చారు. ఆసక్తి అంకితభావం, హార్డ్ వర్క్ మాత్రమే మనిషిని ఉన్నత శిఖరాలకు చేర్చగలవని ఆయన ఆకాంక్షించారు. ఎంచుకున్న చదువులో మంచిగ రాణించాలంటే అందుకు కృషి, పట్టుదలతో పాటు సబ్జెక్టుల్లో పట్టు సాధించాలని అన్నారు. ఐఐటీలలో సీటు సాధించాలని అక్కడ ఉచిత విద్య అందిస్తారని ఎలాంటి ఖర్చులు ఉండవని ఆయన పేర్కొన్నారు. మంచి కంపెనీలు, ప్రభుత్వ శాఖల్లో చక్కటి ఉద్యోగం లభిస్తుందని తద్వారా మంచి వేతనం వస్తుందని తెలిపారు. మంచిగా చదువుకుంటే అవకాశాలు వాటంతటఅవే వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఉన్నత చదువులకు ఆటంకాలు ఏర్పడకుండా ఉండాలంటే విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని ఆయన సూచిం చారు. విద్యార్థులు చదువు అనే జర్నీ చేస్తున్నారని అందులో రాణించాలంటే ఒక తపన ఉండాలని అన్నారు. చాలా పోటీ ఉంటుందని అకుంఠిత దీక్షతో తట్టుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఆయన పేర్కొన్నారు. ఒత్తిడి లేకుండా ఇష్టంగా చదవాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని అన్నారు. మీకు అం దజేస్తున్న ఈ ట్యాబులులు మీ ఉన్నత చదువులకు ఉపయోగప డతాయని సద్వినియో గం చేసుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్తు జీవితంలో జాగ్రత్తగా ఉండాలని, లక్ష్యాన్ని సాధించ టానికి నిర్విరామ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఐఏఎస్, ఐపీఎస్, సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు, శాస్త్ర వేత్తలుగా ప్రజలకు సేవలు అందించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఈఓ రామ్ కుమార్, కిషన్ రావు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు వ్యాయామం

# లక్ష్యాన్ని ఎంచుకోవాలి..

## డాక్టర్ అల్లం రమ



**కేసముద్రం, మే 25 (నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరికి ఆరోగ్య జాగ్రత్తలు చాలా అవసరమని, కేసముద్రం మండల ప్రజలు తప్పకుండా ప్రతిరోజు వ్యాయామం చేయడానికి లక్ష్యాన్ని ఎంచుకోవాలని, ఆరోగ్యవంతులుగా జీవించగలుగుతామని !! డాక్టర్ అల్లం రమ అన్నారు. శనివారం ఉదయం కేసముద్రం మండలంలో వారి హాస్పటల్లోడాక్టర్ అల్లం రమ ఆధ్వర్యంలో బీపీకి సంబంధించిన అవగాహన నిర్వహించడం జరిగింది. డాక్టర్ అల్లం రమ మాట్లాడుతూ ఆరోగ్య జాగ్రత్తల పట్ల నిర్లక్ష్యం చేస్తూ అనారోగ్యానికి గురవుతున్నారని, బిపీలు వంటి జబ్బులకు గురికాకుండా ఉండాలంటే కచ్చితంగా ఫాస్ట్ ఫుడ్, అధిక ఉప్పు, కొలెస్ట్రాల్‌కు సంబంధించిన పదార్థాలను నిరాకరించాలని రమ సూచించారు. ప్రస్తుతం భారతదేశంలో బీపీ వంటి వ్యాధిగ్రస్తులు అధికమై అనేక రోగాలకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారన్నారు. బిపి లాంటి వ్యాధి ఒకసారి సోకితే జీవితాంతం ఉంటుందని కేవలం సాధారణ స్థితిలో ఉండేందుకే తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుందని వారు అన్నారు. ముఖ్యంగా ప్రతిరోజు ఎక్సర్సైజ్, వాకింగ్, స్విమ్మింగ్, చేస్తే ఖచ్చితంగా ఆరోగ్యవంతులుగా ఉండగలుగుతామని డాక్టర్ అల్లం రమ అన్నారు.

# ట్రాక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి శ్రీనివాస్ రాజీనామా



**కాటారం, మే 25 (నినాదం న్యూస్):** కాటారం మండల కేంద్రంలోని గృహ నిర్మాణాలకు ఇసుక కొరత ఉన్నందున ప్రస్తుత పరిస్థితుల దృష్యా ట్రాక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు నాయిని శ్రీనివాస్ తెలిపారు. శనివారం ట్రాక్టర్ అసోషియేషన్‌లో ట్రాక్టర్ ఓనర్లతో సమావేశం ఏర్పాటు నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ విలాసాగర్ మానేరు వాగు, లోకల్ వాగుల నుండి ఇసుక సరఫరా చేయడం ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు ఇసుక సరఫరా చేయలేక పోయాను. ప్రజల ఇబ్బందులే నా సమస్యగా భావించి ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు నాయిని శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం గ్రామములో నెలకొన్న ఇసుక కొరతకు ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

# బ్రాహ్మణ సంఘం చేయూత



**కాటారం, మే 25 (నినాదం న్యూస్):** మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో గోదావరి నది వద్ద చిరువ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఇదే గ్రామానికి చెందిన దూనే లక్ష్మయ్య గతవారం ఊపిరితిత్తులు వ్యాధితో మరణిం చగా వారి కుటుంబానికి నేడు జరిగే 11వ రోజు కర్మ కార్య క్రమానికి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామగుండం రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో రూ. 6వేలు ఆర్థికసహాయంతోపాటు నిత్యవసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో మాడుగుల పవన్ శర్మ నిట్టూరి నాగేష్ పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్న గెలుపు తథ్యం



**కోదాడ టౌన్, మే 25( నినాదం న్యూస్):** ఈ నెల 27న జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ బలబర్చిన అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు గ్రాడ్యుయేట్లు రెండో వరసలో మొదటి ప్రాధాన్యత(1) ఇచ్చి గెలిపించాలని కోరుతూ స్థానిక కేఆర్ ఆర్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భూక్య రవి నాయక్ , కౌన్సిలర్ ధరావత్ కైలాస్వామి నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ బానోత్ గోబ్ర నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాణోతు జీవన్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా రవి నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ నాయకులు బర్మవత్ రాజు నాయక్, .శ్రీను, బాణోతుశివలాల్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మాయమాటలతో మోసగించిన ప్రభుత్వం

- **భాజపా సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ నారపరాజు. రామ్ చందర్ రావు**



**కోదాడ,మే 25 (నినాదం న్యూస్):** మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకుందని భాజపా సీనియర్ నేత మాజీ ఎమ్మెల్సీ నారపరాజు. రామ్ చందర్ రావు అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా బిజెపి పార్టీ అభ్యర్థి గుజ్జుల. ప్రేమేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కోదాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఐదు నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన6 గ్యారంటీల హామీలను నెరవేర్చలేక పోయిందన్నారు. గత 10 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిందన్నారు. రాష్ట్రంలో భాజపా పుంజుకుంటుందని పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని అలాగే దేశవ్యాప్తంగా 400 పైగా స్థానాలు గెలిచి ముచటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నిబద్ధతగల నాయకుడు శాసనమండిలో పోరాడే సత్తా ఉన్న గుజ్జుల. ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ. భాగ్యరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల కోదాడ అసెంబ్లీ ఇన్చార్జ్ విద్యాసాగర్, కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల. నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు. యశ్వంత్, సీనియర్ నాయకురాలు నూనె. సులోచన,కవితా రెడ్డి, ఓరుగంటి. కిట్టు తదితరులు పాల్గొన్నారు..

# లోక్ అదాలత్‌లో పెద్దఎత్తున కేసుల పరిష్కారం చేయాలి

- **రాజి మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలి..**
- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు**




**జయ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే 25 నినాదం న్యూస్):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ ఎనిమిదవ తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌లో పెద్దఎత్తున కేసులను పరిష్కారం చేయడానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారా యణ బాబు పోలీసు అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియో గం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, జిల్లా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డి ఎస్ పీలు సంపత్ రావు, నారాయణ , ఎస్సైలు, సీఐలు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్త వహించాలి

## ఏఈఓ అన్వేష్‌రాజ



**కోదాడ,మే 25 (నినాదం న్యూస్):** గ్రామాలలో వర్షాలు ముందస్తుగా రావడంతో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించి వరికి కావలసిన భూసారాన్ని చేకూర్చడంలో పచ్చి రొట్టెను పొలాలలో వేయుటకు దుక్కులను దున్ని అంతా సిద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా రైతులు మేలు రకమైన విత్తనాలను వాడి అధిక దిగుబడిని సాధించాలని త్రిపురవరం క్లస్టర్ ఏఈఓ అన్వేష్ రాజ రైతులకు సూచించారు. అనంతగిరి. మండల పరిధిలోని వాయిల సింగవరం వసంతాపురం తెల్లబండ తండా గ్రామాలలోని రైతులకు నాసిరకం విత్తనాలు వాడి నష్టపోవద్దని అవగాహన కల్పించారు రైతులు విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదుని పొందాలని సూచించారు. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని ఆ విధంగా కొనుగోలు చేస్తే పంట నష్టం జరిగితే వ్యవసాయ అధికారులను సంప్రదించి ఆ డీలర్ ద్వారా కంపెనీ నుంచి నష్టపరిహారం పొందవచ్చు అని తెలిపారు సరైన ప్యాకింగ్ సీల్ లేబుల్ ధ్రువీకరణ పత్రం ఉన్న విత్తనాల సంచులను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు విత్తనాల సంచులపై విత్తన రకం ల్యాబ్ నెంబర్, గడువు తేదీ, తదితర వివరాలు సరిగా ఉన్నాయో లేవో చూసుకోవాలని రైతులకు వివరించారు. ప్యాకింగ్ లేని సీల్ తీసి ఉన్న విత్తన సంచులు పగిలిన విత్తన ప్యాకెట్లు మూతలు తీసిన డబ్బాల్లోని విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు ఏదైనా సూచన కొరకు వ్యవసాయ అధికారులు సంపాదించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా పట్టం కట్టాలి



**నూతనకల్ మే 25 (నినాదం న్యూస్):** ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు భారీ విజయాన్ని అందిద్దామని మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ శనివారం విలేకరుల సమావేశంలో అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలలో పట్టభద్రులకు చేసింది ఏమీ లేదని విమర్శించారు ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. చట్టసభలో ప్రజగొంతుకను వినిపించేందుకు తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ చేద్దామని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో కమిటీగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పట్టభద్రుల ఓటు అభ్యర్థించాలని కోరారు.

# మర్డర్ కేసులో నిందితుడు అరెస్ట్

- **కన్న కొడుకుని హతమార్చిన కసాయి తండ్రి**
- **ఆరు నెలల క్రితం జరిగిన హత్య కేసును ఛేదించిన పోలీసులు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే 25 (నినాదం న్యూస్):** వ్యాపారం దివాలా తీయడానికి కారణం కన్నకొడుకేనని, చెప్పిన మాట కొడుకు వినడం లేదని కన్న తండ్రి కసాయిగా మారి కొడుకును హతమార్చిన ఘటనను పోలీసులు చేదించి నిందితున్ని అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్, ఎస్సై ఎన్ రవికుమార్‌లు విలేకరుల సమావేశం నిర్వహించి హత్య వివరాలను వెల్లడించారు. రేగొండ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పెరుగు లింగమూర్తి కుమారుడు సాయి గణేష్ గత ఏడాది నవంబర్ నెలలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు అప్పటి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం వివరాలులో అనుమానం రావడంతో విచారణ చేపట్టగా హత్య విషయం వెల్లడైనట్లు సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. విచారణ చేపట్టగా మృతుడి తండ్రి హత్య చేసినట్లు నిర్ధారణ కావడంతో నిందితున్ని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే నారాయణపురం గ్రామానికి చెందిన పెరుగు లింగమూర్తి రేగొండ, పరకాల, టేకుమట్ల మండల కేంద్రాలలో సూపర్ మార్కెట్ వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. లింగమూర్తికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కాగా చిన్న కుమారుడు సాయి గణేష్ (23) చదువులో రాణించకపోవడంతో పరకాల లోని సూపర్ మార్కెట్ అప్పగించాడు. సూపర్ మార్కెట్ వ్యాపారం దివాలా తీయడానికి కారణం కొడుకేనని భావించిన లింగమూర్తి చెప్పిన మాట వినడం లేదని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని పథకం ప్రకారం సాయి గణేష్ ను హతమార్చాడు అని చిట్యాల సిఐ తెలిపారు. ఈ ఘటనలో లింగమూర్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు సిఐ పేర్కొన్నారు.


# నకిలీ విత్తనాలపై అవగాహన: ఏఈఓ మేఘన



**కేసముద్రం మే 25 (నినాదం న్యూస్):** కల్వల గాంధీపురం గ్రామాలలో రైతులకు నకిలీ విత్తనాల గురించి అవగాహన ఏఈఓ మేఘన అధ్యక్షతన రైతులకు మంచి రకాల విత్తనాలు వేసుకోవాలని లైసెన్స్ గల షాపులో విత్తనాలు కొనుక్కోవాలని విత్తనాలు కొనేటప్పుడు బిల్లు,లాట్ నెంబరు రేటు ఉండాలని బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని ఆ బిల్లు పంటకాలం అయిపోయే వరకు దగ్గర ఉంచుకోవాలని సూచించారు గ్రామాలలో కానీ ఎక్కడైనా లూస్ గింజలు తీసుకోవద్దని హెచ్చరించారు. రైతులకు జిలుగు అందుబాటులో ఉన్నదని రైతు బీమా గాని రైతుబంధు గాని వారు ఉన్నచో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో గండి శ్రీనివాస్ చింతలూరి రమేష్ పాల శ్రీనివాస్ దొరికిన రామ్ నర్సయ్య చీకటి సతీష్ ఆకుల సుధాకర్ పూనా మురళి వాసు దేవేందర్ రెడ్డి బొగ్గుల చంద్రం బద్రులాల్ సింగ్ తెలుగు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి**



**కోదాడ,మే 25(నినాదం న్యూస్):** ఈ నెల 27న పట్టభద్రుల ఉప ఎన్ని కలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిపిసిసి డెలిగేట్ చింత కుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని గ్రంథాలయంలో నిరుద్యోగులను కలిసి తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలంటే అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నిరుద్యోగులకు ఉద్యోగల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. వంద రోజుల పాలనలోనే ముప్పై వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత రేవంత్ రెడ్డి కే సాధ్యం అయ్యిందన్నారు. ఉపాధ్యాయ ఖాళీలు భారీగా ఉన్నాయి.వాటి భర్తీ కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. స్కూల్ విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాల సరఫరా ఇప్పటికే పూర్తి అయ్యింది. పట్టభద్రులు ఎవరికి ఓటు వేస్తే న్యాయం జరుగుతుంది అని ఆలోచించాలి. తీన్మార్ మల్లన్న నిరుద్యోగులకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా ఉంటారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, సంజీవ రమేష్, కాంపాటి పుల్లయ్య, కుడుముల లక్ష్మీనారాయణ, రాముడు తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేయండి

- **బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**
- **ఉద్యానవన విభాగ అధికారులతో సమావేశం**



**వరంగల్ జిల్లా ప్రతినిధి మే 25 (నినాదం న్యూస్) :** నగర పరిధిలోని చెరువు గట్ల వెంబడి మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో హార్టికల్చర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని నీటి వనరులను చెరువులు, కుంటలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం చెరువు గట్ల వెంబడి మొక్కలను నాటాలని, ఇందు కోసం తక్కువ సమయంలో ఏపుగా పెరిగే మొక్కలను ఎంపిక చేయాలని ఈక్రమంలో ఔషధ గుణాలు, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఎకో ఫ్రెండ్లీ లక్షణాలు గల మొక్కల ఎంపికకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, మొక్కలను నాటే ముందు శానిటేషన్ విభాగం వారి సహకారంతో ఆయా పరిసరాలను శుభ్రం చేయించి నాటాలని, ఇట్టి మొక్కల సీడ్లింగ్ నర్సరీలో పెంచడానికి ఎంత సమయం పడుతుందని కమీషనర్ హెచ్ఓను అడిగి తెలుసుకున్నారు.బల్దియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీల పురోగతి హార్టికల్చర్ అధికారి కమీషనర్ కు తెలియజేస్తూ నగర వ్యాప్తంగా 7 నర్సరీలను నిర్వహిస్తున్నామని,ఈసంవత్సరం మొత్తం మొక్కల లక్ష్యం 5 లక్షలు కాగా ప్రస్తుతం నర్సరీల్లో గత సం.సిద్ధం చేసిన మొక్కలు 1.80 లక్షలు ప్రస్తుతం 1.50 లక్షలు మొత్తం 3.30 లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయని, హెచ్ఎండిఏ వారి సహకారంతో తెల్లాపూర్ నర్సరీ నుండి 1.50 లక్షల మొక్కలు త్వరలో నగరానికి చేరుకొనున్నా యని ప్రజలకు పంపిణీ చేయడానికి హెూం స్టేడ్ మొక్కలు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. కమీషనర్ మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి తో సమన్వయం చేసుకొని బ్యాంబో మొక్కలు అందజేసేలా వారికి లెటర్ రాయాలని నర్సరీల్లో మొక్కలను పెంచడానికి వీలుగా లక్ష బ్యాగులు తెప్పించుకొని సిద్ధంగా ఉండాలని నగర వ్యాప్తంగా మొక్కలు నాటే నీటి వనరులున్న ప్రాంతాల్లో పర్యటించి మొక్కలు నాటడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి వాటి సమాచారం అందజేయాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్, హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సి, అశ్విని, ప్రవళిక, అనూహ తదితరులు పాల్గొన్నారు.

# 27న స్పెషల్ క్యాజువల్ లీవ్

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**జయ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే 25 (నినాదం న్యూస్):** మే 27వ తేదీన ప్రత్యేక సాధారణ సెలవు స్పెషల్ క్యాజువల్ లీవ్ ను ఎన్నికల సంఘం ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పనిచేస్తున్న బోనఫైడ్ ఓటర్లు సీఎల్ వినియోగించు కోవాలని అన్నారు.ఆ రోజున ఓటును వినియోగించుకునే ప్రైవేటు సంస్థల ఉద్యోగులకు సెలవు అధికారికంగా ఇవ్వనప్పటికీ, విధులకు ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వటం, పని వేళల్లో వెసులు బాటు కల్పించడం వంటి ఏర్పాట్ల ద్వారా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని ఆయన స్పష్టంచేశారు. అన్ని ప్రైవేటు సంస్థల యాజమాన్యాలు సహకరించాలని అన్నారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుందని జిల్లా వ్యాప్తంగా 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలోని పట్టభద్రులు విధిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# రైతులకు నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- విత్తనాలు, ఎరువుల డీలర్ షాపుల్లో రిజిస్టర్లు, బిల్ బుక్కులు పక్కగా నిర్వహించాలి
- లాభసాటి వ్యవసాయం చేసుకునే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్





**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 25 (నినాదం న్యూస్)** నాణ్యత లేని నాసి రకం విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తే నిత్యావసర వస్తువుల చట్టం 1955, వ్యవసాయ సాంకేతిక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ హెచ్చరించారు. శనివారం ఉదయం ఐ.డి. ఒ.సి లోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలు, ఎరువుల డీలర్లు, వ్యవసాయ అధికారులకు వానాకాలం -2024 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. రైతులు కష్టపడి లాభదాయక వ్యవసాయం చేసేందుకు కృషి చేస్తారని, వారికి వ్యవసాయ అధికారులు కావచ్చు, డీలర్లు కావచ్చు సరైన సలహాలు సూచనలు ఇచ్చి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వాడే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు సేంద్రియ ఎరువులు అయిన మొలాసిస్ ఆధారిత ఎరువులు, పచ్చరొట్ట, చెరువు మట్టి వంటి ఎరువులు అధికంగా వాడి భూసారం పెంచే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల పొలాలు పరిశీలించి ఎలాంటి పంట వేయాలి, పాటించాల్సిన పద్ధతులు ఎంటి అనేవి రైతుకు వివరించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు ప్రతి రైతుతో ఒక అనుబంధాన్ని ఏర్పరుచుకొని గత సంవత్సరం సాగు చేసిన పంట, వాటి దిగుబడి, పొలం యొక్క తీరును తెలుసుకొని లాభసాటి పంట దిగుబడి వచ్చే విధంగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సలహాలు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. డీలర్లకు ప్రభుత్వం తరపున ఖచ్చితంగా ప్రోత్సాహం ఉంటుందని, నిబంధనలు పాటించకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. సబ్సిడీ ఎరువులను ఖచ్చితంగా ఈ-పాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మాల్సి ఉంటుందన్నారు. ప్రతి డీలర్ షాప్‌లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్, రైతులకు ఎరువుల సరఫరా రిజిస్టర్‌లు విధిగా నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు ప్రతి డీలర్ షాప్ ను సందర్శించి రిజిస్టర్‌లు పరిశీలించి రోజువారీ నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ దళా రులు రైతుల వద్దకు వచ్చి తక్కువ ధరకు మేలు రకం విత్తనాలు ఇస్తామని ప్రచారం చేస్తుంటారని ఇలాంటి వారిని రైతుకు నమ్మవద్దని సూచించారు. విత్తన ప్యాకెట్‌పై లేబుల్ లేకుండా, ప్యాకింగ్ లేకుండా ఉన్న విత్తనాలను తీసుకోవ ద్దని ఎక్కడైనా ఇలాంటి వారు వస్తే వెంటనే కేసులు బుక్ చేయిం చాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన రిజిస్టర్డ్ డీలర్ల నుండి మాత్రమే విత్తనాలు కొనాలని ప్రతి ప్యాకెట్ పైన లేబుల్ తో పాటు కంపెనీ పేరు, గడువు పూర్తి తేదీలను పరిశీలించాలని సూచించారు. ప్యాకెట్ సరిగ్గా లేకున్నా, లేబుల్ లో తేడా కనిపించిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచా రం ఇవ్వాలని తెలియజేశారు. బీటీ 3 పత్తి విత్తనాలను నిషేధించ డం జరిగిందని, ఎట్టిపరిస్థితుల్లో బీటీ 3 విత్తనాలు వాడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ముఖ్యమైన విషయాల పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ విస్తీర్ణాధికారులను సూచించారు. డీలర్లు రైతులకు విత్తనాలు ఇచ్చేటప్పుడు బిల్లు పైన రైతు పేరు, తండ్రి పేరు, ఫోన్ నెంబర్ తో పాటు విత్తన కంపెనీ పేరు, క్రమ సంఖ్య తదితర పూర్తి వివరాలు నమోదు చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వ్యవసాయ ఎ.డిలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సూక్ష్మ కళాకారునికి బండి సంజయ్ అభినందనలు



**కోదాడ,మే 25(నినాదం న్యూస్):** సుఖ కళ లో రాణించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి కోదాడ పట్టణంలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం కు వచ్చిన బండి సంజయ్ కి సూక్ష్మ కళాకారుడు నరేష్ చారి అంగుళం సుద్ద ముక్కపై తాను ఆవిష్కరించిన 'మోడీ' చిత్రాన్ని బండి సంజయ్ కి అందజేసి అభినందనలు పొందాడు.

## 12 రకాల గుర్తింపుకార్డులతో ఓటుహక్కు వినియోగించుకోవచ్చు

### వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య



**వరంగల్ జిల్లా ప్రతినిధి మే 25 (నినాదం న్యూస్) :** ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపుకార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమీషన్ కల్పించిందని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళ్లు ఆధార్ కార్డు, ఎంజిఎన్ఆర్ఇజిఎ జాబ్‌కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్‌పిఆర్‌కింద ఆర్‌జిఐ జారీచేసిన స్మార్ట్ కార్డు, పాస్‌పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పి ఎస్ యు లు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీచేసిన ఐడికార్డు, ప్రత్యేక వైకల్యం ఐడికార్డు (యుడిఐడి)లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. జిల్లా లో పట్టభద్రుల ఓటర్‌లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు మే, 27న సమయం కేటాయించి తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఆ ప్రకటనలో కోరారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ



**బెల్లంపల్లి మే 25 (నినాదం న్యూస్):** తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని మార్కెట్ ఏరియా అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం 23వ రోజు ఉచితంగా అంబలి పంపిణీ చేశారు. భవన నిర్మాణ కార్మి కులకు,నిరుపేదలకు, రోజు వారి కూలీలకు ప్రయాణికులకు సుమారు 500మందికి పైగా ఉచితంగా అంబలి పంపిణీ చేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శనివారం అంబలి దాత మామిడి దినేష్ కుమార్ కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో ఉదయం 8గంటలకు ఈ అంబలి పంపిణీ కార్యక్రమం చేసిన ట్లు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వేసకాలం దృష్ట్యా ప్రతిరోజు అసోసియేషన్ సభ్యులు అంబలి పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రత్నం రాజం,రంగ రామన్న,కంటెవాడ నాగేష్ కుమార్,గెల్లి జయరాం యాదవ్,గరిగె రాజ్ కుమార్,ముత్తె వెంకట రాజం,కందుల శ్రీనివాస్,కందుల సత్తయ్య,కోయాడ శంకర్ గౌడ్,కీర్తి మల్లేష్,భోగ శ్రీనివాస్,డోలి సుకుమార్,నాగుల లింగయ్య,లక్ష్మయ్య,గైని మల్లేష్,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా బియ్యం ఎఫ్‌సీఐకి చెల్లించని మిల్లర్లు

## తక్షణమే డబ్బులు చెల్లించాలి: కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 25 (నినాదం న్యూస్)** రబీ 2020-21, ఖరీఫ్ 2021-22 కు సంబంధించిన సి.యం.ఆర్ ధాన్యం ఎఫ్.సిఐకి నిర్ణీత గడువులోగా ఇవ్వని మిల్లర్లు వెంటనే ప్రభుత్వానికి డబ్బులు కట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో ధాన్యం సేకరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2020-21, ఖరీఫ్ 2021-22 కు సంబంధించిన సి.యం.ఆర్ ధాన్యం ఎఫ్.సి. ఐ. కు సకాలంలో ఇవ్వనందున తీసుకున్న ధాన్యం కు సంబంధించి ప్రభుత్వానికి డబ్బులు జమ చేయాలని లేని పక్షంలో రెవెన్యూ రికవరి యాక్టు ద్వారా ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని కరాఖండిగా తేల్చి చెప్పారు. 2022-23, 2023-24 కు సంబంధించి మిల్లర్ల నుండి ఇవ్వాల్సిన ధాన్యం యుద్ధ ప్రాతపదికన ఎఫ్.సి. ఐ కి అందించాలని సూచించారు. ప్రభుత్వం నుండి వరి ఇచ్చినందున మిల్లు ఆడించి బియ్యం ఇవ్వాల్సిన బాధ్యత మిల్లర్ల పై ఉందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్, డి.యం. సివిల్ సప్లై ప్రవీణ్, మిల్లర్లు, సివిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మేధావులు ఆలోచించి ఓటెయ్యాలి..



**కోదాడ టౌన్, మే 25( నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారం దక్కించుకుందని భాజపా సీనియర్ నేత మాజీ ఎమ్మెల్సీ రామ్‌చందర్ రావు అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా బిజెపి పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కోదాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చలేక పోయిందన్నారు. గత 10 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిందన్నారు. రాష్ట్రంలో భాజపా పుంజుకుంటుందని పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని అలాగే దేశవ్యాప్తంగా 400 పైగా స్థానాలు గెలిచి ముచ్చటగా మూడో సారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నిబద్ధతగల నాయకుడు శాసనమండలిలో పోరాడే సత్తా ఉన్న గుజ్జుల. ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల కోదాడ అసెంబ్లీ ఇన్చార్జ్ విద్యాసాగర్, కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, సీనియర్ నాయ కురాలు నూనెసులోచన బండారు కవితా రెడ్డి, ఓరుగంటి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## 10లోగా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పూర్తిచేయాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే 25 నినాదం న్యూస్** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జూన్ 10వ తేదీ వరకు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం రేగొండ మండలంలోని బాగిర్తిపేట, గూడెప్పల్లి, మడత పల్లి, రంగయ్యపల్లి గ్రామాలలోను అలాగే ఘోరి కొత్తపల్లి మండలంలోని రూపిరెడ్డి పల్లి, చిన్న కోడెపాక గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకునేందుకు అనువుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు మరమ్మతు పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఒక్క పని పెండింగ్ లేకుండా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రేగొండ మండలంలో 26 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకి కోటి 17 లక్షలతో పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్ ప్లాట్ ఫామ్ వంటి మౌలిక వసతులుతో పాటు చిన్న, చిన్న మరమ్మత్తు పనులు సైతం పూర్తి చేయాలని అన్నారు. బాగిర్థి పేట జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మరమ్మత్తులకు 4 లక్షల 20 వేలు, గూడెప్పల్లి ప్రాథమిక పాఠశాలకు 8 లక్షల 50 వేలు, మడత పల్లి జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాలకు 3లక్షల95వేలు, రంగయ్యపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు రూ.6 లక్షల 55 వేలు మంజూరు చేసినట్లు తెలిపారు. భాగిర్తి పేట గ్రామంలో సైనేజి మోరిలు పగిలి పోవడం వల్ల రవాణాకు ఇబ్బం ది కలుగుతుందని నూతన మోరిలు నిర్మించాలని గ్రామస్థులు చేసిన విజ్ఞప్తి మేరకు పరిశీలించిన కలెక్టర్ మోరిలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందచేయాలని. ఎంపిడిఓ కు సూచించారు. అలాగే ఘోరి కొత్తపల్లి మండలంలోని రూపిరెడ్డి పల్లి ప్రైమరీ పాఠశాలకు 3.95 లక్షలు, చిన్న కోడేపాక ప్రైమరీ పాఠశాలకు 3.70.లక్షలు, ప్రాథమికోన్నత పాఠశాలకు 10.70 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. పాఠశాలల్లో మైదానాలను ఉపాధి హామీ పథకం నిధులతో చదును చేపట్టాలని అన్నారు. రానున్న హరితహారంలో పండ్ల మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. చిన్న కోడేపాక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడి భవనం మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలుస్తుం దని, నీరు నిల్వ కుండా మేరువు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో మైదానం చాలా పెద్దగా ఉందని మోడల్ పాఠశాలగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. మరమ్మతులు పూర్తి కాగానే వైట్ వాష్ వేయించాలన్నారు. సమస్యలు అలాగే కొనసాగితే తదుపరి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బిల్లుల చెల్లింపులు జరిగిన ప్రతి పైసా లెక్కలు పక్కాగా ఉండాలని చెల్లిం పు వివరాలను రిజిస్టర్ లో నమోదులు చేయాలన్నారు. ఇంకను చేపట్టాల్సిన పనులుంటే ప్రతిపాదనలు పంపాలని పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు. మన ఊరు.మన బడిలో చేపట్టిన పనుల్లో ఎక్కడైనా పనులు పెండింగ్ ఉంటే రానున్న మూడు రోజుల్లో ప్రతిపాదనలు అందచేసి అనుమతి తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, ఎంపీఓ రామ్ ప్రసాదరావు, టిజిఈడబ్ల్యూఐడిసి ఏఈ రాజు, వి ఓ లు సుజాత, లావణ్య, సుమలత, శోభ, స్వప్న, రమాదేవి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి : కలెక్టర్



**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 25 (నినాదం న్యూస్)** ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ స్థానిక ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కారం పురోగతిని ఆన్లైన్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దార్లు, ఆర్డీవో లాగిన్‌కు వచ్చిన ధరణి దరఖాస్తులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఎప్పటికప్పుడు కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని సూచించారు. ఆర్డీవో పద్మావతి, కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఆర్కేఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు



**తొర్రూరు మే 25 (నినాదం న్యూస్):** అందరి అభిమాన నేత రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డికి పుట్టినరోజు వేడుకలను ఆర్ కె ఆర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి పుట్టినరోజులను పురస్కరించుకొని ఉపాధి హామీ కూలీలకు శీతల పానీయాలు, పండ్లు, తొర్రూరు పట్టణ కేంద్రంలోని గోశాలక గోవుల కోసం రెండు బస్తాల తౌడు అందజేత... అమ్మ ఒడి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బిర్యానీ పొట్లాలు పండ్లు అందజేసి మండలంలోని మడిపల్లి గ్రామంలో కేక్ కట్ చేసి జనహృదయనేత రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగం మాట్లాడుతూ తొర్రూరు కౌన్సిలర్ తూర్పాటి సంగీత రవి తన అభిమాన నాయకుడు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గోశాలలో గోవుల కోసం రెండు బస్తాల తౌడు ను అందజేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గత 40 సంవత్సరాలుగా మడిపల్లి గ్రామం తో పాటు తొర్రూరు మండల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన చేస్తున్న కిషోర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలలో మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వేల్పుల అంజలి ఐలయ్య, నాయకులు రావుల అనిల్ రెడ్డి, లోకుంట్ల రాములు, కే నరసింహారెడ్డి, కే పాపిరెడ్డి, గడీల పుల్లయ్య, ఎన్ సంపత్, బాలినే అశోక్, ఎం సంపత్, పందుల యాకన్న, శ్రీకాంత్, సిహెచ్ శ్రీను తదితరులు ఉన్నారు.

## పోలింగ్‌కు సర్వం సిద్ధం చేయాలి

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, దాసరి హరి చందన



**నల్గొండ బ్యూరో, మే 25(నినాదం న్యూస్):** వరంగల్- ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందంన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న 12 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన మెటీరియల్ సరఫరా, బ్యాలెట్ బాక్సుల సీలింగ్ ,వాటిని తిరిగి రిసెప్షన్ కేంద్రాల తేవడంలో పాటించాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు. బ్యాలెట్ బాక్సులు సీల్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే స్టిక్కర్లు, ఏజెంట్ల సంతకాలు వంటి అన్నింటిపై వివరంగా తెలియజేశారు ప్రతీ పోలింగ్ కేంద్రానికి 50 మంది ఓటర్లకు ఒక వైలెట్ కలర్ స్కెచ్ పెన్ ఇవ్వడం జరుగుతుందని, దాని ద్వారానే ఓటరు ఓటు వేసేలా చూడాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లను క్లోజ్ కంటైనర్ లో మాత్రమే నల్గొండకు పంపించాలని కోరారు. ప్రిసైడింగ్ అధికారి డైరీ, ఫారం- 16 లను పరిశీలించేందుకు అన్ని జిల్లాలలో సరిపోయినన్ని బృందాలను ఏర్పాటు చేయాలని ,పిఓ డైరీ పూర్తిగా కరెక్టుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రిసెప్షన్ సెంటర్లో అప్పగించాల్సిన డాక్యుమెంట్లు అన్ని పూర్తిగా అందించేలా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బందికి వసతులు, వారి సంక్షేమంపై దృష్టి సారించాలని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సమయానికి 48 గంటల ముందు ప్రచారం చేయకూడదనే విషయాన్ని, అలాగే 144 సెక్షన్ విధింపు, పోలింగ్ రోజు, పోలింగ్ కు ముందు రోజు ప్రింట్ మీడియాలో జారీ చేసే రాజకీయ ప్రకటనలకు ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందిగా రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు తెలియజేయాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు తీసుకువచ్చే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పోలింగ్ ముగిసిన తర్వాత అర్ధరాత్రి సమయానికి నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చేలా చూడాలని, ఎట్టి పరిస్థితులలో మరుసటి రోజు ఉదయం 5 గంటలకు వాటిని స్ట్రాంగ్ రూమ్ లో సీల్ చేసే విధంగా సహకరించాలని కోరారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియజేసేందుకు టీములను ఏర్పాటు చేయాలని ,ముఖ్యంగా మహిళ ,పురుష ఓటర్ల శాతాన్ని వేరువేరుగా పంపించాలని, పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతించకూడదని, అంతేకాక వాటర్ బాటిల్లు, ఇంక్ పెన్నులు లాంటివి తీసుకురాకుండా పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత...



**కోదాడ,మే 25(నినాదం న్యూస్):** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. శనివారం ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శాంతినగర్ గ్రామ శివారులో గల పాలేరు వాగులో నెలకొండపల్లి మండలం రాజారాంపేట గ్రామానికి చెందిన బండ్ల చరణ్ కుమార్ తన ట్రాక్టర్ తో అక్రమంగా దొంగతనంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా పట్టుబడి చేసి కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

# కాంగ్రెస్ నేతలపై పడిన వేటు..

- కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన నాయకులకు బహిష్కరణ
- తుమ్మేటి సమ్మిరెడ్డికి షోకాజ్ నోటీస్.?
- పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన సహించేది లేదు
- ప్రకటన విడుదల చేసిన డిసిసి కార్యాలయం



**జమ్మికుంట, మే 25 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఒళ్ళాల శ్రీనివాస్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, ఎండి సలీం పాషా, వాసాల రామస్వామిలను పార్టీ నుండి బహిష్కరించడంతోపాటు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తుమ్మటి సమ్మిరెడ్డికి షోకాజ్ నోటీస్ అందజేయడం జరుగుతుందని డిసిసి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. శనివారం జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ పై మీడియా సమావేశం ఏర్పాటు చేసి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వారిని పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు డిసిసి తెలిపింది. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు పై ఉద్దేశపూర్వకంగా చేసిన విమర్శలు, కక్షపూరితంగా చేసిన అసందర్భ ఆరోపణలపై స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు అంతర్గతంగా చర్చించుకోవలసిన పార్టీ విషయాలను బహిరంగంగా పత్రికా విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగేలా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఒళ్ళాల శ్రీనివాస్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, ఎండి సలీం పాషా, వాసాల రామస్వామిపై ఈచర్యలు తీసుకుంటున్నట్లు అలాగే వీరిలో కొంతమంది పలుమార్లు కాంగ్రెస్ పార్టీ నుండి ఇతర పార్టీలోకి వలస వెళ్లడం తిరిగి రావడం బిజెపి, బి.ఆర్.ఎస్ పార్టీలకు మరియు ఆ పార్టీలకు చెందిన వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వంపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేయడాన్ని జిల్లా కాంగ్రెస్ తీవ్రంగా పరిగణించింది. నియోజకవర్గంలో ఇటీవల జరిగిన రెండు ఎన్నికల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకుల నాయకత్వంలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం ఉంచి ఓటు వేసినప్పటికీ ఇదంతా తమ ద్వారానే జరిగిందని కేవలం తాము కష్టపడడం వల్లనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వచ్చాయి తప్ప కాంగ్రెస్ పార్టీ కానీ పార్టీ అగ్ర నాయకుల ప్రభావం ఏమీ లేదని గత నాలుగైదు మాసాల కింద కాంగ్రెస్ పార్టీలో చేరిన పార్టీ సిద్ధాంతాలు తెలియని వ్యక్తులు నియోజకవర్గానికి సంబంధంలేని నాయకుల ప్రమేయంతో పత్రిక విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అయోమయం కలిగే విధంగా ప్రవర్తించడాన్ని, కార్యక్రమాలు చేపట్టడాన్ని, వ్యవహరించడాన్ని జిల్లా కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వీరిపై పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి చెన్నారెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లడంతోపాటు వారి ఆదేశానుసారం ఈ విధమైన చర్యలకు ఇక ముందు ఎవరూ సాహసించకుండా చేపట్టే కార్యాచరణలో భాగంగా పైన తెలుపబడిన నాయకులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు పత్రిక ముఖంగా వారు తెలిపారు. ఈ క్షణం నుండి వీరికి కాంగ్రెస్ పార్టీ తో గాని, కాంగ్రెస్ పార్టీకి వీరితో గాని ఎలాంటి సంబంధాలు లేవనే విషయాన్ని స్థానిక నాయకులు, మీడియా మిత్రులు గుర్తించాలని పత్రిక ప్రకటన విడుదల చేశారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకుడుందని తనకు తానే ప్రచారం చేసుకుంటున్న జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి వ్యవహరించిన తీరును పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు వారిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు వారికి కాంగ్రెస్ పార్టీ పక్షాన షోకాజ్ నోటీసు అందజేస్తూ వారికి ఈ నోటీసు అందిన నాటి నుండి వారంరోజుల లోపల వారిపై ఎందుకు చర్యలు తీసుకో కూడదో వివరణ ఇవ్వాలని వారికి తెలిపినట్లు డిసిసి తెలిపింది.

## ఘనంగా పాపయ్యపల్లెలో

# హనుమాన్ శోభాయాత్ర

### రామనామ స్మరణతో మారు మ్రోగిన పల్లె.



**జమ్మికుంట, మే 25 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం పాపయ్య పల్లి గ్రామంలో హను మాన్ శోభా యాత్రను ఆంజ నేయ స్వామి భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం గ్రామంలో ఆంజనేయ స్వామి మాల ధరించిన వారు శోభ యాత్రను ఘనంగా నిర్వహించారు. జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ భక్తి శ్రద్ధలతో ఆ స్వామి వారిని స్మరించుకుంటూ గ్రామంలో శోభ యాత్రను నిర్వహించారు. శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ భక్తి పారవశ్యంతో కీర్తనలు పాడుకుంటూ గ్రామంలోని పుర వీధుల గుండా శోభ యాత్రను నిర్వహించగా గ్రామంలోని మహిళలు భక్తులు స్వాములకు మంగళహార తులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గుండెకారి మధు శంకర్ శ్రీనివాస్ హరీష్ శివ వీరేశం సురేష్ నరేష్ తో పాటు పలువురు హనుమాన్ స్వాములు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

- చల్లూరులో ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఎస్ఐ తోట తిరుపతి



**జమ్మికుంట, మే 25 (నినాదం న్యూస్) :** రైతులకు నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వీణవంక ఎస్సై తోట తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మండలంలోని చల్లూరు గ్రామంలో గల ఆగ్రోస్ ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్ షాపును మండల వ్యవసాయ అధికారితో కలిసి ఆయన తనిఖీలు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటను పండించే రైతుకు నకిలీ విత్తనాలను అమ్మితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రైతులు కూడా తమకు కావలసిన నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని విత్తనాలను తీసుకోవాలని సూచించారు. తక్కువ ధరకు వస్తున్నాయని ఆశపడి నకిలీ విత్తనాలను చూసుకుంటే భారీగా నష్టపోతారని ఎట్టి పరిస్థితుల్లోనూ బిల్లు లేకుండా విత్తనాలు కొనుగోలు చేయొద్దని రైతులకు సూచించారు.

## తీన్మార్ మల్లన్నను విమర్శిస్తే సహించేది లేదు

- ప్రజలు బుద్ధి చెప్పి గద్దె దింపిన టిఆర్ఎస్‌లో మార్పు లేదు.
- రాజకీయాల్లోకి రావాలి అంటే ప్రైవేట్ పాఠశాలలో చదవాలా.?
- కేటీఆర్‌పై విరుచుకుపడ్డ తీన్మార్ మల్లన్న టీమ్ మాజీ కో కన్వీనర్



**జమ్మికుంట, మే 25 (నినాదం న్యూస్)**
మొన్న డిసెంబర్ లో జరిగిన సాధారణ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి కేటీఆర్ కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినప్పటికీ ఇంకా అహం తగ్గలేదని, వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల స్థానానికి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సామాన్యుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి అసామాన్యుడిగా ఎదిగిన తీన్మార్ మల్లన్నను చూసి ఓర్వలేక " మీకు బిట్స్ పిలానీ కావాలా.. పల్లి బఠాణి కావాలా..! అంటూ మల్లన్నను ఉద్దేశించి హేళన చేస్తూ మాట్లాడిన కేటీఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకుంటే మంచిదని తీన్మార్ మల్లన్న టీం హుజురాబాద్ నియోజకవర్గం మాజీ కో కన్వీనర్ మహమ్మద్ అంకుస్ హెచ్చరించారు. శనివారం జమ్మికుంటలో విలేకరులతో మాట్లాడుతూ అంటే సామాన్యుడు రాజకీయాలు చేయొద్దా..? మీ దృష్టిలో గవర్నమెంట్ పాఠశాలలు కళాశాలలో చదువుకున్న వారు పల్లి బఠానీలు అమ్ముకోవడానికి పనికొస్తారని మీ ఉద్దేశమా...? ప్రభుత్వ సంస్థలలో చదువుకున్నవారు పల్లి బఠానీలు అమ్ముకోవాలి, బిట్స్ పిలానీలో చదివినవారు రాజకీయాలు చేయాల అంతేనా, ఇది మీ దొర అహంకారానికి ప్రతిరూపంగా చెప్పొచ్చు. 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి గద్ద దింపినప్పటికీ మీ బలుపు మాత్రం అనగడం లేదు అనే విషయాన్ని మీ మాటల ద్వారా అగుపిస్తుంది. ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రజలను గౌరవించడం నేర్చుకుంటే భవిష్యత్తులో మీ పార్టీ కనీసం ప్రతిపక్ష స్థానంలోనైనా ఉంటుంది లేనట్లయితే ఇవే బలుపు మాటలు కొనసాగినట్లయితే కాలగర్భంలో కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.
ప్రజలారా విజ్ఞానవం తులైన పట్టభద్రులారా టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన దోపిడి 10 సంవత్సరాల్లో తెలంగాణను సర్వనాశనం చేసి ఇవాళ సుద్ద పూస ముచ్చట్లు చెబుతూ తెలంగాణ నష్టపోవడానికి కాంగ్రెస్ పార్టీ కారణమైనట్టుగా ప్రజలను మభ్యపెడుతూ ఇంకా ఏముఖం పెట్టుకొని ప్రజల్లో తిరుగుతున్నారో కేటీఆర్ ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిదని,వేయి ఎలుకలు తిన్న పిల్లి పుణ్యక్షేత్రాలు తిరిగినట్టు వేల ఎకరాలు, లక్షల కోట్ల ధనాన్ని దోచుకుని ఫామ్ హౌస్ లు కట్టుకొని,తెలంగాణను సర్వనాశనం చేసి నిరుద్యోగు లను రోడ్డున పడేసి ఇవ్వాలా ఏమీ తెలియనట్టు పత్తిత్తు ముచ్చట్లు చెప్పుకుంటూ తిరుగుతున్నాడని, పట్టభద్రులారా టి ఆర్ ఎస్ నాయకులను నమ్మి మోసపోకండి ప్రజా గొంతుకయిన తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని వేడుకుంటున్నాము.

## ముస్లింలకు ఓబిసి సర్టిఫికెట్ల రద్దు

# మమతా బెనర్జీ ప్రభుత్వానికి చెంపపెట్టు

- కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన బిజెపి ఓబీసీ నేతలు
- జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు



**కరీంనగర్, మే 25(నినాదం న్యూస్):** పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం కులాలకు జారీచేసిన ఓబీసీల ధ్రువీకరణ పత్రాలను కోర్టు రద్దు చేయడం హర్షనీయమని, మమత బెనర్జీ ప్రభుత్వానికి కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని భారతీయ జనతా పార్టీ ఓబీసీ నేతలు అన్నారు. పశ్చిమబెంగాల్లో ముస్లింలకు జారీచేసిన ఓబిసి సర్టిఫికెట్లను కలకత్తా కోర్టు రద్దు చేసి తీర్పును వెలువరించిన నేపథ్యంలో శనివారం బిజెపి ఓబీసీ మోర్చా నాయకుల ఆధ్వర్యంలో కరీంనగర్ లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ నేతలు మాట్లాడుతూ, 2010 సంవత్సరం లో పశ్చిమ బెంగాల్ లోని మమతా బెనర్జీ ప్రభుత్వం ముస్లింలకు ఓబీసీ సర్టిఫికెట్లు జారీ చేసిందని, దీంతో లక్షలాదిమంది ఓబీసీలకు తమకు అందాల్సిన ప్రయోజనాలు కోల్పోవాల్సి వస్తుందని, నిజమైన ఓబీసీలు కలకత్తా హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఈ విషయంపై అనేక రోజులపాటు ప్రత్యేకంగా విచారణ చేపట్టిన కలకత్తా హైకోర్టు 2010 నుండి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం జారీ చేసిన ఓబిసి సర్టిఫికెట్లన్నీ క్యాన్సల్ చేసిందన్నారు. 2010 నుండి ముస్లింలకు జారీ చేసిన ఓబీసీ సర్టిఫికెట్లను మొత్తాన్ని రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు సంచల తీర్పు ఇచ్చిందని, ఇది మమతా బెనర్జీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదన్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం ఓబీసీలపై ఉక్కు పాదం మోపుతూ, అనేక రకాల ఇబ్బందులకు గురిచేసిందని , పైగా ముస్లింలకు ఓబిసి ధ్రువపత్రాలు అందించి అసలైన ఓబీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. నేడు కోల్ కత్తా హైకోర్టు తీర్పుతో ఓబీసీలకు సరైన న్యాయం జరిగిందని, దేశంలో మమతా మెనర్జీ లా వ్యవహరించే ప్రభుత్వాలకు ఇది గుణపాఠం లాంటిదన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి భోగ విజయభాస్కర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు, జెల్లోజి చిట్టిబాబు, ఏన్నం ప్రకాష్,అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, గుంజేటి శివకుమార్ పుప్పాల రఘు, ఎడమ సత్యనారాయణ, గర్దాస్ సతీష్ సుధాకర్ పటేల్ ,వేణుగోపాల చారి,వోడ్నాల కోటేశ్వర్ పొన్నల రాము,బత్తిని మహేష్ గౌడ్, పసుల అభిలాష్ , రవీందర్ ,పర్వతం మల్లేశం ,సంపత్ ,ప్రవీణ్ ఓబీసీ మోర్చా జిల్లా మండల జోన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఓబిసి కమిటీ సభ్యులు , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



**కరీంనగర్, మే 25(నినాదం న్యూస్):** కరీంనగర్ జ్యోతినగర్ శ్రీ మహాలక్ష్మి గోదా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ 4వ బ్రహ్మ త్సవాల కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో నగరమేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్ గందెం మాధవి మహేష్ ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు గోపాల్ రావు,భూపతి, మురళి,వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం సాధించే వరకు విశ్రమించొద్దు..

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మే 25(నినాదం న్యూస్):** వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి పంపిణీ లో విద్యార్థులు లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించొద్దని, అహర్నిశలు శ్రమించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపు నిచ్చారు. ఎంత కష్టం వచ్చినా వెనుకడుగు మాత్రం వేయవద్దని, ముందుకే సాగాలని సూచించారు. శనివారం సాయంత్రం కరీంనగర్ బొమ్మకల్ బైపాస్‌రోడ్‌లోనివీ కన్వెన్షన్ హాల్ లో వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంప వజ్రమ్మ 3వ విద్యా పురస్కార్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సరస్వతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 10 జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒక్కొక్కరికీ మూడు వేల నగదు, గోల్డ్ మెడల్‌ను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం చేయడం అభినందనీ యమని పేర్కొన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ ప్రోత్సహించాలని, తద్వారా వారు మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించారని చెప్పారు. కరీంనగర్ జిల్లాలో 88 ప్రైవేటు పాఠశాలల్లో 100% ఫలితాలు వస్తే, 84 ప్రభుత్వ పాఠశాలల్లో 100% ఫలితాలు సాధించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. వారు తలుచుకుంటే ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కంటే ముందుంటారని పేర్కొన్నారు. పదోతరగతిలో మార్కులు ఎక్కువగా వచ్చాయని ఇంటర్లో చదవకుండా ఉండొద్దని సూచించారు. చదువుల్లో ఫస్ట్ ఉండా లని, గమ్యస్థానం చేరుకునే వరకు కష్టపడుతూనే ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సివిల్స్ ర్యాంకర్లు నందాల సాయికిరణ్, కొలనుపాక సహన, వెంకట్ ఫౌండేషన్ చైర్మన్ గంప వెంకట్, వైస్ ప్రెసిడెంట్ జయ రాములు, సెక్రటరీ సతీష్ కుమార్, నాగరాజు, వెంకట్ ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే రాష్ట్ర మహాసభలను

# విజయవంతం చేయాలి...

### రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్



**కరీంనగర్, మే 25(నినాదం న్యూస్):** జూన్ నెలలో 19,20న ఖమ్మంలో నిర్వహించే టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్ పిలుపునిచ్చారు. చిగురుమామిడి టియుడబ్ల్యూజే ఐజేయు మండల అడహాక్ నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నగునూరు శేఖర్ ను జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర అధ్యక్షుని శాలువాతో ఘనంగా కమిటీ సభ్యులు సత్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్ కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి స్వీట్లు అందజేశారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే ఐజేయు దేశంలోనే అతిపెద్ద పాత్రికేయ సంఘమన్నారు. జర్నలిస్టుల అక్రిడియేషన్లు, హెల్త్ కార్డులు, నివేషణ స్థలాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. త్వరలోనే రాష్ట్ర నూతన కమిటీ అనంతరం జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. చిగురుమామిడి మండలానికి జిల్లా స్థాయిలో సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. యూనియన్ తోపాటు వృత్తి పట్ల అంకితభావంతో ముందుకు వెళ్లాలన్నారు. టియుడబ్ల్యూజే ఐజేయు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి స్ఫూర్తిదాయకంగా నిలవాలని సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జేరిపోతుల వెంకటస్వామి,మార్త ప్రకాష్,ఎండీ రఫీ,ఆడహాక్ మండల కమిటీ కన్వీనర్ పత్తెం రమేష్ పటేల్,సభ్యులు బోల్లమల్ల రాజమౌళి, శేషం నరసింహ చార్యులు,జేరిపోతుల సదానందం,పత్తెం శ్రీనివాస్, ముడికే కనకయ్య,ఎనగందుల అశోక్,బుల్లి రంజిత్, బందారి అజయ్,గడ్డం అనిల్ కుమార్ తో పాటు పాత్రికేయ సభ్యులు ఉన్నారు.


## కొండగట్టు అంజన్నకు నేతన్నల పట్టు వస్త్రాలు

### కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్యాల, మే 25(నినాదం న్యూస్ )** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారికి హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నేతన్నలు పట్టు వస్త్రాలు నేసి ఇవ్వడం గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది. అయితే శనివారం కొండగట్టులోని హరిత హోటల్ లో నూతన పట్టు వస్త్రాలు నేసే కార్యక్రమాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. హైదరాబాద్ నగరంలోని సికింద్రాబాద్ గణపతి దేవాలయం చైర్మన్ పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ జయరాజ్ ఆధ్వర్యంలోని నేతన్నలు ఆంజనేయ స్వామి వారికి పట్టు వస్త్రాలు నేసి హనుమాన్ జయంతి రోజున అందించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

## స్నేహితుడి కుటుంబానికి సాయం



**జమ్మికుంట, మే 25 (నినాదం న్యూస్) :** ఇటీవల జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ కు చెందిన సీర్ల దేవేందర్ గుండెపోటుతో చనిపోగా అతని కుటుంబానికి తన పదవ తరగతి మిత్రులు శనివారం రూ.33500లను చిన్న పిల్లలకు సంరక్షణగా వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవేందర్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని మాతోపాటు కలిసి చదువుకొని ఈరోజు అర్ధాంతరంగా మమ్మల్ని విడిచి వెళ్లిపోవడం బాధగా ఉందని దేవేందర్ ఆత్మ ఎక్కడ ఉన్నా ప్రశాంతంగా ఉండాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గోపు.తిరుపతి, మొలుగూరి. సదయ్య ,పొన్నగంటి సంపత్,సమ్మెట. రమేష్, ఎగ్గేటికుమారస్వామి, ఆళ్ళ.మాధవరెడ్డి సంధ.మహేందర్, మచ్చగిరి.సుదర్శన్, వడిజ.సాగర్బిసాడి.రాజు కడెం సంపత్రహీమ్ ,పెండెం.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో క్రికెట్ ఆడిన పోలీస్ అధికారులు



**జమ్మికుంట, మే 25 (నినాదం న్యూస్)**
జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు క్రికెట్ ఆడారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 28, 29, 30న కరీంనగర్‌లో జరిగే పోలీస్ స్పోర్ట్స్ మీట్ కొరకు హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్సైలు అదేవిధంగా పోలీస్ సిబ్బంది క్రికెట్ ఆటను ప్రాక్టీస్ చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై పోలీస్ అధికారులను సంప్రదించగా మూడు రోజులపాటు కరీంనగర్ లో జరిగే పోలీస్ స్పోర్ట్స్ మీట్ కు ఇక్కడ క్రికెట్ ప్రాక్టీస్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి రూరల్ సీఐ కే కిషోర్ హుజురాబాద్ పట్టణ సిఐ బొల్లం రమేష్ రూరల్ సీఐ కృష్ణ గౌడ్‌తోపాటు కేశవపట్నం వీణవంక ఇల్లంతకుంట ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అవని

## బంగాళ దుంపలను తింటే శరీరంలో జరిగేది ఇదే..



కూరగాయల్లో చాలా మంది ఇష్టంగా తినే వాటిల్లో బంగాళ దుంప కూడా ఒకటి. బంగాళ దుంపలతో ఎలాంటి వంటలు అయినా తయారు చేసుకోవచ్చు. కూరలు, ఫ్రైలు ఏం తయారు చేసినా చాలా రుచిగా ఉంటాయి.ప్రపంచ వ్యాప్తంగా అందరూ ఎక్కువగా ఉపయోగించే వాటిల్లో బంగాళ దుంప ముందుగా ఉంటుంది. ఏ కాలంలో అయినా అతిగా ఇష్టపడి తినే వాటిల్లో ఆలూ కూడా ఉంటుంది.బంగాళ దుంపల్లో అనేక రకాలైన పోషకాలు ఉంటాయి. పొటాషియం, విటమిన్ సి, డైటరీ, ఫైబర్‌లు పుష్కలంగా లభ్యమవుతాయి. ఆలూ తినడం వల్ల గుండె జబ్బులు, అకార మరణం వచ్చే ఛాన్సులు చాలా తక్కువగా ఉంటాయని ఇటీవల జరిగిన పరిశోధనల్లో తేలింది.ఈ దుంపలో అధిక మొత్తంలో ఫైబర్ కంటెంట్ అనేది చాలా మెండుగా లభిస్తుంది. దీంతో శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గడం వల్ల గుండె జబ్బులు వచ్చే రిస్క్ చాలా వరకు తగ్గుతుంది. అదే విధంగా గుండె సంబంధిత సమస్యలతో బాధ పడేవారు రెగ్యులర్‌గా ఆలు గడ్డ తినడం వల్ల హార్ట్ సమస్యలు చాలా వరకు తగ్గుతాయి.ఈ దుంపలో ఫైబర్‌తో పాటు కార్బోహైడ్రేట్లు, విటమిన్లు కూడా లభిస్తాయి. అవి శరీరానికి తక్షణ శక్తి ఇవ్వడంతో తోడ్పడతాయి. అదే విధంగా ఆలు గడ్డలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థ కూడా చక్కగా ని చేస్తుంది. దీంతో మల బద్ధకం, అజీర్తి కూడా తగ్గుతుంది.అంతే కాకుండా బంగాళ దుంపలు తినడం వల్ల చర్మం సమస్యలు కూడా రాకుండా ఉంటాయి. చర్మ సంరక్షణలోనూ బంగాళ దుంప చాలా సహాయ పడుతుంది. బంగాళ దుంపను రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల చర్మం నిగనిగలాడుతూ మెరుగుస్తుంది. ఆలు గడ్డ చర్మానికి నేచురల్ ట్యాక్సిన్‌లా పని చేస్తుంది.



# బక్రీద్‌కు ముందు పాక్‌లో కాంగో వైరస్ వెలుగులోకి



ప్రపంచ వ్యాప్తంగా బక్రీదు జరుపుకోవడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే బక్రీద్‌కు ముందే ప్రమాదకరమైన వైరస్ కారణంగా పాకిస్థాన్ ప్రమాదంలో పడింది.దీని పేరు క్రిమియన్-కాంగో హెమరేజిక్ ఫీవర్. దీనిని కాంగో వైరస్ అని కూడా అంటారు. దేశంలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ కూడా వైరస్ నుంచి రక్షణకు సంబంధించి పౌరులకు కొన్ని సలహాలు సూచనలను జారీ చేసింది. కాంగో ఫీవర్ అంటే ఏమిటి? ప్రతి సంవత్సరం పాకిస్తాన్‌కు ఇది ఎందుకు తలనొప్పిగా మారుతుందో తెలుసుకుందాం. అనేది నైరోవైరస్ (సాలెపురుగులకు సంబంధించినది) వల్ల కలిగే వైరల్ జ్వరం. గతేడాది కూడా పాకిస్థాన్‌లో కాంగో వైరస్ వ్యాప్తి చెందింది. పాకిస్తాన్‌లో 2023లో 101 కేసులు నమోదయ్యాయి. నాలుగింట ఒక వంతు మంది మరణించారు. ప్రస్తుతం ఈ వ్యాధికి చికిత్స లేదా వ్యాక్సిన్ లేదు.

**కాంగో జ్వరం అంటే ఏమిటి, వైరస్ ఎలా వ్యాపిస్తుందంటే?**

కాంగో వైరస్ తీవ్రమైన ప్రపంచ ఆరోగ్య ముప్పుగా పరిగణించబడుతుంది. ఆసియా, ఆఫ్రికా, యూరప్, మధ్యప్రాచ్యంలో ఈ వైరస్‌కు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. వైరస్ మొదటిసారిగా 1944లో క్రిమియాలో వెలుగులోకి వచ్చింది. అప్పుడు దీనికి క్రిమియన్ హెమరేజిక్ ఫీవర్ అని పేరు పెట్టారు. 1960 ల చివరలో కాంగోలో ఇలాంటి వ్యాధి వెలుగులోకి వచ్చింది. అప్పుడు ఈ వైరస్ పేరు క్రిమియన్-కాంగో హెమరేజిక్ జ్వరంగా మార్చబడింది.కాంగో వైరస్ జంతువుల శరీరానికి అంటుకునే హ్యూమరల్స్ అని పిలువబడే పేలు (పరాన్నజీవులు) ద్వారా మానవులకు వ్యాపిస్తుంది. ఈ వైరస్ ఈ పరాన్నజీవులు కాటు వేసినా లేదా ఈ వైరస్ సోకిన జంతువు రక్తం ద్వారా మానవులకు వ్యాపిస్తుంది. ఈ వైరస్ గొర్రెలు, మేకల ద్వారా వేగంగా వ్యాపిస్తుంది. ఆ దేశ ఆరోగ్య శాఖ సిబ్బంది జారీ చేసిన సలహా ప్రకారం.. ఈ వైరస్ సోకిన బాధితుల రక్తం లేదా శరీర ద్రవాలతో ప్రత్యక్ష సంబంధం ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది.

**పాకిస్తాన్‌లో కాంగో వైరస్ ఎంత బలంగా ఉంది?**

కాంగో వైరస్ కేసులు నమోదవుతున్న దేశాల్లో పాకిస్థాన్ ఆసియాలో నాల్గవ అతిపెద్ద దేశం. టర్కియే, రష్యా , ఇరాన్ దేశాల్లో కూడా ఈ వైరస్ బాధితులు వెలుగులోకి వచ్చారు. 1976లో మొదట సారిగా పాకిస్తాన్‌లో CCHFవ్యాప్తి చెందింది. అప్పటి నుంచి తక్కువ సంఖ్యలో కేసులు నమోదవుతూనే ఉన్నాయి. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో జంతువుల నిర్వహణలో సరైన జాగ్రత్తలు తీసుకోక పోవడం వలన ఈ వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణంగా పరిగణించబడుతుంది.

**బక్రీద్ కు కాంగో వైరస్‌కి సంబంధం ఏమిటంటే?**

ఇస్లామాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ బక్రీద్ సందర్భంగా కాంగో వైరస్ వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించింది. 'బక్రీద్ కారణంగా అన్ని ప్రావిన్సుల నుంచి జంతువుల రవాణా పెరిగింది. దీని కారణంగా సాధారణ ప్రజలకు, జంతువుల మధ్య సంబంధం పెరిగింది. దీని కారణంగా కాంగో జ్వరం వ్యాప్తి చెందే ప్రమాదం పెరిగింది.

**వైరస్ బారిన పడకుండా ఉండేందుకు ఎలాంటి సలహాలు ఇచ్చారంటే?**

ఈ వైరస్‌కు వ్యాక్సిన్ లేనందున అధిక ప్రమాదం పొంచి ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. అడ్వైజరీలో, ఫుల్ స్లీవ్‌లు , లేత రంగు దుస్తులు ధరించాలని కోరారు. లేత రంగు దుస్తులు ధరించడం ద్వారా పేలు సులభంగా కనిపిస్తాయి. అంతే కాకుండా కీటకాలను దూరంగా ఉంచే క్రీములను రాసుకోవాలని సూచించారు.

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా?

### అయితే ఖర్జూరాలు తినండి



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం..ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది.ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది.ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెటిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

## వీరికి సంజీవని ఈ పండు.. రోజూ ఒకటి తిన్నారంటే ఈ వ్యాధికి దీన్ని మించిన దివ్యౌషధం లేదు.!



రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది.అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది.మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

### వీరికి సంజీవని ఈ పండు.. రోజూ తిన్నారంటే ఈ వ్యాధికి దివ్యౌషధం లేదు.!

రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది.అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది.మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

## పాన్ కార్డులో ఆ విషయాన్ని గమనించారా? పది అంకెల నెంబర్ అర్థం తెలుసా?




ఇటీవల కాలంలో భారతదేశంలో ఆర్థిక లావాదేవీలతో పాటు బ్యాంకింగ్ అవసరాలకు పాన్ నెంబర్ తప్పనిసరైంది. పాన్ నెంబర్ అంటే పది అంకెలు, అక్షరాలు, సంఖ్యల విశిష్ట సమ్మేళనం.పాన్ నెంబర్ భారతీయ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది. వివిధ రకాల ఆర్థిక కార్యకలాపాలను అన్‌లాక్ చేస్తుంది. అయితే మీరు పాన్ కార్డులో పేర్కొనే అల్ఫాన్యూమరిక్ నెంబర్ దేన్ని సూచిస్తుందనే విషయాన్ని ఎప్పుడైనా ఆలోచించారా? పన్ను సంబంధిత విషయాల కోసం దేశంలోని వ్యక్తులు, సంస్థలకు విలక్షణమైన ఐడెంటిఫైయర్‌గా పాన్ కార్డు వ్యవహరిస్తుంది. అలాగే ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేసేటప్పుడు దీన్ని చేర్చడం తప్పనిసరి కాబట్టి పాన్ కార్డులోని అల్ఫాన్యూమరిక్ నెంబర్ గురించి వివరాలను తెలుసుకుందాం.

**పాన్ నంబర్ అంటే?**

పాన్ కార్డ్ అంటే ఒక ప్రత్యేకమైన 10 అంకెల ఆల్ఫాన్యూమరిక్ కోడ్, ఆదాయపు పన్ను శాఖ ద్వారా జారీ చేస్తారు. ఇది పన్నుల లక్ష్యాల కోసం భారతదేశంలోని వ్యక్తులు, సంస్థలకు ఏక గుర్తింపుగా పనిచేస్తుంది. పాన్ కార్డ్ లామినేటెడ్ కార్డ్ రూపంలో ఐటి డిపార్ట్‌మెంట్ ద్వారా జారీ చేస్తారు. ఎవరు దరఖాస్తు చేసుకుంటారో లేదా డిపార్ట్‌మెంట్ ఎవరికి దరఖాస్తు లేకుండా నంబర్‌ను కేటాయిస్తుంది.

**పాన్ కార్డ్ నంబర్ చదవడం ఇలా**

ఐటీ విభాగం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఒక సాధారణ పాన్ కార్డులోని మొదటి మూడు అక్షరాలు అంటే ఆల్ఫాబెటిక్ సిరీస్‌ను సూచిస్తుంది. అయితే పాన్ నెంబర్‌లోని నాలుగో అక్షరం అంటే 'పి' పాన్ హోల్డర్‌కు సంబంధించిన స్థితిని సూచిస్తుంది. 'పి' అంటే వ్యక్తి, 'ఎఫ్' అంటే సంస్థ, 'సీ' అంటే కంపెనీ, 'హెచ్' అంటే హెచ్‌యూఎఫ్, 'ఏ' అంటే ఏఓపీ, 'టీ' అంటే ట్రస్ట్ అని అర్థం. అలాగే పాన్‌లోని ఐదవ అక్షరం అంటే 'కె' అనేది పాన్ హోల్డర్ చివరి పేరు/ఇంటిపేరులోని మొదటి అక్షరాన్ని సూచిస్తుంది. తదుపరి నాలుగు నెంబర్లు వరుస సంఖ్యను సూచిస్తుంది. అలాగే చివరి అక్షరం ఆల్ఫాబెటిక్ చెక్ డిజిట్‌ను సూచిస్తుంది.

**పాన్ కార్డ్ ఎందుకు అవసరం?**

సబ్సిడీలు, పెన్షన్‌ల వంటి నిర్దిష్ట ప్రభుత్వ ప్రయోజనాలను పొందేందుకు వ్యక్తులు కూడా పాన్ కార్డ్ అవసరం. పాన్ కార్డ్ గుర్తింపుకు చెల్లుబాటు అయ్యే రుజువుగా పనిచేస్తుంది. భారతదేశం అంతటా చెల్లుబాటు అయ్యే గుర్తింపు రూపంగా ఆమోదిస్తారు.

### క్రెడిట్ కార్డుదారులకు

# ప్రత్యేక ప్రయాణ ప్రయోజనాలు




భారతదేశంలో ఇటీవల కాలంలో క్రెడిట్ కార్డుల వినియోగం విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా నగదు లావాదేవీల విషయంలో క్రెడిట్ కార్డులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. అలాగే ఇతర దేశాల్లో కూడా క్రెడిట్ కార్డుల లావాదేవీలు అత్యంత ప్రజాదరణ పొందుతున్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని బ్యాంకులు టూర్స్ వెళ్లే వారిని ఆకర్షించేందుకు కొన్ని ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నాయి. ప్రయాణ క్రెడిట్ కార్డ్ అనేది ఎయిర్‌లైన్ మైళ్లు, హోటల్ పాయింట్లు, ప్రయాణ బీమా వంటి ప్రయాణానికి సంబంధించిన ప్రోత్సాహకాలను అందించడానికి ఉద్దేశించి రూపొందించారు. అదే సమయంలో, సాధారణ క్రెడిట్ కార్డులు అనేక రివార్డ్‌లతో పాటు బోనస్‌లను అందించ వచ్చు కానీ ప్రయాణ సంబంధిత ఖర్చుల కోసం ప్రత్యేకంగా రూపొందించారు. డైరెక్ట్ డిస్కౌంట్లు, కో-బ్రాండెడ్ లాయల్టీ పాయింట్లు, ఎయిర్ మైల్స్, ట్రావెల్ మెంబర్‌షిప్‌లు, లాంజ్ యాక్సెస్‌తో, ట్రావెల్ క్రెడిట్ కార్డ్ తరచుగా ప్రయాణికులు తమ ట్రావెల్ బుకింగ్‌లపై గణనీయమైన మొత్తంలో డబ్బును ఆదా చేయడంలో సహాయపడవచ్చు.ఈ నేపథ్యం లో క్రెడిట్ కార్డులపై వచ్చే తాజా ఆఫర్ల గురించి వివరాలను తెలుసు కుందాం.

**అమెరికన్ ఎక్స్‌ప్రెస్ ప్లాటినం ట్రావెల్ క్రెడిట్ కార్డ్**

ఈ కార్డు వార్షిక రుసుము రూ 5,000గా ఉంది. 10,000 మెంబర్‌షిప్ రివార్డ్ పాయింట్‌లను ఫ్లిప్‌కార్ట్ వోచర్ లేదా పాయింట్‌లతో కొనుగోలు చేసే అవకాశం కోసం రీడీమ్ చేసుకోవచ్చు. రూ.1,020 విలువైన వోచర్‌లు లేదా ప్రయాణ రివార్డ్‌ల కోసం అదనంగా 3,400 రెగ్యులర్ మెంబర్‌షిప్ రివార్డ్ పాయింట్‌లను రీడీమ్ చేయవచ్చు. సంవత్సరానికి 8 ఉచిత దేశీయ విమానాశ్రయ లాంజ్ సందర్శనలు పొందవచ్చు. తాజ్ ఎక్స్‌పీరియన్స్ ఈ-గిఫ్ట్ కార్డ్ ద్వారా రూ.10 వేల వరకూ తాజ్ సెలక్షన్స్, వివంటా హోటల్స్‌లో తగ్గింపులు. అలాగే కొన్ని రెస్టారెంట్లలో డైనింగ్‌పై 20 శాతం వరకు ఆదా చేసుకోవచ్చు.

**ఐసీఐసీఐ బ్యాంక్ ట్రావెల్ క్రెడిట్ కార్డ్...**

ఈ కార్డు పొందడానికి వార్షిక రుసుము రూ.6,500గా ఉంది. అలాగే వెల్‌కమ్ వోచర్‌ల కింద రూ.4,000 విలువైన ఈజ్ మైట్రిప్ వోచర్‌తో సహా రూ.9,500 పొందవచ్చు. దేశీయ, విదేశీ లావాదేవీల కోసం సంవత్సరానికి 20,000 ఐసీఐసీఐ బ్యాంక్ రివార్డ్ పాయింట్‌లను సంపాదించ వచ్చు. భారతదేశంలో ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లను ఎంచుకోవడానికి నాలుగు కాంప్లిమెంటరీ సందర్శనలు రూ.5000 క్యాలెండర్ త్రైమాసికంలో పొందవచ్చు. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ విమానాశ్రయ లాంజ్‌లకు రెండు వెలకమ్ విజిట్స్ పొందవచ్చు.

**యాక్సిస్ బ్యాంక్ అట్లాస్ క్రెడిట్ కార్డ్**

ఈ కార్డు వార్షిక రుసుము రూ 5,000గా ఉంది. కార్డ్ జారీ చేసిన 37 రోజులలోపు మొదటి లావాదేవీ చేస్తే 2,500 ఎడ్జ్ మైల్స్ అందిస్తుంది. ఒక్కో ఎడ్జ్ మైల్ రూ.5 విలువ చేస్తుంది. అలాగే ఎయిర్‌లైన్, హోటల్ వ్యాపారులకు నెలవారీ ఖర్చు రూ. 2 లక్షలు చేయాల్సి ఉంటుంది. ప్రతి సంవత్సరం 12 స్థాయిల ఆధారిత విదేశీ విమానాశ్రయ లాంజ్‌లను సందర్శించ వచ్చు. ప్రతి సంవత్సరం, 18 స్థాయిల ఆధారిత దేశీయ విమానాశ్రయ లాంజ్ సందర్శనలు పొందవచ్చు. కార్డు హోల్డర్‌లు వారి శ్రేణిని బట్టి వార్షిక రుసుము చెల్లింపుపై గరిష్టంగా 5,000 బోనస్ ఎడ్జ్ మైల్స్‌ను అందుకోవచ్చు.

**యాక్సిస్ బ్యాంక్ విస్తారా క్రెడిట్ కార్డ్...**

ఈ కార్డు వార్షిక రుసుము రూ 10,000గా ఉంది. సభ్యత్వ రుసుము చెల్లింపుతో 1 విస్తారా బిజినెస్ క్లాస్ టికెట్ వోచర్, ప్రతి పునరుద్ధరణ రుసుము చెల్లింపుపై 1 వోచర్ పొందవచ్చు. ఒక సంవత్సరం కాంప్లిమెంటరీ క్లబ్ విస్తారా గోల్డ్ సభ్యత్వం పొందవచ్చు. రూ.50 వేలు ఖర్చు చేసిన తర్వాత ప్రతి త్రైమాసికంలో రెండు దేశీయ విమానాశ్రయ లాంజ్ యాక్సెస్‌ను పొందవచ్చు. భారతదేశంలో ఆరు కాంప్లిమెంటరీ గోల్ఫ్ రౌండ్‌లను పొందవచ్చు. ప్రతి రూ.200కి 6 సీవీ పాయింట్లు పొందవచ్చు. అవార్డు విమానాలు, అప్‌గ్రేడ్‌లకు చెల్లుబాటు అవుతుంది. ప్రయాణ పత్రాలు, సామాను కోసం యూఎస్‌డీ 300 బీమా కవర్ పొందవచ్చు.

**ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ క్లబ్ విస్తారా క్రెడిట్ కార్డ్...**

ఈ కార్డు వార్షిక రుసుము రూ.4,999గా ఉంది. ఒక విస్తారా ప్రీమియం ఎకానమీ టిక్కెట్, 1 వన్ క్లాస్ అప్‌గ్రేడ్ వోచర్‌ను చేరడం బోనస్‌గా పొందవచ్చు. చేరిన తర్వాత కాంప్లిమెంటరీ క్లబ్ విస్తారా సిల్వర్ మెంబర్‌షిప్, 3 నెలల ఈజీ డైనర్ ప్రైమ్ మెంబర్‌షిప్ పొందవచ్చు. రూ.200 వరకు నెలవారీ ఖర్చులపై ఖర్చు చేసే ప్రతి 6 సీవీ పాయింట్లు పొందవచ్చు. అలాగే రూ.లక్ష ఖర్చు చేసిన తర్వాత ప్రతి రూ. 200కి 4 సీవీ పాయింట్లు పొందవచ్చు. 10 సీవీ పాయింట్లు ప్రతి రూ. 200 మీ పుట్టినరోజున తినే ఖర్చులకు ఖర్చు చేస్తారు. యుటిలిటీ, పెట్రోల్, అద్దె, బీమా, వాలెట్ లోడ్ కోసం ఖర్చు చేసే ప్రతి రూ. 200కి 1 సీవీ పాయింట్ పొందవచ్చు.

# బ్లాక్ లిస్ట్‌లోకి మూడు ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలు

ఈ రోజుల్లో భారతదేశంలో ఎలక్ట్రిక్ 2-వీలర్లు బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. ఈ రంగంలో చాలా కంపెనీలు తమ ఉత్పత్తులను ఒకదాని తర్వాత ఒకటి విడుదల చేస్తున్నాయి. అయితే అగ్ని ప్రమాదాల తర్వాత పలు కంపెనీలను విచారించగా.. పలు స్థాయిల్లో అక్రమాలు వెలుగు చూశాయి. ఇందులో ప్రభుత్వ ఎలక్ట్రిక్ వెహికల్ సబ్సిడీ పథకం FAME-2 కింద చేసిన అనేక తప్పుడు క్లెయిమ్‌లు కూడా వెలుగులోకి వచ్చాయి. ఇప్పుడు ఇందులో ప్రమేయం ఉన్న 3 కంపెనీలను త్వరలో బ్లాక్‌లిస్ట్ చేసే యోచనలో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఎలక్ట్రిక్‌ల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి స్కీమ్‌ను సద్వినియోగం చేసుకున్నందుకు ప్రభుత్వం మూడు ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారులైన హీరో ఎలక్ట్రిక్, ఒకినావా, బెన్లింగ్ ఇండియాలను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ మూడు కంపెనీలు ఫేవమ్-2 సబ్సిడీ కోసం తమ క్లెయిమ్‌లను తప్పుగా సమర్పించాయి. వాటిని తిరిగి ఇవ్వడంలో విఫలమయ్యాయి. రాబోయే కాలంలో ఈ బ్లాక్ లిస్టింగ్ ఈ కంపెనీల కస్టమర్‌లను కూడా ప్రభావితం చేస్తుంది. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల గురించి ప్రజలకు అవగాహన పెంచడానికి, ప్రజలు ఎక్కువ ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసేలా చూసేందుకు, ప్రభుత్వం సబ్సిడీ పథకం 'ఫ్యామ్-2'ని ప్రారంభించింది. దీని అమలును భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖకు అప్పగించారు. ఈ పథకం కింద, మంత్రిత్వ శాఖ రిజిస్టర్డ్ ఒరిజినల్ ఎక్విప్ మెంట్ తయారీదారులకు రాయితీలను అందించాల్సి ఉంది.

మార్కెట్

## సీనియర్ సిటిజన్లకు ఆ బ్యాంకుల శుభవార్త

### -ఎఫ్‌డీలపై అదిరే వడ్డీ ఆఫర్



సీనియర్ సిటిజన్లు తమ పొదుపులను పెంచుకోవడానికి అనేక మార్గాలను వెతుకుతూ ఉంటారు. ఎన్ని మార్గాలున్నా స్థిర ఆదాయం కోసం అందరూ ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఆశ్రయిస్తూ ఉంటారు.అందుకు అనుగుణంగా భారతదేశంలో చాలా బ్యాంకులు పోటీ వడ్డీ రేట్లను అందిస్తూ ఫిక్స్‌డ్ డిపాజిట్ల ప్రయోజనాలను అందిస్తున్నాయి. ప్రధానంగా ప్రధాన పెట్టుబడి భద్రత, కాలానుగుణ వడ్డీ చెల్లింపు ఎంపిక కారణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు సీనియర్ జనాభాలో అత్యంత ప్రజాదరణ పొందిన ఎంపికలలో ఒకటిగా మారింది. ఎఫ్‌డీలు పదవీ విరమణ తర్వాత స్థిరమైన ఆదాయ ప్రవాహాన్ని నిర్ధారిస్తాయి. దాంతో పాటు సాధారణ పౌరుల ఎఫ్‌డీలపై అందించే వడ్డీ రేటుతో పోలిస్తే బ్యాంకులు సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీని కూడా అందిస్తాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం భారతదేశంలోని టాప్ బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఇచ్చే వడ్డీ రేట్ల గురించి ఓ సారి తెలుసుకుందాం.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

తాజా సవరణ ప్రకారం ఎస్‌బీఐ తన ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను 46 నుంచి 179 రోజుల మధ్య మెచ్యూర్ చేసే డిపాజిట్లపై 75 బేసిస్ పాయింట్లు (బీపీఎస్) పెంచింది. వాటిని సీనియర్ సిటిజన్‌లకు 5.25 శాతం నుంచి 6 శాతానికి తీసుకుంది. అలాగే 180-210 రోజుల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై వడ్డీ రేట్లు 25 బేసిస్ పాయింట్లు, 6.25 శాతం నుంచి 6.50 శాతానికి పెరిగాయి. 211 రోజుల నుంచి ఒక సంవత్సరం కంటే తక్కువ వ్యవధిలో ఎఫ్‌డీ రేట్లు 25 బీపీఎస్ ద్వారా పెంచింది. అనగా 6.50 శాతం నుంచి 6.75 శాతానికి ఒక సంవత్సరం దాటిన ఇతర మెచ్యూరిటీపై వడ్డీ రేట్లు మారవు.

**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎఫ్‌డీ రేట్లు**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.50 శాతం నుంచి అత్యధికంగా 7.75 శాతం వరకు వివిధ కాల వ్యవధిలో వడ్డీ రేట్లను అందిస్తుంది. ఫిబ్రవరి 9, 2024 నుంచి అమల్లోకి వస్తుంది. 18 నెలల నుంచి 21 నెలల మధ్య మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లను పొందవచ్చు.

**ఐసీఐసీఐ బ్యాంక్ ఎఫ్‌డీ రేట్లు**

ఐసీఐసీఐకు సంబంధించిన ఎఫ్‌డీ రేట్లు కనిష్టంగా 7 రోజుల నుంచి 14 రోజుల వరకు గరిష్టంగా 5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల వరకు ఉండే కాల వ్యవధిలో 3.50 శాతం నుంచి 7.75 శాతం వరకు ఉంటాయి. అత్యధిక వడ్డీ రేటు 7.75 శాతం, 18 నెలల నుంచి 2 సంవత్సరాల వరకు ఈ వడ్డీ రేట్లు అందుబాటులో ఉంటుంది.

# బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం..

- బెల్లంపల్లికి త్వరలోనే గోదావరి మంచినీటి సరఫరా పునరుద్ధరణ...
- త్వరలోనే ఇండ్ల పట్టాలు అందజేస్తాం....
- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 25 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడమే తన జీవిత లక్ష్యమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ కార్యాలయ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బెల్లంపల్లి పట్టణంలో నివసిస్తున్న కార్మికులు, కార్మికేతర కుటుంబాలకు సింగరేణి సంస్థ,ప్రభుత్వం ద్వారా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా సంబంధిత సింగరేణి,ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.పట్టణంలోని ఆయా వార్డులలో సింగరేణి స్థలాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న కార్మికులు కార్మికేతరులకు ఇళ్ళ పట్టాలు అందేలా పనిచేస్తానన్నారు. నెన్నెల మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు జిల్లా కలెక్టర్ చర్చించామని తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసం చేపట్టబోయే ఏ చిన్న అంశాన్నైనా క్షుణ్ణంగా ప్రజలలోకి తీసుకెళ్లడానికి పాత్రికేయ మిత్రులు కృషి చేయాలని కోరారు.నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన గోదావరి మంచినీటి సరఫరా విషయంలో పైప్ లైన్ ఏర్పాటుకు అయ్యే ఖర్చుల విషయం ముఖ్యమంత్రి తో మాట్లాడి అతి త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సింగరేణి ఆసుపత్రిలో కార్మికులకు వైద్యసేవలు అందించడంలో యాజమాన్యం కృషి చేయాలని అన్నారు.సింగరేణి ఆసుపత్రి అభివృద్ధి విషయంలో స్థానిక జియం చొరవ చూపాలని ఈ విషయంలో తాను సిఅండ్ఎండితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.బెల్లంపల్లిలో సింగరేణి స్థలాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారందరికీ పట్టాలు అందేలా పనిచేస్తామన్నారు.అదేవిధంగా బెల్లంపల్లలోని100పడకల ఆసుపత్రిలో నెలకొన్న అన్ని సమస్యలను,లోపాలను సరి చేస్తామన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను సరిచేద్దామని చూసే లోపలే పార్లమెంటు ఎన్నికల కోడ్ వచ్చిందని,గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవంతో తాను నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలో తయారుచేసి ఎదురుచూస్తున్నానని అన్నారు.ఈ విషయంలో కొంతమంది ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇది సరైంది కాదని హితవు పలికారు. బెల్లంపల్లి పట్టణంలో వెలుస్తున్న అక్రమ కట్టడాలపై టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో, స్థానిక ప్రభుత్వ అధికారులతో సమన్వయ పరిచి అధికారులను అప్రమత్తం చేస్తామన్నారు. సమావేశానికి ముందుగా బెల్లంపల్లి బస్తీలో ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బొల్లి ఓదేలు కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య,రాష్ట్ర ఒబిసి సెల్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్, టిపిసిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాతరి స్వామి, నియోజకవర్గ ఇంచార్జి చిలుముల శంకర్,నాయకులు మల్లారపు చిన్నరాజం,సిద్ధంశెట్టి రాజమౌళి,ఎనగందుల వెంకటేష్,రేగుంట రాజలింగు,చింతపండు శ్రీనివాస్,గజ్జల కృష్ణమోహన్,కుడికాల శివ,ఎండి గౌస్,గద్దల కుమార్,రామగిరి శ్రీనివాస్,ప్రతాప్,రొడ్డ శారద,బొడ్డు విజయలక్ష్మి,కావ్య తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి గ్రంథాలయంలో నిరుద్యోగులకు అన్నదానం



**బెల్లంపల్లి, మే 25 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాళోజీ గ్రంథాలయంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కొరకు సిద్ధం అవుతున్న నిరుద్యోగ యువతి యువకులకు ఉచిత భోజన కార్యక్రమం శనివారం నాటికి 20వ రోజుకు చేరుకుంది.ఎన్ఆర్ఐ వెంకట కృష్ణారెడ్డి సహాయ సహకారాలతో మాజీకౌన్సిలర్ కీర్తిశేషులు డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి,కంకణాల పద్మారెడ్డి ల జ్ఞాపకార్థం అమ్మఒడి ఎన్జిఓ అన్నదాత ప్రాజెక్టు బెల్లంపల్లి బ్రాంచి అద్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చాకెపల్లి ఎంపిటిసి ముడిమడుగుల మహేందర్,బెల్లంపల్లి యూత్ టౌన్ వర్కింగ్ ప్రసిడెంట్ రాసకట్ల శ్రీమంత్,కాదాసి సిద్ధు,గుర్రం శివ అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ బ్రాంచి మేనేజర్ హనుమాండ్ల మధుకర్,సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య,దాసరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ, తహసీల్దార్‌పై లోకాయుక్తలో ఫిర్యాదు

**సుల్తానాబాద్, మే 25 (నినాదం న్యూస్):** గతంలో పని చేసిన ఎలిగేడు తహసీల్దార్ నాగరాజమ్మ, జూలపల్లి ఎస్ఐ వెంకట కృష్ణలపై పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన దుగ్యాల విజయ ఈనెల 23నలో కాయుక్త చైర్మన్ హైదరాబాద్ కు పిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ మేరకు గతంలో పనిచేసిన తహసీల్దార్ తన పదవిని ఉపయోగించి, అక్రమంగా మా భూమిని మరొకరి పేరున రిజిస్ట్రేష న్ చేయండం కాకుండ ఉన్నతాదికారుల ఆదే శాలను ఉల్లాగించిన ఎస్ఐ వెంకట కృష్ణ, తహసీల్దార్ నాగ రాజమ్మలపై కఠినచర్యలు తీసు కొని మాకు న్యాయం చేయాలని ఆమె పిర్యాదు లో పేర్కొన్నది. నా భర్త మొదటి భార్య కుమారుడు దుగ్యాల వెంకట్‌రావు గత ఎడాది 7-7-2023 లో అనారోగ్యం తో మృతి చెందాడు.నేను నా కూతురు సంగీత కలిసి చంపించారని దు గ్యాల సమతా తన బంధువులు,మా పై దాడి చేశారని పేర్కొన్నది.వెంకట్ రావు మృతి దేహాన్ని విజయ ఇంటిలో వేసి రెండురోజులు విజయ, సంగీత లను అసభ్య పదజలంతో దూశిస్తూ పె ట్రోల్ పోసి చంపుతామని బెరించారాని,మీ పేరున ఉన్న ఆస్తిమొత్తం మా పేరున రాసి అడ్వాకెట్‌తో నోటరీ చేస్తేనే దహన సంస్కారాలు చేస్తా మని బెదిరించి సంతకాలు చేయించారు. ఇంటి లో ఉన్న నగదు,బీరువాలో వెండి,బంగారం భూమి పట్టాదార్ పాసు పుస్తకాలు దొంగిలించారని వారు పిర్యాదులో పేర్కొన్నారు. మృతుని బంధువులు రూమ్‌లో బందించగా నా కూతురు హైకోర్టు లోహే బియఎస్ కార్పస్ పిటిషన్ వేసి నన్ను విడిపించారని అందులో జులపల్లి ఎస్ఐ తన పలుకుబడిని ఉపయోగించి అన్యాయంగా మమ్ములను మనో వేదనకుగురి చేశారని చెప్పారు. తహసీల్దార్,ఎస్ ఐలపై చర్యలు తీసు కొని బేదిరించి అన్యాయంగా నా భూమిని అక్రమం రిజిస్ట్రేషన్ ను రద్దు పరుస్తూ తగు న్యాయం చేయాలని ఆమె లోకాయుక్తకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పది..

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 25 (నినాదం న్యూస్):** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 252వ రోజు బెల్లంపల్లి పట్టణం కాంట అంబేద్కర్ చౌరస్తా వద్ద మంతెన విజయలక్ష్మి స్మారకార్థం తృతీయ వర్ధంతి సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అన్ని దానాల్లోకి అన్నదానం ఎంతో గొప్పదని, ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న జనహిత సభ్యులను, దాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయ వంతంగా నిర్వహిస్తుండడం గర్హనీయమని అన్నారు.జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు దాతలు ముందుకు రావాలని, వారికి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాతలు మంతెన మల్లేష్,కుటుంబ సభ్యులు,మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కాంగ్రెస్ నాయకులు చిలుముల శంకర్, మునిమంద రమేష్,నాథరి స్వామి,చిప్ప మనోహర్,ఎలిగేటి శ్రీనివాస్,పొట్ల సురేష్, కుంబాల రాజేష్,ఎల్తూరి శంకర్,రేగుంట రాజలింగు,మల్లారపు చిన్నరాజం, నిజాం, సబ్బని రాజనర్సు,వాజీద్,జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు కందుల రాజన్న,పూదరి నగేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు బియ్యాల అంజయ్య, నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌ను సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



- పట్టణంలో పలు రోడ్డు విస్తరణ
- 25 లక్షలతో డ్రైనేజీ పనులు పూర్తి
- సంతోషం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు



**సుల్తానాబాద్, మే 24(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ ను సుందరంగా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు దీమవ్యక్తం చేశారు. సు ల్తానాబాద్ పట్టణం దినదిన అభివృద్ధి చెందు తూ మేజర్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపల్‌గా ఏర్పడింది కానీ అభివృద్ధిలో మాత్రం శూన్యం అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల కొన్ని నెలల క్రితం మున్సిపల్ చైర్ పర్సన్ గా గా జుల లక్ష్మి రాజమల్లు ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి నిరం తరం ప్రజల కోసమే తపిస్తూ ఎండాకాలం తాగునీటి సమస్యలు వెం టనే పరిష్కరిస్తూ పాలనపై పట్టు సాధించారు. పట్టణ అభివృద్ధి లో భాగంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు ఆశీస్సులతో రోడ్ల విస్తరణ శ్రీకారం చుట్టాడు. రోడ్లు విస్తరణ లో భాగంగా చెరువు కట్ట నుండి జగన్ సెట్ ఇంటి వర కు రోడ్డు విస్తరణ చేసి, 25 లక్షల వ్యయంతో ని ర్మాణం చేపట్టి డ్రైనేజీ పనులు పూర్తయ్యాయి. ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న ముఖ్యమైన రోడ్డు చెరువు కట్ట నుండి పాత జెండా హనుమా న్ టెంపుల్ వరకు డ్రైనేజీ నిర్మాణం పూర్తయి పట్టణానికి నూతన శోభ వచ్చిందని ప్రజలు అం టున్నారు. సుల్తానాబాద్ గ్రామ పంచాయతీ నుండి మేజర్ గ్రామ పంచాయతీ గా అవతరిం చిన ఏ నాయకుడు ఇంతటి సాహసం చేయలే దని వాడవాడనా ప్రజలుగుసగుసలాడుతున్నా రు.నాటి నుండి చెరువు రోడ్డు ప్రధాన రహ దారి గా ఉన్న రోడ్డుకు ఆనుకునే ప్రజలు గృహ నిర్మా ణాలు చేపట్టడంతో రోడ్డు విస్తరణకు నోచుకోలే దు. రోడ్డుకు ఇరువైపులా ఇంటియజ మానులు స్వచ్ఛందంగా డ్రైనేజీ నిర్మాణం సై అనడంతో పనులకు శ్రీకారం చుట్టి విజయవంతంగా పూర్తి చేశారు. డ్రైనేజీ నిర్మాణ పనులు,రోడ్డు విస్తరణ కు సహ రించిన ప్రజలందరికీ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సుల్తానాబాద్ మున్సిపల్ ను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు స హకారంతో మరింత అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

# నకిలీ విత్తనాల బారినపడకుండా పటిష్టమైన చర్యలు

### జిల్లా ఎస్పీ సురేష్ కుమార్





**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ )** నకిలీ విత్తనాల మూలంగా వ్యవసాయ రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో నాణ్యమైన విత్తనాలనే అందించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్నగర్ పట్టణంలో వినయ్ గార్డెన్లో జరిగిన నకిలీవిత్తనాలు, ఎరువుల విక్రయాలపై డీలర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఎస్పీ సురేష్‌కుమార్, ఇంఛార్జి జిల్లా వ్యవసాయశాఖ అధికారి క్రిష్ణారెడ్డి, కాగజనగర్ ఆర్‌డిఒ. సురేష్‌తో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ నకిలీ, కాలంచెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుమందులు అమ్మితే సహించేది లేదని, పీడీ యాక్ట్ నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నకిలీ,కల్తీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ, విత్తన కార్పొరేషన్, పోలీసు బలగాలతో జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలను జిల్లా పరిధిలో కాగజ్నగర్, అసిఫాబాద్ డివిజన్లలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసిన, దుకాణాలలో, ఏజెంట్లు,మధ్యవర్తుల ముసుగులో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించిన తీవ్రమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, నకిలీ విత్తనాల విక్రయాలలో గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా వుంటుందన్నారు.తరచూ కేసులు నమోదైతే పీడీయాక్ట్ అమలు చేస్తామని అన్నారు. ఏప్రాంతంలోనైనా కచ్చితమైన కంపెనీపేరు, బిల్లులు లేకుండా విడిగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు కాని, మండల వ్యవసాయశాఖ అధికారులకుసమాచారం ఇవ్వాలని సూచించారు. విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి లిరైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదు అని రైతు బాగుంటేనే దేశం బాగుంటది పేర్కొన్నారు.టాస్క్ ఫోర్స్ బృందాలు జిల్లా పరిధిలోని విత్తన ఎరువుల దుకాణాలు, గోదాముల్లో తనిఖీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి దుకాణాదారు నుంచి రశీదు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మ కుండా వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు.నకిలీ విత్తనాల విక్రయాల వల్ల రైతులు నష్టపోయిన ట్లయితే డీలర్లు, సంబంధిత కంపెనీ యజమానులపై చట్టపం్మైన చర్యలుంటాయని హెచ్చరించారు. విత్తనాలు, ఎరువుల నిల్వల వివరాలను రోజువారీగా రిజిస్టర్లో పొందుపరచాలని చెప్పా రు. రైతులు విత్తనాలు ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని, ఒకవేళ రైతు నష్టపోయినట్లయితే ఆయా కంపెనీల నుండి నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సహాయ సంచా లకులు, వ్యవసాయ శాఖ అధికారులు, విస్తరణాధికారులు, కాగజ్నగర్ డివిజన్ పరిధిలో సిఐలు ఎస్సైలు,ఇతర పోలీస్ సిబ్బంది, రెవిన్యూ శాఖ అధికారులు, డీలర్లు, ఫెర్టిలైజర్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చట్టాలపైన అవగాహన సదస్సు



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే .సురేష్ కుమార్ ఆదేశాల మేరకు అసిఫాబాద్ డివిజన్ పరిధిలో గల రెబ్బెన మండలంలోని ఖైర్గావ్ గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లే మహిళలకు ఈరోజు ఉదయం అసిఫాబాద్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో మహిళలకు చట్టాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం ఇంచార్జి సునీత మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయనితెలిపారు.అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎం ప్రకాష్ యాజమాన్యం ,షీ టీం సభ్యులు, శ్రీలత స్వప్న పాల్గొన్నారు.

## 20కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం



**బెల్లంపల్లి మే 25 (నినాదం న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలోని నెన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్ ఫోర్స్ పోలీసులు బొప్పారం గ్రామంలోని నారా పురుషోత్తం అనే వ్యక్తి పొలం వద్ద ఆకస్మిక దాడి చేసి 20 కిలోల నకిలీ పత్తి విత్తనాలు శనివారం స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న నకిలీ పత్తి విత్తనాలు నిందితుడిని దర్యాప్తు నిమిత్తం నెన్నెల పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.రైతులను మోసం చేయాలనే ఉద్దేశ్యంతో నకిలీ పత్తి విత్తనాలు ఎవరైనా అమ్మితే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని టాస్క్ ఫోర్స్ పోలీసులు హెచ్చరించారు.అదేవిధంగా రైతులు నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని కోరారు.

## ఎస్సి సెల్ నియోజకవర్గ వైస్ చైర్మన్‌గా విజయ్



**బెల్లంపల్లి మే 25 (నినాదం న్యూస్):** ఎస్సి సెల్ రాష్ట్ర చైర్మన్ నాగరి ప్రీతం,జిల్లా చైర్మన్ రామగిరి బానేష్‌ల ఆదేశాల మేరకు ఎస్సిసెల్ బెల్లంపల్లి నియోజకవర్గ వైస్ చైర్మన్ గా బెల్లంపల్లి మండలం దుగెనపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ ను నియమిస్తు బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్,ఎస్సి సెల్ బెల్లంపల్లి నియోజకవర్గ చైర్మన్ రేగుంట రాజలింగు లు శనివారం ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతు తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే గడ్డం వినోద్,నాగరి ప్రీతం,ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ మాల్లారపు చిన్నరాజం,రామగిరి బానేష్,రేగుంట రాజలింగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గంలోని దళితుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ నుండి కృషి చేస్తానని తెలిపారు.

## పురుగు మందుల దుకాణంలో ఆకస్మిక తనిఖీ

**మంథని మే25 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం ఇప్పలపల్లి (రామకృష్ణాపూర్) గ్రామంలో పురుగు మందుల దుకాణంలో శనివారము వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మహాలక్ష్మి పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణంలో రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. పత్తి , వడ్ల బస్తాలకు రసీదులు ఇవ్వాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. పురుగుమందులు గడువు ముగిసిన తర్వాత దుకాణంలో పెట్టరాదని వారు సూచించారు.

## బెల్లం.. పటిక పట్టివేత

**. రెండు వాహనాల స్వాధీనం.. . ఐదుగురు పై కేసు నమోదు**



**కోదాడ,మే 25(నినాదం న్యూస్):** తీగ లాగితే డొంకంతా కదిలినట్లు.. ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న నాటు సారాను.. ద్విచక్ర వాహ నాన్ని పట్టుకోవడం.. అతడిచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహిస్తే కళ్ళు చెదిరే బెల్లం, పటిక పట్టుబడింది. ఈ రెండింటిని తరలిస్తున్న రెండు వాహనాలతో పాటు ఒక బైకును కూడా ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు పై కేసు కూడా నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే..నల్లగొండ జిల్లా కోదాడ ఔట్స్కట్స్ లో పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించడంతో 900 కేజీలబెల్లం,600 కేజీల పటిక పట్టుబడింది. ఎనిమిది లక్షల విలువ చేసే వాహనాలతో పాటు లక్ష 25 వేల బెల్లంస్పటికను పట్టుకొని కేసు నమోదు చేశారు. సీఐ సీఏ శంకర్ ఎస్సైలు రామకృష్ణ యాదయ్య గోవర్ధన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. దాడిని విజయవంతం చేసినందుకు నల్గొండ డిసి డిపిఓ లక్ష్మీ నాయకులు సిబ్బందిని అభినందించారు.

## మార్పుకు వెలుగురేఖ నక్సల్ బరీ



**కోదాడ టౌన్, మే 25( నినాదం న్యూస్):** సామాజిక మార్పుకు వెలుగు రేఖ లాంటిది నక్సల్ బరి ఉద్యమం, శనివారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నక్సల్ బరి 57వ వార్షికోత్సవం జరిపారు. పార్టీ సీనియర్ నాయకులు వక్కవంతుల నరసింహారావు జండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి పాల్గొని మాట్లాడుతూ 57 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన నక్సల్ బరి పోరాటానికి మరణం లేదని అన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని డార్జిలింగ్ ప్రాంతంలో నక్సల్ బరి అనే ఒక ఊరి పేరు ఒక ఉద్యమం పేరుగా రూపుదిద్దుకోవడం అరుదైన విషయం, కమ్యూనిస్టు పార్టీలో నయా రివజనిస్టు విధానాలతో విసిగి లావాగ్నిలా రగులుతున్న విప్లవకారులకు నక్సల్ బరి ఒక విస్ఫోటనం అయింది, దేశముఖ చిత్రంపై విప్లవ ప్రకంపనలు సృష్టించింది. భూమి భుక్తి విముక్తి కోసం తిరుగుబాటు ప్రారంభమై దోపిడి భూస్వామ్య పాలకవర్గాల గుండెల్లో గుబులు రేకెత్తించిందని అన్నారు. సుదీర్ఘకాలంగా రాజ్య నిర్బంధాలను తట్టుకొని అనేక త్యాగాలతో నేటికీ ముందుకు పోతుందని అన్నారు. ఆనాటి నక్సల్ బరి పోరాటంలో అమరులైన వారికి నివాళి అర్పించారు. పోరాటం ద్వారానే ఈ వ్యవస్థ మారుతుంది తెలియజేసిన నక్సల్ బరి పోరాటానికి జేజేలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, మైసయ్య, విజయ్, కొండలు, ఖాసిం, వీరబాబు, జానయ్య, రామారావు, నరసింహారావు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

ఆదివారం | తెలంగాణ
26-5- 2024
www.ninadam.co.in

## మాజీ ఎమ్మెల్యే పూర్ణ శ్రీశైలం గౌడ్ కుమార్ కూన కృష్ణ గౌడ్ హనుమాన్ మాలధారణ

### హనుమాన్ మాలధారణ స్వాములకు అన్నప్రసాదాలు స్వయంగా వడ్డించిన కూన శ్రీశైలం గౌడ్ సోదరులు



**కుత్బుల్లాపూర్, మే 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ కుమారుడు కూన కృష్ణా గౌడ్ శనివారం గాజులరా మారంలోని శ్రీ హనుమాన్ దేవాలయములో హనుమాన్ మాలధారణ చేశాడు. ఈ సందర్భంగా శనివారం గాజులరామారం లోని హనుమాన్ ఆలయంలో కూన కృష్ణా గౌడ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ హనుమాన్ పూజా వేడుకలకు కూన శ్రీశైలం గౌడ్ తన ఇద్దరు సోదరులు కూన కుమార్ గౌడ్, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద హనుమాన్ మాల ధరించిన స్వాములకు, భక్తులకి అన్న ప్రసాదాన్ని వారు స్వయంగా వడ్డించారు అంజనీ పుత్రుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కూన శ్రీశైలం గౌడ్, అతని సోదరులు, కుటుంబ సభ్యులు కోరుకున్నారు.

# స్థానిక పోరుకు సిద్ధం కావాలి

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో విజయం ఖాయం



**పటాన్ చెరు మే 25(నినాదం న్యూస్):** త్వరలో గ్రామస్థాయిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అంతా సిద్ధంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి వాడకు అభివృద్ధి లక్ష్యంతో పాలనను కొనసాగిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికి ఐదు గ్యారెంటీలను అమలుచేసి ప్రజలందరికీ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ తమ గ్రామాలలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో స్థానిక సంస్థల్లో సైతం ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు ప్రజల మద్దతు చూరగొనేల పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భూమ్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మామిడాల శ్రీనివాస్, నరసింహారెడ్డి, సలీం, కృష్ణ రెడ్డి, గాడిపల్లి భాస్కర్, మామిండ్ల కృష్ణ,నియోజకవర్గ సీనియర్ నాయకులు, మండల స్థాయి నాయకుడు, కార్యకర్తలు పాల్గొన్నారు .



## తటాకం... పుష్ప శోభితం





పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని తమ్మ చెరువు నిండు వేసవిలో ఆహ్లాదం పంచుతోంది. చెరువంతా నిండిన కలువలు కనువిందు చేస్తున్నాయి. ఉదయం, సాయంత్రం కట్టపై వాకింగ్ చేస్తున్న వారి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

– కొట్టె రవీందర్, పెద్దపల్లి ప్రతినిధి, నినాదం న్యూస్

## సేవా ధోరణితో మీసేవ కేంద్రాలు పని చేయాలి

- అదనపు చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు
- ఆధార్ సెంటర్స్ సమస్యలు, స్త్రీ నిధి ,వన్ స్టాప్ సర్వీసెస్ సేవలపై రివ్యూ సమావేశం : ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్



**మెదక్ (కొల్చారం) మే 25(నినాదం న్యూస్):** ప్రజాసేవ కర్తవ్యంగా మీసేవ సెంటర్లు పనిచేయాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సందీప్ తెలిపారు శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో యన్ ఐ సి హాల్ నందు E.N.D కమిషనర్ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ గారి సూచనల మేరకు ఆధార్ సెంటర్లో సమస్యలు, వన్ స్టాప్ సర్వీసెస్, ఆధార్ సెంటర్స్ సమస్యలు, స్త్రీ నిధి ,వన్ స్టాప్ సర్వీసెస్ సంబంధిత విషయాలపై మీసేవ కేంద్రాల, వన్ స్టాప్ సెంటర్ ఆధార్ సెంటర్ నిర్వాహకులతో ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ సమీక్షించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేస్తూ సేవా దృక్పథంతో మీసేవ కేంద్రాలు పని చేయాలని ప్రభుత్వం పొందుపరిచిన ధరలను సమాచార బోర్డు ఏర్పాటు చేసి ఆ ధరలకే ప్రజల సేవలను అందించాలన్నారు ఆధార్ సమస్యలు లేకుండా చూడాలని ప్రతి ఒక్కరికి యూజర్ ఐడి పాస్వర్డ్ ఇవ్వడం జరిగిందని మీసేవ కేంద్రాల పనితీరును జిల్లాలో ఆకస్మికంగా ఎప్పుడైనా తనిఖీ చేయవచ్చుని తనిఖీ చేసినప్పుడు ప్రజల నుండి ఫిర్యాదులు అందినట్లయితే ఎటువంటి చర్యల కైనా వెనుకాడబోమని చెప్పారు మీసేవ కేంద్రాలకు ప్రజలు వచ్చినప్పుడు వారితో క్రమశిక్షణగా మెలగాలని, సమావేశంలో చర్చించిన అంశాలను ప్రతి ఒక్కరు మీసేవ సెంటర్లో అమలుపరిచి సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఎంటిఎస్టిఎస్ శశికాంత్, డిఎంసిఎస్సి స్త్రీనిధి, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## 40 క్వింటాళ్ల (పిడిఎస్) ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని స్వాధీనం

### పౌరసరఫరాల శాఖ ఆర్ఐ సురేందర్ సింగ్

**మిర్యాలగూడ, మే 26(నినాదం న్యూస్) :** మిర్యాలగూడ మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో రెండు ఇండ్లలో అక్రమంగా నిల్వచేసిన 40 క్వింటాళ్ల (పిడిఎస్) ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల శాఖ ఆర్ఐ సురేందర్ సింగ్ తెలిపారు. గ్రామానికి చెందిన బొల్లెద్దు పాపయ్య, నారాయణలు గత కొంతకాలంగా రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం రాత్రి రూరల్ పోలీసులతో కలిసి దాడులు నిర్వహించడంతో వారి వారి ఇండ్లలో నిల్వచేసిన 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

# బిజెపి ప్రతి కార్యకర్త శ్రీరాముడి వారసులే

- బీఆర్ఎస్ దారిలోనే రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల కక్ష పూరితంగా వ్యవహారిస్తుంది
- వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

**కోదాడ మే 25 (నినాదం న్యూస్):** బిజెపి ప్రతి కార్యకర్త శ్రీరాముడి వారసులేనని, వారు చిందించిన రక్తంతో, పోరాడిన నేపథ్యంతో, పార్టీ కోసం చేసిన కృషితో దేశంలో మరోసారి అధికారంలోకి బిజెపి ప్రభుత్వం రాబోతుందని బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, అదే దారిలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. రైతులు ఎంతో కస్టపడి తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి 45 రోజులు గడిచినా పూర్తిగా ధాన్యాన్ని కొనుగోలు చేసిన పరిస్థితి లేదన్నారు. కనీసం ఇక్కడి ప్రజా ప్రతినిధులు రైతులను పలకరించిన వారి సమస్యలు తీర్చిన పరిస్థితి లేదన్నారు. సిఎం రేవంత్రెడ్డికి రైతుల సమస్యల కంటే ఎన్నికలే ముఖ్యమైనవన్నారు. సిఎంకు రైతుల పట్ల ఏమాత్రం కనికరం లేదన్నారు.రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ప్రతి గ్రామంలో ప్రతి రైతు దగ్గర ఉన్నటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రెండు వేల పైచిలుకు ఎంఎస్పీ ఇచ్చి కొంటున్నట్లు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చాక 61 శాతం ఎంఎస్పి పెంచడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్ష కక్షపూరితంగా బాధ్యతా రహితంగా వ్యవహారిస్తుం దన్నారు. గతంలో కేసిఆర్ పిర వేస్తే ఉరి అన్నట్లుగా ఉందన్నారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారం టీలను అమలు చేస్తామని ఓట్లు దండుకున్నారని, అందులో ఒక్క టైనా రైతులకు సంబంధించిన ఉందా అని, చెయ్యి గుర్తుపై రైతులు ఓట్లు వేసినందుకేనా వారికి చెయ్యి చూపిందన్నారు. రైతులకు ధాన్యం మీద ఇస్తామన్న బోనస్ ఎందుకు ఇవ్వడం లేదన్నారు. రైతు లను గోసపెట్టడమే ఇందిరమ్మ రాజ్యమా .. ఇదేనా కాంగ్రెస్ రాజ్య మం అని ప్రశ్నించారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ తక్షవే అమలు చేయాలన్నారు. రైతు బంధు పేరు మార్చి రైతులకు రూ.1500 ఇస్తామని రైతు కూలీలకు రూ.12000 ఇస్తామని చెప్పారు. ఎప్పటి నుం ఇస్తారో చెప్పాలన్నారు. ఇచ్చిన 420 హామీలు ఆరు గ్యారంటీలు గాలి వదిలేశారన్నారు. రేవంత్రెడ్డి ఢిల్లీ చట్టు తిరగడం కాంగ్రెస్ పార్టీ సూట్కేస్లు మోయడం సరిపోయిందన్నారు. రైతుల వ్యతిరేకతన కూడగట్టుకుని వారి పక్షనా పోరాడుతామన్నారు. ఈ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, పార్లమెంట్ అభ్యర్థి సైదిరెడ్డి పత్తిపాటి విజయ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి ,చల్లా శ్రీలత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, కన్వీనర్ కనగాల నారాయణ,బొలిశెట్టి కృష్ణయ్య ,యాద రమేష్, నూనె సులోచన, డాక్టర్ అంజి యాదవ్, ఓరుగంటి కిట్టు ,కనగాల వెంకటరామయ్య, ఓరుగంటి కిట్టు, సాతులూరి హనుమంతరావు, జుట్టుకొండ బసవయ్య పాల్గొన్నారు.



# లవ్‌మీలో దర్శకుడి తడబాటు

## సినిమా కథనంలో కానరాని వైవిధ్యం



దిల్‌రాజు కుటుంబం నుంచి వచ్చి హీరోగా తెరకు పరిచయమయ్యారు ఆశిష్. తొలి ప్రయత్నంలో 'రౌడీ బాయ్స్'తో మిశ్రమ ఫలితాన్ని అందుకున్న ఆయన.. ఇప్పుడు రెండో ప్రయత్నంలో 'లవ్ మీ'తో అలరించేందుకు సిద్ధమయ్యారు. 'బేబీ'తో మెప్పించిన వైష్ణవి చైతన్య నాయికగా నటించడం.. టీజర్, ట్రైలర్లకు ఆదరణ దక్కడం.. ప్రేక్షకుల్లో దీనిపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. (ఆశిష్)కు దేవుడు, దెయ్యాలపై అసలు నమ్మకం ఉండదు. ఎక్కడైనా దెయ్యాలున్నాయని తెలిస్తే చాలు అక్కడికి వెళ్లి.. అవి లేవని సాక్ష్యాధారాలతో సహా నిరూపిస్తుంటాడు. ఆ వీడియోల న్నింటినీ తన యూట్యూబ్ ఛానెల్‌లో పెట్టి డబ్బులు సంపాదిస్తుంటాడు. ఈ విషయంలో అతనికి తన సోదరుడు ప్రతాప్ (రవికృష్ణ) కూడా సహాయ పడుతుంటాడు. ఈ క్రమంలో ఓసారి అర్జున్‌కు ప్రతాప్ ప్రియురాలు ప్రియ (వైష్ణవి చైతన్య) ద్వారా దివ్యవతి అనే దెయ్యం గురించి తెలుస్తుంది. తెలంగాణ – కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న ఓ ఊరిలోని పాడుబడ్డ అపార్ట్‌మెంట్‌లో ఆ దెయ్యం తిరుగుతోందని.. ఆమె గురించి తెలుసుకోవాలని ప్రయత్నించిన చాలా మందిని హతమార్చిందని తెలుసుకుంటాడు. ఆ కథ విన్నాక అర్జున్ ఎలాగైనా ఆ దెయ్యాన్ని తన ప్రేమలో పడేయాలని నిర్ణయించుకుని అక్కడికి వెళ్తాడు. మరి ఆ తర్వాత తనెలాంటి పరిణామాల్ని ఎదుర్కొన్నాడు? దివ్యవతి కథేంటి? ఆమెకు గతంలో కనిపించకుండా పోయిన పల్లవి, నూర్, ఛరిష్మాలకు ఉన్న సంబంధం ఏంటి? అసలు దివ్యవతి కథను అర్జున్ దగ్గరకు ప్రియ ఎందుకు చేర్చింది? అన్నది సినిమా కథ. విభిన్నమైన పాయింట్‌తో తెరకెక్కిన రొమాంటిక్ హారర్ థ్రిల్లర్. ఓ యువకుడు దెయ్యాన్ని ప్రేమలో దింపాలని ప్రయత్నిస్తే ఎలాంటి పరిణామాలెదురయ్యాయన్నది క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. ఇలాంటి కథ విషయంలో కొత్త దర్శకుడు అరుణ్ భీమవరపు అనుభవం సరిపోలేదనిపిస్తుంది. తాను రాసుకున్న కథలో కొత్తదనమున్నా.. దాన్ని లాజికల్‌గా ప్రేక్షకులు కన్విన్స్ అయ్యేలా చెప్పడంలో తడబడ్డారు. దీనికి తోడు సినిమాలో ట్విస్ట్‌లా సెట్ చేసి పెట్టుకున్న అమ్మాయిల మిస్సింగ్ పాయింట్ కథను, ప్రేక్షకుల్ని పూర్తిగా గందరగోళానికి గురి చేసింది. అర్జున్ చిన్నతనంలో తన ఊరిలో జరిగిన ఓ అసాధారణమైన మిస్టరీని చూపిస్తూ కథను ఆరంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఇక ఆ తర్వాత దెయ్యాలు లేవని నిరూపించడంలో అర్జున్ శక్తిసామర్థ్యాల్ని పరిచయం చేస్తూ ఓ హారర్ ఎపిసోడ్ తెరపైకి వస్తుంది. కానీ, అదంత థ్రిల్లింగ్‌గా అనిపించదు. అర్జున్ ప్రపంచం.. ప్రతాప్‌తో కలిసి చేసే ప్రయాణం.. ప్రియ పరిచయ సన్నివేశాలు.. అన్నీ సాదాసీదాగా అనిపిస్తాయి. ప్రియ.. దివ్యవతి కథను అర్జున్‌కు పరిచయం చేసినప్పటి నుంచే అసలు కథ మొదలవుతుంది. ఆ దెయ్యాన్ని ప్రేమిస్తానంటూ అర్జున్ ఆమె అపార్టుమెంట్‌కు వెళ్లడం.. ఆరంభంలో అక్కడ తనకు ఎదురయ్యే అనుభవాలు.. అక్కడి ప్రపంచం.. అన్నీ థ్రిల్లింగ్‌గా అనిపిస్తాయి. దీనికి తగ్గట్లుగానే ద్వితీయార్థంపై అంచనాలు పెంచేలా విరామ సన్నివేశాల్ని తీర్చిదిద్దుకున్న తీరు బాగుంది. దివ్యవతి దెయ్యం కాదు బతికే ఉందని నిరూపించడం కోసం అర్జున్ చేసే అన్వేషణతో ద్వితీయార్థం ఆసక్తికరంగా మొదలవుతుంది. ఈ క్రమంలోనే కనిపించకుండా పోయిన ముగ్గురు అమ్మాయిల ఎపిసోడ్ తెరపైకి వస్తుంది. ఇక ప్రియ పాత్రలోని ట్విస్ట్ ఊహలకు అందేదే అయినా అర్జున్ పాత్ర వెనకున్న చిన్న మిస్టరీ కాస్త సర్‌ప్రైజ్‌కు గురి చేస్తుంది. రెండో భాగానికి లీడ్ ఇస్తూ క్లైమాక్స్‌లో సెట్ చేసిన ట్విస్ట్ థ్రిల్లింగ్‌గానే ఉంది. దర్శకుడు అరుణ్ రాసుకున్న కథలో కొత్తదనమున్నా.. దాన్ని అంతే ఆసక్తికరంగా తెరపైకి తీసుకురాలేకపోయాడు. ఫస్టాఫ్‌లో కొంత వరకు కథ అక్కడక్కడే తిరిగిన అనుభూతి కలుగుతుంది. సెకండాఫ్‌లో బాగా కంగాళిగా తయారైంది. ఎం.ఎం.కీరవాణి నేపథ్య సంగీతం సినిమాకి ఆకర్షణ. పాటలు మరీ గుర్తుంచుకునేలా లేవు. ఈ కథకు తగ్గట్లుగా పిసి శ్రీరామ్ డార్క్ టోన్డ్ సినిమాటోగ్రఫీ చక్కగా కుదిరింది. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి.

## జియో చేతికి భగవంత్ కేసరి హిందీవర్షన్



నందమూరి నటసింహం బాలయ్య నటించిన 'భగవంత్ కేసరి' చిత్రం గత ఏడాది దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కాజల్ కథానాయికగా నటించింది. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల ముఖ్య పాత్రలో నటిం చింది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించాడు. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ విలన్‌గా నటించాడు. ఈ మూవీని సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మించగా.. ఈ మూవీ 70 కోట్లకు పైగా షేర్ ని అలాగే 132 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టింది. ఈ సినిమాలో తెలంగాణ యాసలో బాలయ్య చెప్పే డైలాగ్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. థియేటర్స్‌లోనే కాదు ఓటీటీలో కూడా మంచి రేటింగ్‌తో అదరగొట్టింది. తాజాగా ఈ బిగ్గెస్ట్ యాక్షన్ మూవీ హిందీ వెర్షన్ స్ట్రీమింగ్ రైట్స్‌ను జియో సినిమా సొంతం చేసుకుంది. ప్రస్తుతం హిందీ వెర్షన్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

# జిమ్ డ్రెస్‌లో ఫోటోలు ఇష్టం ఉండదు



### మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో జాన్వీ

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన తాజా సినిమా 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో ఆసక్తికర విషయాలను పంచుకుం టున్నారు. తనకు చరిత్ర అంటే ఎంతో ఆసక్తి అని చెప్పిన జాన్వీ.. బీఆర్ అంబేడ్కర్, మహాత్మా గాంధీల గురించి మాట్లాడారు. 'ఈ ఇద్దరి గురించి వినడం, మాట్లాడటం నాకెంతో ఇష్టం. వీళ్లు మన సమాజానికి ఎంతో సాయం చేశారు. ఎంతోమందిలో స్ఫూర్తి నింపారు. అందుకే ఈ ఇద్దరికీ సంబంధించిన ఏ అంశమైనా నాకు ఆసక్తిగానే ఉంటుంది. కులాలపై అంబేద్కర్ దృక్కోణం ముందునుంచీ చాలా కఠినంగానే ఉండేది. కాలక్రమేణా గాంధీ దాన్ని మారుస్తూ వచ్చారు. మన సమాజంలో కుల సమస్య అనేది ఒక్కొక్కరికీ ఒక్కోలా ఉంటుంది. కులంపై మూడో వ్యక్తి అభిప్రాయం.. ఆ జీవితాన్ని అనుభవిస్తున్న వారి అభిప్రాయానికి మధ్య చాలా తేడా ఉంటుంది' అని చెప్పారు. ఇదే ఇంటర్వ్యూలో తన ఫొటోల గురించి జాన్వీ మాట్లాడుతూ.. 'సెలబ్రిటీల తాజా ఫొటోల కోసం అభిమానులు ఎప్పుడూ ఎదురుచూస్తుంటారు. అందుకే తారలు కనిపించగానే ఫొటోగ్రాఫర్లు కెమెరాలతో క్లిక్‌మనిపిస్తుంటారు. నేను ఈ సినిమా ప్రమోషన్స్ కోసం 25సార్లు విమానంలో ప్రయాణించా..

విమానాశ్రయానికి వెళ్లేసరికే ఫొటోగ్రాఫర్లు సిద్ధంగా ఉంటారు. ఇక సినీతారల కోసం ఫొటోగ్రాఫర్లు ఎదురు చూసే మరో ప్రదేశం జిమ్. జిమ్ బయట సెలబ్రిటీలను చాలా మంది ఫొటోలు తీస్తుంటారు. నన్ను అలా తీయొద్దని చాలాసార్లు అభ్యర్థించాను. ఎందుకంటే జిమ్ చేసే సమయంలో బిగుతుగా ఉండే దుస్తులు వేసుకుంటాను. ఆ దుస్తుల్లో తీసిన ఫొటోలు వైరలైతే నాకు అలాంటి డ్రెస్‌లే ఇష్టమని అందరూ భావిస్తారు. అందుకే జిమ్ బయట ఫొటోలు దిగడం నాకు నచ్చదు' అని చెప్పారు.

నినాదం సినిమా
నిఖార్సైన జర్నలిజం

### దర్శకుడు విజయభాస్కర్

# రంగప్రవేశం

### కొడుకు శ్రీకమల్ హీరోగా ఉషాపరిణయం మూవీ



టాలీవుడ్ సీనియర్ దర్శకుడు కే. విజయ్ భాస్కర్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 'నువ్వే కావాలి', 'మన్మథుడు', 'నువ్వు నాకు నచ్చావ్', 'జై చిరంజీవ' లాంటి ఆల్‌టైమ్ ఫ్యామిలీ బ్లాక్‌బస్టర్‌లను టాలీవుడ్‌కు అందించాడు. ఇక చాలారోజులుగా సినిమాలకు దూరంగా ఉంటున్న విజయ్ భాస్కర్ తన కొడుకు కోసం మళ్ళీ మెగాఫోన్ పట్టాడు. ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఉషాపరిణయం' లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉప శీర్షిక. ఈ సినిమాలో విజయ్ భాస్కర్ కొడుకు శ్రీకమల్ హీరోగా నటిస్తున్నాడు. ఇప్పటికే మూవీకి సంబంధించి ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం తాజాగా టీజర్ వదిలింది. ఇక ఈ టీజర్ గమనిస్తే.. విజయ్ భాస్కర్ చాలా ఏండ్ల తర్వాత మళ్లీ ఓ సరికొత్త ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో శ్రీకమల్‌తో పాటు తాన్వీ ఆకాంక్ష, సూర్య, అలీ, వెన్నెలకిషోర్, శివాజీరాజా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాలో దర్శకత్వంతో పాటు నిర్మాణ బాధ్యతల్ని కూడా విజయ్ భాస్కర్ చేపడుతున్నారు.

# ధనుష్ స్వీయ సినిమా రాయన్



తమిళ నటుడు ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలతో లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే ఈ ఏడాది సంక్రాంతికి 'కెప్టెన్ మిల్లర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకున్న ఈ హీరో ప్రస్తుతం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేరా అనే సినిమా చేస్తున్నాడు. ఇక ఈ సినిమా అనంతరం ధనుష్ తన 50వ సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా పేరు రాయన్. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. మటన్ కొట్టు రాయన్‌గా ధనుష్ లుక్ వైరల్ అయ్యింది. ఇక ఇదే సినిమాలో సందీప్ కిషన్‌తో పాటు కాళిదాస్ జయరాం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసిన చిత్రబృందం పీచు మిఠాయి అంటూ రొమాంటిక్ పాటను విడుదల చేసింది. ఇక ఈ పాటలో సందీప్ కిషన్, అపర్ణ బాలమురళి రోమాన్స్ ఆకట్టుకునేలా ఉంది. విజయ్ ప్రకాష్, హరిప్రియ కలిసి పాడిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం, ఎఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రంలో అపర్ణ బాలమురళి, విష్ణువిశాల్, దుషారా విజయన్, సెల్వ రాఘవన్, ఎస్‌జే సూర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741